మన సమగ్ర

ప్రజావాణి

తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

రాజన్న సిరిసిల్ల	సోమవారం	07.09.2026	సంపుటి : 01	సంచిక : 249	పేజీలు : 12	వెల : 2/-
RAJANNA SIRICILLA	MONDAY	07.09.2026	Volume : 01	Issue :249	Pages : 12	Cost : 2/-

Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)

Ph: 9440032006

ఢిల్లీలో కూలిన భవనం.. ముగ్గురి మృతి

ఢిల్లీలోని సత్య నికేతన్‌లో ఘోర ప్రమాదం

ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, పలువురిని కాపాడిన సహాయక బృందాలు

మరమ్మతు పనులు చేస్తుండగా పాత భవనం కూలిపోయినట్లు వెల్లడి

ప్రభుత్వ నిర్లక్ష్యంపై విపక్షాలు ఆగ్రహం, ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్

శిథిలాల కింద పలువురు విద్యార్థులు చిక్కుకున్నట్లు అనుమానాలు

ఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సౌత్ ఢిల్లీలోని సత్య నికేతన్ ప్రాంతంలో మరమ్మతు పనులు జరుపుకుంటున్న ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు మృతి చెందగా, ఇప్పటివరకు ఆరుగురిని సహాయక బృందాలు సురక్షితంగా వెలికితీశాయి. **మిగతా 2లో...**

ఇస్రో ప్రైవేటీకరణ అవాస్తవం

ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన భారత అంతరిక్ష సంస్థ

మా పాత్ర తగ్గదు, మరింత కీలకమవుతుందని స్పష్టీకరణ

అధునాతన పరిశోధనలపై దృష్టి పెడతామన్న ఇస్రో

ప్రైవేట్ రంగ భాగస్వామ్యం సామర్థ్యాన్ని పెంచడానికేనని వెల్లడి

ఢిల్లీ

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను ప్రైవేటీకరిస్తున్నారంటూ గత కొద్ది రోజులుగా మీడియాలో వస్తున్న ఊహాగానాలకు సంస్థ ఆదివారం పూర్తిస్థాయిలో తెరదించింది. ఇస్రోను ప్రైవేటీకరించే ఆలోచన లేదని, దేశ అంతరిక్ష ప్రయోగాలలో దాని ప్రాధాన్యం ఎప్పటికీ తగ్గదని స్పష్టం చేసింది**మిగతా 2లో....**

సాత్విక్-చిరాగ్ సంచలనం..

చైనా మాస్టర్స్ టైటిల్ సొంతం

చైనా మాస్టర్స్ సూపర్ 750 టైటిల్‌ను గెలుచుకున్న సాత్విక్-చిరాగ్

ఫైనల్‌లో చైనా జోడీపై హోరాహోరీ పోరులో విజయం

తొలి గేమ్ కోల్పోయినా అద్భుతంగా పుంజుకున్న భారత ద్వయం

ఈ సీజన్‌లో సాత్విక్-చిరాగ్ జోడీకి ఇది రెండో టైటిల్

గాయాలతో బాధపడుతున్నా అద్భుత ప్రదర్శన కనబర్చిన భారత జోడీ

ఢిల్లీ

భారత స్టార్ బ్యాడ్మింటన్ ద్వయం సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి సంచలనం సృష్టించారు. ప్రతిష్ఠాత్మక చైనా మాస్టర్స్ సూపర్ 750 పురుషుల డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. షెన్‌జెన్‌లోని అరీనాలో ఆదివారం జరిగిన హోరాహోరీ ఫైనల్‌లో చైనా జోడీ**మిగతా 2లో...**

కొత్త పింఛన్లకు దరఖాస్తులు

నేటి నుంచి 16 వరకు స్వీకరణ

ఎన్టీఆర్ భరోసాలో కొత్త అధ్యాయం

మరింత మందికి సామాజిక భద్రత

ఇప్పటికే 62 లక్షల మందికి భరోసా

కొత్త పింఛన్ల ప్రక్రియకు ప్రత్యేక ఏర్పాటు

అమరావతి,

రాష్ట్రంలో కొత్త పింఛన్లకోసం ఎంతగానో ఎదురు చూస్తున్న పేదలకుప్రభుత్వం తీపి కబురు అందించింది. నేటి నుంచి ఈనెల 16వరకు దరఖాస్తులు స్వీకరించనుంది. ఇప్పటికే సామాజిక భద్రత పింఛన్లతో 62 లక్షల మంది పేదలకు ప్రతినెలా ఆర్థిక భరోసా కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం, ఇప్పుడు ఆ భరోసాను మరింత విస్తరించేందుకు సిద్ధమైంది. అర్హులైన పేదలు, వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులు, ఇతర బలహీన వర్గాలకు కొత్తగా అవకాశం కల్పిస్తూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంకింద తాజా దరఖాస్తుల స్వీకరణకు శ్రీకారం చుట్టింది. **మిగతా 2లో...**

మూడేళ్లలో డ్రగ్స్ రహిత భారత్

నాలుగు స్థాయిల్లో నార్కో సమన్వయ కేంద్రాలు

మార్చి2029 నాటికి మత్తు చిత్తు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా

పనాజీ:

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం గోవాలోమీడియాతో మాట్లాడుతూ, 2029 నాటికి భారతదేశాన్నిపూర్తిగా మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు మోడీ ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిందనితెలిపారు. మాదకద్రవ్యాలు లేని యువశక్తి 2047 నాటికివికసిత భారత్ను నడిపిస్తుందనేది ప్రధాని నరేంద్ర మోడీలక్ష్యమని పేర్కొన్నారు. నక్సలిజం, ఉగ్రవాదం వంటి ముప్పులను ఎలా **మిగతా 2లో...**

ప్రతిపక్ష హోదాను అపహాస్యం చేస్తున్న కేసీఆర్

తక్షణం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయండి

: మహాధర్నాలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ డిమాండ్

బీఆర్ ఎస్ పదేండ్ల పాలన.. కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలనపై చర్చకు సిద్ధమంటూ సవాల్

హాజరైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం,

అసెంబ్లీ సమావేశాల తర్వాత పాదయాత్ర

కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేసీఆర్ భారీ ఉద్యమం

కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులపై నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్న హరీశ్ రావు

సీఎం రేవంత్ భాష వల్లే కేసీఆర్ సభకు రావట్లేదన్న వెల్లడి

అసెంబ్లీ లోపల, బయట సర్కారును నిలదీయాలని బీఆర్ఎస్ నిర్ణయం

ముందు రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్

హైదరాబాద్ :

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. సోమవారం ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల తర్వాత, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా భారీ ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించనున్నారని పార్టీ ప్రకటించింది.

ఆదివారం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం **మిగతా 2లో...**

8 హైకోర్టులకు కొత్త చీఫ్ జస్టిస్‌లు..

హైదరాబాద్ :

దేశంలోని న్యాయవ్యవస్థలో కీలక నియామకాలు జరిగాయి. సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సుల మేరకు ఎనిమిది హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులను (సీజే) నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు **2లో...**

ఉప్పాడ రక్షణ గోడ నిర్మాణానికి సర్వే పనులు ప్రారంభం

డిజైన్, డీపీఆర్ రూపకల్పన కోసం రంగంలోకి ఐఐటీ మద్రాస్ నిపుణులు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో కదులుతున్న పనులు

అమరావతి,

దశాబ్దాలుగా సముద్ర కోతతో విలవిలలాడుతున్న పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ తీరప్రాంత వాసుల చిరకాల స్వప్నం సాకారం దిశగా కీలక ముందడుగు పడింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవతో తీర ప్రాంత రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించిన పనులు వేగవంతమయ్యాయి. **మిగతా 2లో...**

ఏపీ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌ఛార్జ్..

పీవీ మోహన్‌కు బాధ్యతలు

ప్రస్తుత ఇన్‌ఛార్జ్ మాణికం ఠాగూర్‌పై వేటు

ఏపీకి చెందిన సిరివెళ్ల ప్రసాద్‌కు మహారాష్ట్ర ఇన్‌ఛార్జ్ బాధ్యతలు

పంజాబ్‌కు సచిన్ పైలట్, అస్సాంకు భూపేష్ భగేల్ ఇన్‌ఛార్జ్‌లు

నియామకాలను ప్రకటించిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్

అమరావతి,

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పార్టీలో పలు కీలక మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా కర్ణాటకకు**మిగతా 2లో...**

అసెంబ్లీ సమావేశాల తర్వాత పాదయాత్ర

మొదటిపేజీ తరువాయి

వివరాలను అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాకు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్ల అందుబాటులో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నీటిని ఎత్తిపోయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం 80 శాతం పూర్తి చేసిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మిగిలిన పనులు పూర్తిచేస్తే 60 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందని, కానీ కాంగ్రెస్ సర్కారు కక్షపూరితంగా దాన్ని పక్కనపెట్టిందని విమర్శించారు."ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా, రాబోయే రోజుల్లో స్వయంగా కేసీఆర్ లక్షలాది మందితో ప్రత్యక్ష ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించాం" అని హరీశ్ రావు తెలిపారు. అసెంబ్లీలోనూ ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. సెక్షన్ 22ఏ కింద భూములను 'నిషేధిత జాబితా'లో చేర్చి రైతులను వేధించడం, విద్యుత్ కోతలు, రుణమాఫీ వైఫల్యం, పాలిటెక్నిక్ జీవో 97 రద్దు, సింగరేణి కుంభకోణాలు, పీఆర్సీ, డీఏలు, ఈహెచ్ఎస్ అమలులో వైఫల్యాలపై ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తామన్నారు.

అసెంబ్లీకి కేసీఆర్ హాజరుకాకపోవడంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను హరీశ్ రావు తిప్పికొట్టారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాడే వీధి స్థాయి భాషను వినడానికి కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిన అవసరం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ఎన్టీఆర్, జయలలిత, చంద్రబాబు వంటి నేతలు శాసనసభలో అవమానాలకు గురైనప్పుడు సభను బహిష్కరించి, ప్రజా తీర్పుతో తిరిగి ముఖ్యమంత్రులుగా వచ్చారని, కేసీఆర్ కూడా అదే మార్గంలో పయనిస్తున్నారని అన్నారు.

ప్రతిపక్ష నేత భద్రత ఖర్చుపై మాట్లాడే సీఎం రేవంత్ రెడ్డి, కనీసం వార్డు మెంబర్‌గా కూడా లేని తన సోదరుడు తిరుపతి రెడ్డికి నలుగురు గన్‌మెన్లను పెట్టి రూ.40 కోట్లు ఖర్చు చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశాన్ని కూడా సభలో ప్రస్తావిస్తామన్నారు. ప్రజా సమస్యలపై సమగ్ర చర్చకు వీలుగా అసెంబ్లీ సమావేశాలను నెల రోజుల పాటు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ రాజీనామా చేయాలన్న కాంగ్రెస్ డిమాండ్‌పై స్పందిస్తూ.. 'ఆరు గ్యారెంటీలు', రుణమాఫీ హామీని నిలబెట్టుకోనందుకు ముందుగా సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. పాలన చేతగాక, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుండటంతోనే.. కేసీఆర్ రాజీనామా అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్నా.. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, దళిత, గిరిజన, బీసీ వర్గాలను దారుణంగా మోసం చేసిందని విమర్శించారు.

ఉప్పాడ రక్షణ గోడ నిర్మాణానికి సర్వే పనులు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రాజెక్టు డిజైన్, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పన కోసం ప్రతిష్ఠాత్మక ఐఐటీ-మద్రాస్ నిపుణుల బృందం రంగంలోకి దిగింది.

గత వారం రోజులుగా ఐఐటీ మద్రాస్‌కు చెందిన ఐదుగురు సభ్యుల నిపుణుల బృందం ఉప్పాడ తీరంలో క్షేత్రస్థాయి సర్వేను ప్రారంభించింది. అత్యాధునిక డ్రోన్లు, బీచ్ ప్రొఫైలింగ్, ట్రింబుల్ ఆర్980 జీఎన్ఎస్ఎస్ ఆర్‌టీకే వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తీరం వెంబడి సమగ్ర అధ్యయనం చేస్తున్నారు. సముద్ర గర్భంలోనూ, తీరం పొడవునా భౌగోళిక పరిస్థితులు, అలల తీవ్రత, సముద్ర ప్రవాహాల దిశ, కోతకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషిస్తున్నారు. ఇందులో భాగంగా సముద్రపు లోతును కొలిచే బాతిమెట్రిక్ సర్వేతో పాటు, తీరంలోని ఇసుక, మట్టి నమూనాలను సేకరించి పరీక్షిస్తున్నారు.

గత 40 ఏళ్లుగా ఉప్పాడ తీరంలో సముద్ర కోత కారణంగా వందల ఎకరాల భూమి, కొన్ని గ్రామాలు సముద్రంలో కలిసిపోయాయి. ఎందరో మత్స్యకారులు, రైతులు సర్వం కోల్పోయి నిర్వాసితులుగా మారారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నడుం బిగించిన పవన్ కళ్యాణ్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.323 కోట్ల జాతీయ విపత్తు నిర్వహణ నిధిని సాధించారు.

ఈ ప్రాజెక్టు పనులను పవన్ కళ్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. డిజైన్, డీపీఆర్ రూపకల్పనతో పాటు సమాంతరంగా పర్యావరణ అనుమతుల ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలో పిఠాపురం పర్యటన సందర్భంగా ఐఐటీ నిపుణులతో సమావేశమై పనుల పురోగతిని సమీక్షించనున్నారు. ఈ సర్వే పూర్తయిన తర్వాత ఐఐటీ మద్రాస్ ఇచ్చే నివేదిక ఆధారంగా రక్షణ గోడ డిజైన్‌ను ఖరారు చేసి, నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు.

ఇస్రో ప్రైవేటీకరణ అవాస్తవం

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేసింది.ఇస్రో భవిష్యత్ పాత్రపై కొన్ని మీడియా సంస్థలు అసత్యాలు, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాయని, ఈ కథనాలు పూర్తిగా నిరాధారమైనవని ఇస్రో పేర్కొంది. "ఇస్రోను ప్రైవేటీకరించరు, దాని ప్రాముఖ్యాన్ని తగ్గించరు. అత్యాధునిక అంతరిక్ష పరిశోధనలు, సాంకేతిక అభివృద్ధి, వ్యూహాత్మక ప్రయోగాలు, అంతరిక్ష విజ్ఞానం, అన్వేషణ వంటి కీలక రంగాలలో ఇస్రో దేశానికి ప్రధాన సంస్థగా కొనసాగుతుంది" అని ఆ ప్రకటనలో తేల్చిచెప్పింది.

అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వెనుక ఉద్దేశం ఇస్రో పాత్రను తగ్గించడం కాదని, మరింత ఉన్నతమైన లక్ష్యాలపై దృష్టి సారించేలా చేయడమేనని వివరించింది. 2020లో ప్రారంభమైన సంస్కరణలు, 2023 భారత అంతరిక్ష విధానం ద్వారా దేశంలో బలమైన, ప్రపంచంతో పోటీపడగల అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమని తెలిపింది. దీనివల్ల ఇస్రో ప్రాధాన్యం తగ్గదని, భారత అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ స్వరూపం, సామర్థ్యం విస్తరిస్తాయని పేర్కొంది.సాంకేతికంగా అభివృద్ధి చెందిన, పునరావృతమయ్యే పనులను పరిశ్రమలకు అప్పగించడం ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు, సిబ్బంది తమ సమయాన్ని అధునాతన పరిశోధనలు (ఆర్ అండ్ డీ), కొత్త తరం టెక్నాలజీలు, సంక్లిష్టమైన జాతీయ ప్రాజెక్టులపై కేంద్రీకరించగలరని ఇస్రో తెలిపింది. ఇది "ఇస్రో నేతృత్వంలోని జాతీయ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ"కు నాంది పలుకుతుందని వివరించింది.

భవిష్యత్ లక్ష్యాలు ఇవే..

భవిష్యత్తులో ఇస్రో పాత్ర మరింత బలోపేతం కానుంది. ముఖ్యంగా, మానవసహిత అంతరిక్ష యాత్రలు (గగన్‌యాన్), కొత్త తరం ప్రయోగ వాహనాలు, చంద్రుడు, ఇతర గ్రహాలపై పరిశోధనలు, 2035 నాటికి 'భారతీయ అంతరిక్ష్ స్టేషన్' ఏర్పాటు, 2040 నాటికి చంద్రుడిపైకి భారతీయుడిని పంపడం వంటి భారీ లక్ష్యాలపై ఇస్రో దృష్టి పెడుతుంది.

ప్రస్తుతం 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్న భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యం. ఈ స్థాయి వృద్ధిని కేవలం ప్రభుత్వ వనరులతో సాధించడం అసాధ్యమని, దీనికి ప్రైవేట్ పెట్టుబడులు, పారిశ్రామిక సామర్థ్యం, ప్రపంచ మార్కెట్ అవసరమని ఇస్రో స్పష్టం చేసింది. 2020లో కొన్ని మాత్రమే ఉన్న స్పేస్ స్టార్టప్‌లు, నేడు 450కి పైగా పెరగడమే ఈ సంస్కరణల విజయానికి నిదర్శనమని పేర్కొంది.

సాత్విక్-చిరాగ్ సంచలనం..

మొదటిపేజీ తరువాయి

హీ జి టింగ్, రెన్ జియాంగ్ యూపై 11-21, 21-13, 21-17 తేడాతో అద్భుత విజయం సాధించారు.గంటా 10 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో భారత జోడీ అద్భుతమైన పోరాట పటిమను ప్రదర్శించింది. తొలి గేమ్‌లో చైనా జోడీ తమ వేగం, తెలివైన షాట్లతో పూర్తి ఆధిపత్యం చెలాయించింది. దీంతో సాత్విక్-చిరాగ్ 11-21 తేడాతో సులభంగా గేమ్‌ను కోల్పోయారు. అయితే, రెండో గేమ్‌లో భారత ద్వయం అద్భుతంగా పుంజుకుంది. తమ అనుభవాన్ని రంగరించి, ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచి 21-13తో గేమ్‌ను గెలిచి మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లారు.

నిర్ణయాత్మక మూడో గేమ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. తొలుత చైనా జోడీ 4-0 ఆధిక్యంతో దూకుడుగా ప్రారంభించినా, సాత్విక్-చిరాగ్ ఏ దశలోనూ పట్టు వదల్లేదు. స్కోరు 17-17తో సమమైన కీలక దశలో భారత ద్వయం వరుసగా నాలుగు పాయింట్లు సాధించి 21-17తో గేమ్‌తో పాటు మ్యాచ్‌ను, టైటిల్‌ను సొంతం చేసుకుంది.

ఈ సీజన్‌లో సింగపూర్ ఓపెన్ తర్వాత సాత్విక్-చిరాగ్ జోడీకి ఇది రెండో టైటిల్ కావడం విశేషం. ఇటీవలి టోర్నీలలో నిరాశపరిచినప్పటికీ, ఈ విజయంతో వారు తిరిగి ఫామ్‌లోకి వచ్చారు. భుజం నొప్పితో సాత్విక్, వెన్ను నొప్పితో చిరాగ్ బాధపడుతున్నా... గాయాలను లెక్కచేయకుండా వారు ప్రదర్శించిన పోరాట పటిమ అభిమానులను ఆకట్టుకుంది.

ఢిల్లీలో కూలిన భవనం.. ముగ్గురి మృతి

మొదటిపేజీ తరువాయి

శిథిలాల కింద మరికొంతమంది చిక్కుకుని ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఉన్నతస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కూలిపోయిన భవనం సుమారు 40-50 ఏళ్ల నాటిది. బేస్‌మెంట్‌తో కలిపి మొత్తం ఐదు అంతస్తులున్న ఈ భవనాన్ని పేయింగ్ గెస్ట్ (పీజీ) వసతి గృహంగా ఉపయోగిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బేస్‌మెంట్‌లో మరమ్మతు పనులు జరుగుతున్నాయి. శిథిలాల కింద నుంచి వెలికితీసిన ఒక వ్యక్తిని ఎయిమ్స్ ట్రామా సెంటర్‌కు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ సింగ్ హుడా మాట్లాడుతూ, ఇది రాజకీయ విమర్శలు చేసే సమయం కానప్పటికీ, జవాబుదారీతనం ఎక్కడ అని ప్రశ్నించారు. "ఈ ప్రాంతంలో పీజీలు ఏ పరిస్థితుల్లో నడుస్తున్నాయో అందరికీ తెలుసు. వాటికి లేఅవుట్ ప్లాన్లను ఎవరు మంజూరు చేస్తున్నారు? అగ్నిమాపక భద్రతను ఎవరు ధ్రువీకరిస్తున్నారు? మున్సిపల్ కార్పొరేషన్, ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేల పాత్ర ఏమిటి? ఎవరో ఒకరు బాధ్యత వహించాలి" అని ఆయన నిలదీశారు. విద్యార్థులే శిథిలాల నుంచి ముగ్గురిని బయటకు లాగారని, ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈ ఘటనను అత్యంత విషాదకరమని అభివర్ణించారు. "ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఢిల్లీలో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ప్రభుత్వం ఇకనైనా నిద్రమత్తు వీడి పౌరుల భద్రతకు చర్యలు తీసుకోవాలి" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ప్రతిపక్ష నేత, మాజీ సీఎం అతిషి కూడా ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్ చేశారు. నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కావని ఆమె పేర్కొన్నారు.

సమీపంలోనే ప్రచారం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్, తాము ఘటనాస్థలికి చేరుకుని ముగ్గురిని కాపాడామని తెలిపారు. ప్రమాద స్థలంలో విద్యార్థులకు చెందిన పుస్తకాలు కనిపించాయని, ప్రభుత్వ వైఫల్యమే ఈ దుర్ఘటనకు కారణమని ఆరోపించారు.

ప్రమాదం జరిగిన భవనం పక్కనే ఉన్న పీజీలో నివసించే ఓ విద్యార్థి మాట్లాడుతూ, "భోజనం చేశాక ఒక్కసారిగా భూకంపం వచ్చినట్లు భవనం కంపించింది. బాల్కనీలోకి వచ్చి చూస్తే అంతా దుమ్ముతో నిండిపోయింది. కిందకు దిగాక భవనం కూలిందని అర్థమైంది. అధికారుల కంటే ముందే మేం ఒకరిని శిథిలాల నుంచి బయటకు లాగాం" అని తెలిపారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ, ఇంకా 20-30 మంది శిథిలాల కింద చిక్కుకొని ఉండవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి.

ఏపీ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌ఛార్జ్.. పీవీ మోహన్‌కు బాధ్యతలు

మొదటిపేజీ తరువాయి

చెందిన ఎమ్మెల్సీ పీవీ మోహన్‌ను నియమించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతల్లో ఉన్న తమిళనాడు ఎంపీ మాణికం ఠాగూర్‌ను తప్పించి, ఆయన స్థానంలో మోహన్‌కు బాధ్యతలు అప్పగించింది.

ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం రాత్రి ఈ నియామకాలకు సంబంధించిన అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఏఐసీసీ కార్యదర్శిగా ఉన్న పీవీ మోహన్, గతంలో కేరళ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా పనిచేశారు. తాజా మార్పులతో పాటు మరికొన్ని రాష్ట్రాలకు కూడా కొత్త ఇన్‌ఛార్జ్‌లను నియమించారు.ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీనియర్ నేత సిరివెళ్ల ప్రసాద్‌కు మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అదేవిధంగా, రాజస్థాన్ సీనియర్ నేత సచిన్ పైలట్‌కు పంజాబ్ ఇన్‌ఛార్జ్‌గా, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్‌కు అస్సాం ఇన్‌ఛార్జ్‌గా, రాజ్యసభ సభ్యుడు రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలాకు గుజరాత్ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు కేటాయించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా ఈ మార్పులు చేపట్టినట్లు తెలుస్తోంది.

కొత్త పింఛన్లకు దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి

సోమవారం నుంచి ఈ నెల 16వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కేంద్రాల్లో కొత్తపింఛన్ల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నారు.

రూ. 4,000 పింఛన్.. కొత్త అర్హులకు గొప్ప అవకాశం

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 62 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా కింద పెంచిన పింఛన్లను ప్రభుత్వం క్రమం తప్పకుండా అందిస్తోంది. అయితే, వివిధ కారణాల వల్ల ఇప్పటివరకు పింఛను అందుకోలేకపోయిన పేదలకు, నూతనంగా అర్హత సాధించిన వారికి కూడా లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో నూతన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించింది.

నూతన పింఛన్ల ప్రక్రియ - పూర్తి షెడ్యూల్

సెప్టెంబర్ 7 16: నూతన పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ.
సెప్టెంబర్ 17 21: జనరల్ వెరిఫికేషన్ (సాధారణ పరిశీలన).
సెప్టెంబర్ 22 24: ఫిజికల్, శాఖాపరమైన ధ్రువీకరణ, అర్హతల నిర్ణయం.
సెప్టెంబర్ 25 26: 'సెర్ప్' ద్వారా బడ్జెట్ ప్రతిపాదనలు, ప్రభుత్వ ఆమోద ప్రక్రియ.

దరఖాస్తు కేంద్రాలు: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 'స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డు' (గ్రామ/వార్డు సచివాలయ) కేంద్రాల్లో దరఖాస్తులను స్వీకరిస్తారు.దరఖాస్తుదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గాను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కేంద్రాల వద్ద ముందస్తుగా ప్రత్యేక కౌంటర్లు, సదుపాయాలు ఏర్పాటు చేశారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర చేనేత, గీత కార్మికులు, ఒంటరి మహిళలు అవసరమైన పత్రాలతో సమీప సచివాలయానికి వెళ్లి తమ దరఖాస్తులను అందజేయాలని అధికారులు సూచించారు. అందిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరితగతిన నూతన పింఛన్లు మంజూరు చేయనున్నారు.

ప్రతిపక్ష హోదాను అపహాస్యం చేస్తున్న కేసీఆర్

తక్షణం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయండి

: మహాధర్నాలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ డిమాండ్

బీఆర్ ఎస్ పదేండ్ల పాలన.. కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలనపై చర్చకు సిద్ధమంటూ సవాల్

హాజరైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, అజారుద్దీన్,

పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు



హైదరాబాద్

ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో అసెంబ్లీకి రాని బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ఃడ ఆ హోదాను అపహాస్యం చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటున్న ఆయన సభకు రాకపోవటం అత్యంత శోచనీయమని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో తక్షణం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలంటూ ఆయన కేసీఆర్‌ను డిమాండ్ చేశారు. ఇదే అంశంపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు సారథ్యంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ రెడ్డి, మాజీ ఎంపీలు మధుయాష్కీ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూడ'పదేండ్ల పాలనలో బీఆర్ ఎస్ రాష్ట్రానికి ఏం ఒరగబెట్టిందో.. రెండున్నరేండ్లలో కాంగ్రెస్ ప్రజలకు ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందో చర్చించేందుకు మేం సిద్ధం.. మీరు సిద్ధమాఃడ?' అని కేసీఆర్‌కు సవాల్ విసిరారు.

బీఆర్ ఎస్ పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలుఃడ గత ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష బాధ్యత ఇచ్చారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానిది కీలక పాత్ర అని చెప్పారు. కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఇస్తే ఆయన అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేస్తున్నారని ఎద్దేవా చేశారు. అందుకే ఎమ్మెల్యే పదవికి ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో చెప్పాలని కేసీఆర్ ను నిలదీశారు. అధికారం ప్రజలిచ్చే కానుకని, వారి ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగానే తమ ప్రజాపాలన కొనసాగుతోందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యంతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. ప్రజలకిచ్చిన మాటకు కట్టుబడి అనేక హామీలను అమలు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లిస్తామని చెప్పి ముఖం చాటేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు భిన్నంగా ఇండ్లు లేని వారికి ఇండ్లు కట్టించటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులకు చదువుతో పాటు సంస్కారం అవసరమని హితవు పలికారు. పదేండ్ల కాలంలో విదేశీ పెట్టుబడులు ఏ మేరకు తెచ్చారో చెప్పాలని నిలదీశారు.

తాము రెండున్నరేండ్లలో రూ.లక్షా 78వేల కోట్లు విదేశీ పెట్టుబడులతోపాటు గ్లోబల్ సమ్మిట్‌తో రూ. ఐదు లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు. 70వేలకు పైగా ఉద్యోగాలను ఇచ్చామని, ఇంకో రెండున్నరేండ్లలో మరిన్ని ఉద్యోగాలు ఇచ్చితీరుతామని హామీనిచ్చారు. ఉద్యమకారులు గద్దర్, అందెశ్రీని కేసీఆర్ విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ తమ ప్రభుత్వం వారిని సముచితంగా గౌరవించిందని గుర్తు చేశారు. కుల సర్వేతో తెలంగాణ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని వివరించారు. బీజేపీ నేతలు తమ ప్రభుత్వం గురించి వ్యంగంగా మాట్లాడటం తప్ప వారు రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. కేసీఆర్‌ను కొడుకు కేటీఆర్, అల్లుడు హరీష్ రావు అసెంబ్లీకి రాకుండా అడ్డుకుంటున్నారా? అని ఎద్దేవా చేశారు. ఒకవేళ అల్లుడు, కొడుక్కి అవకాశం ఇవ్వాలనుకుంటే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకోవాలని కేసీఆర్ కు సలహానిచ్చారు.

గత బీఆర్ఎస్ పాలనలో ధనిక రాష్ట్రమైన తెలంగాణ అప్పులపాలైందని వాపోయారు. ఆ ప్రభుత్వం రూ. ఎనిమిదిన్నర లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిందని, ఈ క్రమంలో తాము ఓ వైపు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. విద్యా, వైద్య రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కేసీఆర్ వైద్య రంగాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. స్కిల్ యూనివర్శిటీతో యువతలో నైపుణ్యాభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లును తొక్కిపెట్టి ఆయా తరగతుల నోటికాడి కూడును లాక్కుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మెడలు వంచైనా సరేడ బీసీల గణనను కులగణనలో చేర్పిస్తామని చెప్పారు.

8 హైకోర్టులకు కొత్త చీఫ్ జస్టిస్‌లు..

మొదటిపేజీ తరువాయి

జారీ చేసింది. ఈ నియామకాల వివరాలను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. కొలీజియం సిఫార్సు చేసిన కొద్ది రోజులకే కేంద్రం వేగంగా స్పందించి ఈ నియామక ప్రక్రియను పూర్తి చేయడం గమనార్హం.

నియామకాల వివరాల్లోకి వెళితే.. ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ వల్లూరి కామేశ్వరరావును పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. అదేవిధంగా బాంబే హైకోర్టుకు చెందిన జస్టిస్ రవీంద్ర వి. ఘుగే కలకత్తా హైకోర్టుకు నేతృత్వం వహించనున్నారు. ఛత్తీస్‌గఢ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్ అగర్వాల్‌ను రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేష్ చంద్ర త్రిపాఠి బాంబే హైకోర్టు కొత్త సీజేగా బాధ్యతలు చేపట్టనున్నారు.

మూడేళ్లలో డ్రగ్స్ రహిత భారత్

మొదటిపేజీ తరువాయి

అరికట్టామో, అదే పద్ధతిలో మాదకద్ర వ్యాల ముప్పును కూడా పూర్తిగా తుడిచిపెడతా మని ధీమా వ్యక్తం చేశారు. 2014కు ముందు మాదకద్రవ్యాలపైపోరాటం చిన్న చిన్న విభాగాల్లో, ఒంటరిగా సాగేదని, ఏజెన్సీలు చిన్న నిందితులను పట్టుకోవడంతోనే సరిపెట్టుకునేవని అమిత్ షా గుర్తు చేశారు. డ్రగ్స్పు ఈ పోరాటాన్నిజాతీయ భద్రతా ప్రాధాన్యతగా మోడీ ప్రభుత్వంమార్చిందని చెప్పారు.

నాలుగు స్థాయిల్లోనార్కో సమన్వయ కేంద్రాలు2019లో నాలుగు స్థాయిల నార్కో సమన్వయ కేంద్రం ఏర్పాటు చేశారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోప్రత్యేక మాదకద్రవ్య నిరోధక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటుచేశారు. మాదకద్రవ్య నియంత్రణ బ్యూరోను పునర్వ్యవస్థీకరించి బలోపేతం చేశారు. నిదాన్ పోర్టల్ ద్వారా నేరస్తులజాతీయ డేటాబేస్ సృష్టించారు. 1933 మానస్ హెల్ప్ లైన్‌ప్రారంభించి బాధిత యువతకు పునరావాసం అందిస్తున్నట్టు కేంద్ర మంత్రి చెప్పారు.

కార్యాచరణ ప్రణాళిక నాలుగు స్తంభాలపై ఆధారపడిఉంది. మేధస్సు, కార్యాచరణ ఆధారిత అమలు, సింథటిక్‌మాదకద్రవ్యాలు, పూర్వగామి రసాయనాల నియంత్రణ,డిమాండ్ తగ్గింపు, హాని తగ్గింపు, సామర్థ్య నిర్మాణం, సమన్వయం. దిగువ నుంచి పైకి, పై నుంచి కిందికి దర్యాప్తు విధానం అవలంబిస్తున్నారని అమిత్ షా తెలిపారు. చిన్న ప్యాకెట్‌స్వాధీనం చేసుకున్నా మొత్తం నెట్వర్క్ న్ను వెలికితీస్తారు.సరిహద్దుల్లో పెద్ద సరుకు పట్టుకున్నా వినియోగదారువరకు జాడ వెతుకుతారని కేంద్ర మంత్రి చెప్పారు.

ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూమ్‌ను ప్రారంభించిన

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 6 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి (ప్రజావాణి) ఉప్పల్ నియోజకవర్గం బీరప్పగడ్డలో BRS పార్టీ నాయకులు కోల రవి ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ EV మోటార్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూమ్‌ను ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి షోరూమ్‌ను సందర్శించి ఎలక్ట్రిక్ వాహనాల ప్రత్యేకతలు, అందుబాటులో ఉన్న మోడల్స్ మరియు ప్రజలకు అందించే సేవల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన వ్యయాన్ని తగ్గించుకోవడానికి ఎలక్ట్రిక్ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.నూతనంగా ప్రారంభమైన శ్రీ కనకదుర్గ EV మోటార్స్ షోరూమ్ ప్రజలకు నాణ్యమైన ఎలక్ట్రిక్ వాహనాలు, మెరుగైన సేవలు అందిస్తూ అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నింగిలోకి నిత్యవసర సరుకులు ధరలు...

■ ఘాటెక్కిన ఉల్లిధర కు తోడైన చేదెక్కిన చక్కర ధర
■ 16 వందలకు చేరిన బియ్యము ధర..
■ ధరలను అదుపు చేయాల్సిన పాలకులకు మౌన ఎందుకో ?

పలాస ప్రజావాణి ప్రతినిధి గత ప్రభుత్వం నిత్యవసర ధరలు పెరిగితే పట్టించుకోలేదని అగ్రహాము తో కొత్త ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారు. తీరా కూటమి సర్కారు అధికారము లోకి వచ్చాక నిత్యవసర సరుకులు ధరలు కొండెక్కి కూర్చోవడం వలన సామాన్యం, మధ్య తరగతి వర్గాలపై అర్థిక భారం పడుతుందని ప్రజల్లో చర్చ జరుగుతుంది . ఎన్నడు లేని విధంగా ఉల్లి ధరలు తో పాటు చీనీ ధర లు భారీగా పెరిగాయని గణాంకాలు వెల్లడిస్తున్నాయి.అలాగే బియ్యం ఏకంగా 25 కేజీల బియ్యము 16 వందలు నుంచి రెండు వేల రూపాయలు వరకు ధర పెరగడం తో అన్ని వర్గాలు ప్రజలు అర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ధరలు అదుపు చేయాల్సిన పాలకులు పట్టించు కోవడం లేదన్నా విమర్శలు ఉన్నాయి.

ఏం కొనేటట్టు లేదు..ఏం తినేటట్టు లేదు..
ఆకాశాన్నంటుతున్న నిత్యావసరాల ధరలు
రూ.వెయ్యి దాటిన వంటగ్యాస్
సామాన్యుడి నడ్డి విరుస్తున్న పెట్రోల్ భారం

పెరుగుతున్న ఖర్చులతో తీవ్ర ఆందోళన
కేంద్ర ప్రభుత్వం తీరుపై ప్రజల ఆగ్రహం

వంటింటి నూనె ప్యాకెట్ నుంచి మొదలు నిత్యావసర ధరలన్నీ ఆకాశాన్నంటుతున్నాయి. కూరగాయలు, నిత్యావసరాల ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకి సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి. నిత్యావసర సరుకుల ధరలు, వంటనూనెల ధరలు విపరీతంగా పెరిగి సరకులు కొనాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పెరిగిన కూరగాయలు, నిత్యావసరాల

ధరలకుతోడు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరల పెంపు మరింత ఆందోళన కల్గిస్తున్నది. వంట గ్యాస్ కంటే మళ్లీ కట్టెల పొయ్యే నయమనే పరిస్థితి కనిపిస్తున్నదని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు. ఎవరు ధరలు అరికడతారో వేసి చూడాల్సి ఉంది..

దేవేందర్ నగర్ కాలనీలో గణపతి మండపం కర్ర పూజా...

మేడిపల్లి సెప్టెంబర్ 06(మన ప్రజావాణి) బోడుప్పల్ సర్కిల్ దేవేందర్ నగర్ కాలనీలో రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా వినాయక మండపం నిర్మాణానికి సంబంధించిన కర్ర పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మండపం నిర్వాహకులు, భక్తులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుని ఆశీస్సులు కోరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మరాటి మత్స్యగిరి,బండ బిరప్ప,జోగు మల్లయ్య, కుక్కల చంద్రయ్య, రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు బండ మహేందర్, జోగు నరేష్,మైల మల్లేష్,తుప్పతి నరేష్, హనుమంతుల రాజు,దయ్యాల క్రాంతి కుమార్,బండ రవీందర్,మరాటి చంద్రప్రసాద్,మరాటి సాయితేజ,భక్తులు, యువత,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పలాస నియోజకవర్గ ప్రజలు కూటమి సర్కారుకు అధికారమించారు..

● నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాము.
● మూడు పార్టీల సమన్వయ మీటింగులో వెంకన్న చౌదరి..

పలాస ప్రజావాణి ప్రతినిధి పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం పలాస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త వెంకన్న చౌదరి ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో పలాస నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు తదితర అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన పాలన, సంక్షేమ ఫలాలు అందేలా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు.నియోజకవర్గంలోని గ్రామీణ మరియు పట్టణ

ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారం చూపే దిశగా ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేయాలని నాయకులకు సూచించారు.అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయడం వంటి అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

కూటమి పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ, పలాస నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా నాయకులంతా ఐక్యంగా పనిచేయాలని వెంకన్న చౌదరి పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజావాణి సెప్టెంబర్ 6 కమలాపూర్ మండల్ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ కూడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కమలాపూర్ మండల్ మాజీ ఎంపీపీ శ్రీకాంత్ సీనియర్ నాయకులు కళ్యాణ్ మాట్ల రమేష్ మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్ వార్డ్ మెంబర్ ఎలుకటి అనిల్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

కోనప్ప వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల ఫైర్

● కోనప్ప వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల తీవ్ర స్పందన
● ఎమ్మెల్సీ దండె విఠల్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదని స్పష్టం
● వ్యాఖ్యలు పునరావృతమైతే ఖబర్దార్ అంటూ హెచ్చరిక
● కోనప్పకు కాంగ్రెస్ నాయకుల సవాల్

కౌటాల, సెప్టెంబర్ 6,(ప్రజావాణి): సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ దండె విఠల్‌ను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా స్పందించారు. ఆదివారం కౌటాల మండల కేంద్రంలో కౌటాల, చింతలమానేపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఈ సందర్భంగా తమ వైఖరిని స్పష్టం చేస్తూ కోనప్పకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిదం గణపతి, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దాల దేవయ్య, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు జానకి రావు, కౌటాల మాజీ ఎంపీపీ దుబ్బుల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుసంగి గ్రామంలో అక్రమంగా చెట్ల నరికివేత?

● డీసీఎంలో దర్జాగా కలప తరలింపు..

టేక్మాల్ సెప్టెంబర్ 6 (మన ప్రజావాణి) టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో చెట్లను అనుమతులు లేకుండా నరికివేసి డీసీఎం వాహనంలో దర్జాగా లోడ్ చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. పచ్చని చెట్లను యథేచ్ఛగా నరికివేసి కలపను తరలిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు గ్రామస్తుల నుంచి వినిపిస్తున్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెట్ల నరికివేత, కలప రవాణాకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? లేక అధికారుల కళ్లుగప్పి అక్రమంగా చెట్లను నరికి తరలిస్తున్నారా? అన్నది తేలాల్సి ఉంది.పగటి పూటే డీసీఎంలో

కలపను లోడ్ చేస్తున్న పరిస్థితి ఉంటే సంబంధిత శాఖల పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై అటవీ, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చెట్ల నరికివేతకు అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.చెట్ల నరికివేతకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటారా? అధికారుల తనిఖీల్లో అసలు విషయం వెలుగులోకి వస్తుందా? అనేది వేచి చూడాలివివరణ టేక్మాల్ సెక్షన్ ఆఫీసర్ అన్సార్ కీ టేక్మాల్ విజన్ ఆంధ్ర రిపోర్టర్ ఫోన్ చేయగా మీరు ఏమైనా పర్మిషన్ ఇచ్చారా సార్ దర్జాగా కట్టే డీసీఎం లో లోడ్ చేస్తున్నారు ఏమైనా యాక్షన్ తీసుకున్నారా అని అడుగుతే నేను రాలేను కానీ మా సార్ ఫోన్ చేసింది కానీ నేను ఎలాంటి యాక్షన్ తీసుకోలేను అని సానుకూలంగా స్పందించారు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆటోల ర్యాలీ

మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 6 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి (ప్రజావాణి) 1000 రోజుల కాంగ్రెస్ పాలన లో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం బి.ఆర్.ఎస్. పార్టీ ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా నుంచి నాచారం వరకు భారీ ఆటోల ర్యాలీ నిర్వహించారు.తాగునీటి సమస్యను పరిష్కరించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, శాంతి భద్రతలను పరిరక్షించాలని, ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆటోల ర్యాలీకి మద్దతు తెలిపారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు అందించడంతో పాటు, ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.ఉప్పల్ నియోజకవర్గంలో తాగునీరు, వీధి దీపాలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతలు, వైద్య సదుపాయాల వంటి ప్రజా సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా బస్తీ దవాఖానలను ఏర్పాటు చేయాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని నాయకులు తెలిపారు. ఆటో కార్మికుల సంక్షేమం, ప్రజల మౌలిక వసతుల అభివృద్ధి కోసం భవిష్యత్‌లోనూ మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ,ఆటో డ్రైవర్ లు ,BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలు పై బిఆర్ఎస్ పోరుబాట మొలుగు ఆనంద్ రావు

● శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ టిఆర్ఎస్ నాయకులు కూకట్పల్లి డివిజన్

కూకట్పల్లి విలేజ్ (ప్రజావాణి) సెప్టెంబర్ 6 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారంటీల గారడితో ప్రజలకు మాయ మాటలు చేపి ప్రభుత్వంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటుతోందని ప్రకాష్ నాగర్ డివిజన్ లో నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత ములుగు ఆనందరావు పాల్గొని ప్రభుత్వని విమర్శించారు.ముందుగా బాబు జాగజీవన్ రామ్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించరు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాని గడప గడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తున్నరు.చిత్రంలో బిఆర్ఎస్ నేతలు బొట్టు విష్ణు, చేగురి యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, పవన్ మరియు మహిళా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్ జిల్లా,పెద్దవంగర మండలం,చిట్యాల గ్రామంలో 1000 రోజుల కాంగ్రెస్ అసమర్థ పాలన పైన నిరసనలో భాగంగా అరవ రోజు

పెద్దవంగర సెప్టెంబర్ 06 ప్రజావాణి. పరిశుభ్రత ఎక్కడ? దోమల నివారణ ఎక్కడ? విద్యుత్ పరిస్థితి ఏంటి? ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడం పైన ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు.ప్రధాన బాధ్యత. పరిశుభ్రమైన వాతావరణం, దోమల నివారణకు నిరంతర చర్యలు, నాణ్యమైన విద్యుత్ సరఫరా ప్రజలకు అందాల్సిన కనీస సౌకర్యాలు. కానీ నేడు అనేక ప్రాంతాల్లో ప్రజలు ఈ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆవేదన వ్యక్తమవుతోంది. చిట్యాల గ్రామంలో మంచినీటి ట్యాంక్ దగ్గర మిషన్ భగీరథ నీళ్ళు రావటం లేదు. దోమల బెడదతో ప్రజల ఇబ్బందులు కాలువలు, డ్రైనేజీలు, ఖాళీ ప్రదేశాల్లో నీరు నిలిచిపోవడం వల్ల దోమలు పెరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు, ఫాగింగ్, నిల్వ నీటి తొలగింపు వంటి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సైడ్ కాలవలు పరిశుభ్రం చేయాలి దోమల మందు పిచికారి చేయాలి.పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి అవసరం చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత, మురుగు కాలువల నిర్వహణ వంటి పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడిలాగే ఉంది అని అన్నారు.వీధి దీపాలు ఏర్పాటు చేయడం లేదు.డబ్బుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి విద్యుత్ సరఫరా(సుమారు 6 లక్షలు)మంజూరు చేసిన పనులు

పూర్తి చేయడం లేదు.కరెంట్ అంతరాయాలు ఏర్పడం గృహ వినియోగదారులతో పాటు చిన్న వ్యాపారాలు, విద్యార్థులు, రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటారు. ముఖ్యంగా వ్యవసాయానికి విద్యుత్ ఎంతో ఇబ్బందికరంగా ఉంది అని తెలిపారు.ముదిరాజ్ గౌడ కుల సంఘాలకు కమ్యూనిటీ హాలుకు పనులు మంజూరు చేసిన పనులు కొనసాగించటం లేదు అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గట్ల లక్ష్మీనారాయణ , గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు మొగుల గాని హరీష్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లపు పరమేష్, మాజీ వార్డు సభ్యులు కొయ్యేడి వీరయ్య, ఆవుల సోమన్న ,ఆవుల కొమురెల్లి, ఈదురు వెంకన్న, వార్డు సభ్యులు ఈదురు వెంకన్న ,ఎల్తూరి మహేష్, పాక నరేష్, ఎండి కైరు

,గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు కోతి రాజు, ఎండి అబ్బాస్, కొయ్యేడి మధుసూదన్ ,రాయపెల్లి సత్యనారాయణ ,వల్లపు చంద్రమౌళి, వల్లపు వెంకన్న, పులిగుజ్జు సుధాకర్,ఈదురు యాకయ్య,ఈదురు సొమ్మల్లు ఆకుతోట ఆదిత్య, ఎండి వసీం హమ్, గుంటుక అజయ్ ,గొడుగు యాకేందర్, కోల రాము, గద్దల వెంకటేష్, ఈదురు ప్రభాస్, ఈదురు శివ, నారబోయిన మహేష్, తోట మహేందర్,రాపోలు వెంకన్న, మేడబోయిన నరసింహ, అన్నపురం గౌతం, తిమ్మిడి ఆంజనేయులు, చిప్పల స్వామి, మందపురి హరికృష్ణ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ బాలాజీ నగర్‌లో రూ. 50 కోట్లతో నవోదయ విద్యాలయం: పనులను పరిశీలించి, సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..

కోదాడ సెప్టెంబర్ 06/ ప్రజావాణి : సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్‌లో రూ. 50 కోట్ల భారీ అంచనా వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయం భవన నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం నిర్మాణ ప్రాంగణంలోనే సంబంధిత ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి ఆయన పనుల పురోగతిపై సుదీర్ఘ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతోనే ఈ నవోదయ విద్యాలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పనులన్నింటినీ పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా ఎస్పీ నర్సింహా, చీఫ్ ఇంజనీర్ (CE) నాగభూషణం తదితరులు పాల్గొని మంత్రికి పనుల వివరాలను వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రాచీన కళల పరిరక్షణకు ప్రభుత్వం అండగా నిలవాలి - తాళ్లపెల్లి సంపత్ గౌడ్...!

- **తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల నియామకం**

//వేములవాడ నియోజకవర్గం// సెప్టెంబర్ - 06 (ప్రజావాణి)ప్రాచీన రంగస్థల కళలను కాపాడుతున్న కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం చేయూతనివ్వాలని తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపెల్లి సంపత్ గౌడ్ అన్నారు.కరీంనగర్ సప్తగిరి కాలనీలోని కోదండ రామాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక సర్వసభ్య సమావేశం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపెల్లి సంపత్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సావనపల్లి శ్రీనివాస్, నాయిని సత్యనారాయణరెడ్డి, వీర్నపల్లి కిషన్, పెద్దపల్లి జిల్లాకు చెందిన తాళ్లపల్లి రాజేశం గౌడ్, రావుల సదానందం, బొంగోని శంకర్ గౌడ్, సిద్దిపేట జిల్లాకు చెందిన చల్లగొండ స్వామిరావు, గూళ్ళ మొగిలిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లాలో తంగళ్ళపల్లి మండల అధ్యక్షులుగా ఏరెడ్డి వెంకటరెడ్డి, కోనరావుపేట మండల అధ్యక్షులుగా తక్కల్ల బాపురెడ్డి, వేములవాడ మండల అధ్యక్షులుగా గరిగంటి చంద్రయ్య, చందుర్తి మండల అధ్యక్షులుగా సిరిసిల్ల శంకర్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులుగా సుధగోని రాజమల్లు గౌడ్, వీర్నపల్లి మండల అధ్యక్షులుగా నేరెళ్ల ముత్యం గౌడ్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులుగా జంగా రాంరెడ్డి, కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా లేగల భాస్కర్ రెడ్డి, గోనెల నరసయ్య, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా ఊటుకూరి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి రాములు, కొలిపాక సత్తిబాబు, పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కన్వీనర్ గా అనుముల రాజిరెడ్డి, కో-కన్వీనర్లుగా గోనె సంజీవ్, పురుషోత్తం అనిల్ లను నియమించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర సలహాదారులు కూకట్ల తిరుపతి, తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రాజేశం గౌడ్, కళాకారులు తిప్పారపు ముత్యం పోలేరు, పురుషోత్తం రామచంద్రం, కల్వల చంద్రారెడ్డి, మంధని సరిత, కన్నం భూమయ్య, గోనె శ్రీనివాస్ రెడ్డి, తిప్పారపు శంకర్, తాళ్లపల్లి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

డీజే పాటల హోరులో.. ముత్యాలమ్మ బోనాల జోరు

- **రామాపురంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ**

చిలుకూరు సెప్టెంబర్ 6 (ప్రజావాణి): మండలంలోని రామాపురం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనం, పసుపు, కుంకుమ, చీరసారెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డీజే పాటలతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది.ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్,ఉప సర్పంచ్ పాయిలి చంద్రకళ

నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీతా వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు,టిడిపి సీనియర్ నాయకులు వేమూరి సురేష్,మాజీ సర్పంచి తిపిరి శెట్టి కృష్ణ, సాక్షయ్య, వార్డు నెంబర్ గన్న కోటేష్ వర్మ, వేమూరి.కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నల్లబోతు సత్యనారాయణ,మాజీ గ్రామ శాఖ వేమూరి నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, రామాలయం చైర్మన్ ఎడ్లపల్లి చిన్న వెంకయ్య, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ నిగదాల వీరయ్య నాయకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

లద్నూరులో బోనమెత్తిన గౌడ సంఘం బోనాల సంబరాలు

- **భక్తి శ్రద్ధలతో పాచమ్మ తల్లికి బోనాలు**
- **బోనం ఎత్తుకున్న మహిళలు..**
  శివ సత్తుల ముత్యాలు
- **మార్మోగిన డప్పు చప్పుళ్ళ దరువులు**

మద్దూరు సెప్టెంబర్ 6, ప్రజా వాణి.మండలంలోని లద్నూరు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా మహిళలు పొచమ్మ తల్లికి బోనాలను సమర్పించుకున్నారు. దీంతో గ్రామంలో ఆదివారం పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు బోనాలు తలపై ఎత్తుకొని భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. శివ సత్తుల

నృత్యాలు, డప్పు సప్పుల దరువులు, భక్తుల కేరింతల నినాదాలతో గ్రామ విధులు మార్మోగాయి. గ్రామ గౌడ సంఘం నాయకుల ఇండ్ల నుండి ప్రారంభం కావడం మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పొచమ్మ తల్లిని దర్శించుకున్నారు. సంప్రదాయాలు కాపాడుతూ ప్రతి ఏటా బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బోనాల పండుగను ప్రశాంతంగా నిర్వహించుకున్నామని అన్నారు. లద్నూరు గ్రామంలో బోనాల పండుగతో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా గౌడ సంఘం మహిళలు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం నాయకులు కూరెల్ల మల్లేశం, తాడురూ సత్తయ్య, కూరెళ్ళ బుచ్చి రాములు, వగలబోయిన రాజు,చెప్యాల నర్సింహులు, చందు, బోడిగం సిద్దిరములు, బాబు, మహిళలు పాల్గొన్నారు.

పెద్దపల్లి కిసాన్ మోర్చా పగ్గాలు

- **కట్కూరి సత్యనారాయణరెడ్డికి రైతుల సమస్యలపై నిరంతరం పోరాడుతా: నూతన జిల్లా అధ్యక్షుడు**

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 06పెద్దపల్లి: భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా కట్కూరి సత్యనారాయణరెడ్డి నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, తనను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మీనర్సయ్య, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తన నియామకానికి సహకరించిన జిల్లా ఇన్‌చార్జి నాగపూరి రాజమౌళిగౌడ్, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్‌తో పాటు జిల్లా నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఆయన అన్నారు.జిల్లాలో కిసాన్ మోర్చాను మరింత బలోపేతం చేయడంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమం కోసం పార్టీ చేపట్టే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.రైతులకు అండగా నిలుస్తూ, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కిసాన్ మోర్చా ద్వారా సమర్థవంతంగా పనిచేస్తానని కట్కూరి సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు.

దళిత విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 06బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఫీజు బకాయిలు తక్షణమే చెల్లించాలి15 రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే చలో కలెక్టరేట్, చలో ప్రజాభవన్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకానికి సంబంధించిన ఫీజు బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి, నిరుపేద దళిత విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, జిల్లా ఉపాధ్యక్షులు, సుద్దల మాజీ ఎంపీటీసీ సంకనపల్లి లక్ష్మయ్య, ఆదిజాంబవ అరుంధతీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటగిరి పాపయ్య డిమాండ్ చేశారు.ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో దివంగత మర్రి చెన్నారెడ్డి హయాంలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఎంతోమంది దళిత విద్యార్థులు కార్పొరేట్ స్థాయి విద్యను అభ్యసించి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇంజనీర్లుగా ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు.ఈ పథకం కింద డే స్కాలర్ విద్యార్థులకు ఏటా రూ.28 వేల చొప్పున, 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు విద్య, హాస్టల్ సదుపాయాలతో

కలిపి రూ.48 వేల చొప్పున ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ సంవత్సరాలుగా ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి బిల్లులు విడుదల కాకపోవడంతో దళిత విద్యార్థులకు పుస్తకాలు, డ్రెస్సులు, బోధనా సామగ్రి అందించడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. కొన్ని చోట్ల విద్యార్థులను తరగతుల నుంచి బయటకు పంపిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి బకాయిలు అందకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇకపై తమ వల్ల కాదంటూ విద్యార్థులను పంపవద్దని జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు.బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఎస్సీ సంక్షేమ శాఖకు సంబంధించిన నిధుల నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకానికి సంబంధించిన ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి అసెంబ్లీ వేదికగా లేదా ప్రత్యేక బడ్జెట్ ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

రాబోయే 15 రోజుల్లోగా ఫీజు బకాయిలను చెల్లించకపోతే ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, ఆదిజాంబవ, అరుంధతీ సంఘాలు, దళిత ఐక్య వేదికల ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. మొదటి విడతగా చలో కలెక్టరేట్, అనంతరం చలో ధర్మపురి, చివరిగా చలో ప్రజాభవన్ కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

తండా నుంచి డాక్టర్ దాకా అక్షర అక్షర విజయం!

- **ఉస్మానియాలో సీటు సాధించిన అక్షర రాథోడ్ కు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అభినందన**

రాయికల్, సెప్టెంబర్ 06:రాయికల్ మండలంలోని మంక్యానాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని లోక్యా నాయక్ తండాకు చెందిన భూక్యా రతిలాల్ – రాజేశ్వరి దంపతుల కూతురు అక్షర రాథోడ్ ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించి ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.ఈ సందర్భంగా అక్షర రాథోడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసింది. అక్షరను, ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, అక్షర సాధించిన ఈ విజయం ఆమె కష్టపడి చదివిన తీరుకు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహానికి నిదర్శనమన్నారు. మారుమూల తండా ప్రాంతం నుంచి వచ్చి ప్రతిష్టాత్మకమైన వైద్య విద్యలో సీటు సాధించడం ద్వారా అక్షర ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో మంక్యానాయక్ తండా సర్పంచ్ మాలోత్ తిరుపతి నాయక్,ఉప సర్పంచ్ సూర్య నాయక్, చింతలూరు సర్పంచ్ వనిత రమేష్ నాయక్, రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు, నిమ్మల శేఖర్ రెడ్డి,కొడిపెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ విజయరమణ రావు కార్యాలయం ప్రారంభం

- **ప్రముఖుల సమక్షంలో వేద మంత్రోచ్చారణలతో ప్రారంభోత్సవం**

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 06 హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో ప్రభుత్వం అధికారిక కార్యాలయాన్ని కేటాయించింది అసెంబ్లీ ప్రాంగణంలో కేటాయించిన ప్రభుత్వ విప్ కార్యాలయాన్ని విజయరమణ రావు ఆదివారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే

మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్‌రావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావును పలువురు ప్రముఖులు శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలో అధికారిక కార్యాలయం ప్రారంభం కావడంతో విజయరమణ రావుకు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

తెలంగాణ కోసం పోరాడాం... కేసులు భరించాం... ఇప్పుడు మమ్మల్ని గుర్తించరా?

● జె ఏ సి జిల్లా అధ్యక్షురాలు దబ్బేట చంద్రకళ

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 06 ఉద్యమకారుల ఆవేదన.. తెలంగాణ సాధన కోసం చేసిన పోరాటాలను గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తాము ఎన్నో పోరాటాలు చేశామని, ఆ ఉద్యమ కాలంలో అనేక కేసులను ఎదుర్కొన్నామని తెలంగాణ ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు తమ కుటుంబాలను సైతం పక్కనపెట్టి ఉద్యమాల్లో పాల్గొన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని వారు కోరారు.తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగిన సమయంలో తాము రోడ్లపైకి వచ్చి నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు, ఆందోళనలు నిర్వహించామని తెలిపారు. ఉద్యమాల్లో పాల్గొన్న సందర్భంగా తమపై అనేక పోలీసు కేసులు నమోదయ్యాయని, అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా వెనుకడుగు వేయకుండా పోరాటం కొనసాగించామని పేర్కొన్నారు.“తెలంగాణ కోసం మేము ఎన్ని పోరాటాలు చేశామో, ఉద్యమ సమయంలో మా మీద ఎన్ని కేసులు నమోదయ్యాయో ప్రభుత్వానికి తెలుసు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మేము చేసిన త్యాగాలను, పోరాటాలను విస్మరించకూడదు” అని ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించి తగిన గౌరవం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో కేసులు ఎదుర్కొన్న వారికి న్యాయం చేయడంతో పాటు, వారి సమస్యలను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించాలని కోరారు.తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి, వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పెన్షన్ లు ప్రభుత్వం గుర్తింపు కార్డు వారి కుటుంబములోని ఒకరికి ఉద్యోగం ఇండ్ల స్థలాలు ప్రభుత్వ భూమిని కూడా సాగుచేసుకోవడానికి ఇవ్వాలి ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమములో పాల్గొన్నవారు మైనార్టీ అధ్యక్షురాలు ఎం డి కత్తిజా సంటి నర్సమ్మ ఆలేటి ఎల్లమ్మ ఘనవేణి రాజేశ్వరి గడ్డం లక్ష్మి బోసెల్లి శాంత మేకల సుమలత అడ్డూరి హరిత అల్గొన్నారు

రైతు సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 18న పెద్దపల్లిలో మహా సదస్సు

● శాశ్వత పరిష్కారాల కోసం కార్యాచరణ రూపొందించనున్న రైతు సంఘాలు
● ఎం.డి. గార్డెన్స్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సదస్సు

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 6: తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి, వాటి పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న పెద్దపల్లిలో రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సదస్సు కరపత్రాన్ని శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రైతు సంఘం, పౌరహక్కుల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, ఐఎఫ్‌టీయూ, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథ్, పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి లక్ష్మణ్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య మాట్లాడారు. సెప్టెంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెద్దపల్లిలోని ఎం.డి. గార్డెన్స్‌లో రైతు సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సుకు ప్రధాన వక్తలుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, జస్టిస్ చంద్రకుమార్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ ఖాసీం, రైతు స్వరాజ్య వేదిక నాయకుడు కన్నెగంటి రవి తదితర ప్రజా సంఘాల నాయకులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

తీవ్ర సంక్షోభంలో వ్యవసాయ రంగం

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం, సాగు ఖర్చులు పెరగడం, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో లేకపోవడం, సాగునీటి సమస్యలు, పంట నష్టపరిహారం సకాలంలో అందకపోవడం, రైతులపై పెరుగుతున్న అప్పుల భారం వంటి సమస్యలు వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెడుతున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల సమస్యలను కేవలం ఎన్నికల హామీలకే పరిమితం చేయకుండా, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపే దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యలపై గ్రామస్థాయి నుంచి ఐక్య ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.

సదస్సులో చర్చించనున్న ప్రధాన డిమాండ్లు

ప్రతి పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర కల్పించాలి.

పంటలకు గిట్టుబాటు ధర లభించేలా చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి.

నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలను అరికట్టి రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్స్ అందించాలి.

రైతులందరికీ సకాలంలో రుణాలు, వడ్డీ రాయితీలు, పంట రుణమాఫీ అమలు చేయాలి.

ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం చెల్లించాలి.

సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి.

కౌలు రైతులను గుర్తించి వారికి కూడా రైతు సంక్షేమ పథకాలు, రుణాలు, పంట నష్టపరిహారం అందించాలి.

రైతు ఆత్మహత్యలను నివారించేందుకు బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం, పునరావాసం కల్పించాలి.

వ్యవసాయ కార్మికులకు ఉపాధి, కనీస వేతనం, సామాజిక భద్రత కల్పించాలి.

రైతుల భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి భూమి హక్కులకు రక్షణ కల్పించాలి.

భారీగా తరలిరావాలని పిలుపు

పెద్దపల్లి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు, కౌలు రైతులు, మహిళా రైతులు, వ్యవసాయ కార్మికులు, రైతు సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, యువ రైతులు పెద్ద సంఖ్యలో సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథ్, పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డి రాజుల సంపత్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, జిల్లా కమిటీ సభ్యుడు కాంపల్లి అంజన్న, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎల్. భీమన్న, ఇందారపు రాజపోషం, రైతు సంఘం నాయకులు బియ్యాల స్వామి, గొట్టె లింగన్న, పెర్క బానేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రాజీనామా చేయాలి.

● ఇందిరాపార్క్ ధర్నాలో కూరాకుల మల్లికార్జున్

మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 6 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి (ప్రజావాణి) ఇందిరాపార్క్, తెలంగాణలో ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నేతగా బాధ్యత వహించాల్సిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 1000 రోజులుగా ప్రజలకు దూరంగా ఉన్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. కేసీఆర్ వెంటనే ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కూరాకుల మల్లికార్జున్ గారు ప్రత్యేకంగా పాల్గొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు. ప్రజా సమస్యలపై కేసీఆర్ తన బాధ్యతను నిర్వర్తించడం లేదని విమర్శిస్తూ నినాదాలు చేశారు.టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యం ఆయేషా, ఎంబీబీఎస్ సీటు సాధించిన రైతు బిడ్డ

జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి సెప్టెంబర్ 06 (ప్రజావాణి)లక్ష్యం పట్ల పట్టుదల, కఠోర శ్రమ ఉంటే పేదరికం చదువుకు అడ్డంకి కాదని నిరూపించింది జగిత్యాల జిల్లాకు చెందిన ఓ గ్రామీణ విద్యార్థిని. ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అంకుష్ – అజిజ దంపతుల కుమార్తె మహమ్మద్ ఆయేషా జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించి సరికొత్త చరిత్ర సృష్టించింది. నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన ఆయేషా, చిన్నతనం నుంచే చదువుపై ఆసక్తి చూపించేది. గ్రామీణ ప్రాంతంలో సరైన వసతులు లేకపోయినా, పట్టుదలతో నీట్ పరీక్షకు సిద్ధమై మెరుగైన ర్యాంకు సాధించింది. కౌన్సెలింగ్‌లో జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొంది తల్లిదండ్రులకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఆయేషా సాధించిన ఈ గొప్ప విజయంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎండపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆయేషాను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన ఓ సాధారణ విద్యార్థిని వైద్య విద్యలో సీటు సాధించడం ఎంతో అభినందనీయం. ఆయేషా పట్టుదల, కృషి గ్రామీణ ప్రాంత విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకం” అని కొనియాడారు. భవిష్యత్తులో ఆయేషా మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, నిరుపేదలకు వైద్య సేవలందించాలని ఆకాంక్షించారు. రైతు బిడ్డ డాక్టర్ కావాలనే నిశ్చయంతో సాధించిన ఈ విజయంపై కొండాపూర్ గ్రామస్తులు, స్థానిక నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసన

● అడవిదేవులపల్లి మండల మాజీ ఎంపీపీ బాలు నాయక్
● కుర్ర శ్రీను బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ

ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 06 మిర్యాలగూడ నియోజకవర్గం అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం గ్రామం బంగారిగడ్డ తండాలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది అని మాజీ ఎంపీపీ బాలు నాయక్ అన్నారు కుర్ర శ్రీను బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో గ్రామాల అభివృద్ధికి ప్రతి నెల నిధుల విడుదల కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో ఉల్సాయిపాలెం గ్రామంలో భాగంగా బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఉల్సాయిపాలెం బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తలు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు కుర్ర శ్రీను బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మండలం రవి రంగా బాల రాహుల్ రంగా నరేష్ రామా హాథిరాం విష్ణు హరి రాములు చిన్ని జగన్ నర్సింగ్ బాసి లచ్చిరాం తారియా శ్రీను తదితరులు పాల్గొన్నారు

కాలుష్యరహిత పటాన్‌చెరు కోసం పృథ్వీరాజ్ సంకల్పం

● విజయవంతంగా 3కే రన్
● కాలుష్యరహిత పటాన్‌చెరు రెండో విడతకు విశేష స్పందన

పటాన్‌చెరు, సెప్టెంబర్ 6 (ప్రజావాణి): పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, కాలుష్య నియంత్రణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఎండీఆర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు మాద్రి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు కిలోమీటర్ల ప్రకృతి పరిరక్షణ పరుగుపందెం ఆదివారం ఘనంగా జరిగింది.పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జేపీ ఫార్మ్, ఓఆర్ఆర్ సేవా రహదారి సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి పరుగుపందట్టన్ని ప్రారంభించారు.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి యువత, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు, వృద్ధులు, ప్రభుత్వ ఉద్యోగులు, పరిశ్రమల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా యువత, మహిళలు, విద్యార్థులు ఉత్సాహంగా పరుగుపందెంలో పాల్గొనడంతో కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ప్రకృతి పరిరక్షణ సందేశంతో సాగిన ఈ పరుగుపందెంలో పాల్గొన్న వారు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సందేశ ఫలకాలను ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. “పచ్చదనం పెంచుదాం..కాలుష్యాన్ని తగ్గిద్దాం”, “ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం”,“పరిశుభ్రమైన పటాన్‌చెరు కోసం ప్రతి ఒక్కరం భాగస్వాములం అవుదాం” అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరులో ఆర్థికాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి ఒక్కటే లక్ష్యం కాదని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడమే అసలైన అభివృద్ధి అని పేర్కొన్నారు.కాలుష్య నియంత్రణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి చిన్న చర్యలే భవిష్యత్ తరాలకు గొప్ప మార్పును తీసుకువస్తాయని అన్నారు.“కాలుష్యరహిత పటాన్‌చెరు ఒక్కరి లక్ష్యం కాదు.. మనందరి సమిష్టి సంకల్పం. మన పటాన్‌చెరు.. మన బాధ్యత.. మన భవిష్యత్” అని పృథ్వీరాజ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ధ్రువపత్రాలను అందజేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలు నాటడం ప్రారంభం మాత్రమేనని, వాటిని పెంచి సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు తెలిపారు.అమెదా ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు

పరుగుపందెంలో పాల్గొన్న వారి ఆరోగ్య భద్రతకు అవసరమైన వైద్య సహాయాన్ని అందించిన అమెదా ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, సిబ్బందికి మాద్రి పృథ్వీరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం విజయవంతంలో వారి సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ, పరిశ్రమల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వాలంటీర్లు, నిర్వాహక బృందం, యువత, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు, వృద్ధులు, పటాన్‌చెరు ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.కాలుష్యరహిత పటాన్‌చెరు లక్ష్యాన్ని ఒక్క కార్యక్రమానికే పరిమితం చేయకుండా నిరంతర ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామని,పచ్చదనం,పరిశుభ్రత,ప్లాస్టిక్‌నియంత్రణ,పర్యావరణ పరిరక్షణ,ఆరోగ్యంపై మరిన్ని అవగాహన కార్యక్రమాలను ప్రజలభాగస్వామ్యంతో నిర్వహిస్తామని మాద్రి పృథ్వీరాజ్ తెలిపారు

ఎమ్మెల్యే బాలు నాయక్ రాజీనామా చేయాలి

● రోడ్ల ఆధారాలతో బీఆర్ఎస్ సంచలన సవాల్..
బినామీ ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధం

దేవరకొండ, గుడిపల్లి, ప్రజావాణి, సెప్టెంబర్ 6:దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలుగురి వల్లపు రెడ్డి డిమాండ్ చేశారు. అంగడిపేట చౌరస్తాలో నిర్వహించిన విలేకరుల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలకు రోడ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్, ఇతర ఆధారాలను చూపిస్తూ సమాధానం ఇచ్చారు.పి.ఎ.పల్లి మండలంలో గత పదేళ్లలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని ఎమ్మెల్యే బాలు నాయక్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ హయాంలో పూర్తయిన పి.ఎ.పల్లి--మునవత్ తండా రోడ్డుకు రూ.1.90 కోట్లు, అంగడిపేట రోడ్డుకు రూ.1.90 కోట్లు, సూర్యపల్లి--గుడిపల్లి రోడ్డుకు రూ.2.72 కోట్లు, కేశవపల్లి--గుడిపల్లి సీసీ రోడ్డుకు రూ.1.60 కోట్లతో చేపట్టిన పనులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను విలేకరుల సమావేశంలో ప్రదర్శించారు. గుడిపల్లి హెడ్‌క్వార్టర్ రోడ్లకు సంబంధించిన ఆధారాలను కూడా చూపించారు.ఎమ్మెల్యే 100 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన రోడ్డు పనులు 1000 రోజులు అవుతున్నా పూర్తి కాలేదని వల్లపు రెడ్డి విమర్శించారు. రూ.8.40 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టాల్సిన మోసంగి--ముసలమ్మ చెట్టు రోడ్డు పనులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంజూరైన 23 ఆయకట్టు రోడ్లు అప్పటి జెడ్పీటీసీ కీర్తిశేషులు తేరా గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక జీవోల ద్వారా తీసుకువచ్చిన నిధులతోనే పూర్తయ్యాయని, వాటి విషయంలో బాలు నాయక్‌కు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వంశపారంపర్య ఆస్తులపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కుటుంబీకుల పేరిట ఉన్నాయని ఆరోపిస్తున్న కార్లు, లోయపల్లి ప్రాంతంలోని భూములు, కార్పొరేట్ ఆసుపత్రి పెట్టుబడులపై అంగడిపేట చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ అందాల్సి ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 1000 రోజులు అవుతున్నా పి.ఎ.పల్లి మండలానికి కొత్త నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ తీసుకురాలేదని ఆరోపించారు. అంగన్‌వాడీ, రేషన్ డీలర్‌షిప్‌ల కేటాయింపుల్లో అక్రమాలు జరుగుతున్నాయని కూడా ఆరోపించారు.

సెప్టెంబర్ 8న భారీ రస్తారోకో

గ్రామీణ ప్రాంతాల్లో త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరాలో కోతలను నిరసిస్తూ సెప్టెంబర్ 8న భారీ రస్తారోకో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు ప్రకటించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో సర్పంచులు కున్‌రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, దూదిపాలఅశ్విని--రాజేందర్‌రెడ్డి,రామాత్ కిషన్, రాయనబోయిన శ్రీను, దీపావత్ నరేందర్, తోటకూరి పరమేష్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్, అర్రపల్లి నరసింహ, ఎర్ర యాదగిరి, రమావత్ శీను, కసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కత్తుల రమేష్, సైదులు, లోకేష్ నాయక్, నారాయణదాసు ఎంకన్న, రామస్వామి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. హమారా ప్రసాద్‌పై కేసు నమోదు

పుల్కల్, సెప్టెంబర్ 06: మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి జిల్లా ప్రతినిధి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ హమారా ప్రసాద్‌పై దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు పుల్కల్ మండల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ అభిమానులు మాట్లాడుతూ.. అంబేద్కర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి వ్యాఖ్యలు సామాజిక వర్గాల మనోభావాలను దెబ్బతీస్తాయని అన్నారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, కరుణాకర్, నిరంజన్, శ్రీనివాస్, అంజయ్య, మధుసూదన్, రాజు, దిగంబర్, ఉదయ్, పోచయ్య, వినయ్, లక్ష్మణ్, ప్రభాకర్, కృష్ణ, మధు, ప్రవీణ్, ఏసు, కార్తీక్, హనుమంతు, వంశీ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వెయ్యి రోజుల(1000) దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

కూకట్పల్లి : ప్రజావాణి సెప్టెంబర్ 6 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు, కూకట్పల్లి శాసనసభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మెల్యే, శాసన మండలి సభ్యులు శంభీపూర్ రాజు సూచన మేరకు, మాజీ కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, జూపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రకాష్నగర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనపై 420 ఫీట్స్ (అడుగుల)ప్లెక్సీ పట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్పల్లి ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు కనీస మౌలిక సదుపాయాల కోసం కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ముఖ్యంగా త్రాగునీటి సరఫరా సమయం తగ్గిపోవడం, కొన్ని ప్రాంతాల్లో కలుషిత నీరు వస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం, అలాగే అనేక ప్రాంతాల్లో వీధి విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అదేవిధంగా పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న బస్తీ దవాఖానాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. వైద్యులు, సిబ్బందికి సకాలంలో జీతాలు

అందకపోవడం, అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడం, రక్త పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు సక్రమంగా నిర్వహించకపోవడంతో పేదలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని అన్నారు. బస్తీ దవాఖానాలను వెంటనే పూర్తిస్థాయిలో పునరుద్ధరించి, వైద్యులు, సిబ్బందికి జీతాలు సకాలంలో చెల్లించడంతో పాటు మందులు, వైద్య పరీక్షలు

అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, వెయ్యి రోజులు గడిచినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని శ్రీ మాధవరం కృష్ణారావు అన్నారు . ఇప్పటికైనా రాజకీయ కక్షలు, ప్రచారాలకు స్వస్తి పలికి ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని కూకట్పల్లి ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, లక్ష్మీనారాయణ, మోలుగు ఆనంద్ రావు, అశ్వంత్,బొట్టు విష్ణు మరియు బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బెజ్జంకిలో కాంగ్రెస్ భారీ ర్యాలీ

- కేసీఆర్ రాజీనామా చేయాలి.. రసమయి భాష మార్చుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్

బెజ్జంకి, సెప్టెంబర్ 6 (ప్రజావాణి)సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీనామా చేయాలని, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తన భాషను మార్చుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. దళితుడు స్పీకర్గా ఉన్న అసెంబ్లీకి హాజరుకాకపోవడం దళితులను అవమానించడమేనని విమర్శించారు.ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని లింగాల శ్రీనివాస్ అన్నారు. అధికారం కోల్పోయిన బాధతోనే రసమయి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నా

రని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, రుణమాఫీ, ఉచిత ఎరువులు, డబుల్ బెడ్రూం ఇళ్లు, ఆరోగ్యశ్రీ నిధులు, బీసీ బంధు, మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, ఇంటికో ఉద్యోగం వంటి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉచిత విద్యుత్, వ్యవసాయానికి ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు బస్సులు, పెట్రోల్ బంకులు, రూ. 10 లక్షల ఆరోగ్యశ్రీ, కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, పేదలకు సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.ఎస్సీ వర్గీకరణను అమలు చేశామని, బీసీ కులగణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్ల కోసం కృషి చేసిన ప్రభుత్వం కాంగ్రెస్దేనని అన్నారు. తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతోందని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు సంతోషంగా ఉండటం చూడలేకనే నిరసనలు చేస్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమై మళ్లీ అధికారంలోకి వస్తుందని లింగాల శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఒగ్గు దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, డైరెక్టర్లు బైర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న రోడ్లను వెంటనే పూర్తి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి, సెప్టెంబర్ 6 (ప్రజావాణి)కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా బెజ్జంకి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి మనకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన రేవంత్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు. గతంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేసీఆర్ విఫలమయ్యారని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజా సమస్యలను ఎందుకు పరిష్కరించలేకపోయిందని ప్రశ్నించారు.అధికారంలో ఉన్న పార్టీనే ప్రజా సమస్యలపై నిరసనలకు పిలుపునివ్వడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రైతులు, మహిళలు, వికలాంగులు,

నిరుద్యోగులు, పేదల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కోరారు. 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారో, ఎన్ని సమస్యలను పరిష్కరించారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.

అలాగే బెజ్జంకి మండలంలోని అన్ని గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న రోడ్లను వెంటనే పూర్తి చేయాలని రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు.రోడ్ల సమస్యను పరిష్కరించకపోతే ప్రజల పక్షాన ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పాలి

ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయ వృత్తిని అగౌరవపరిచేలా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు సరికావని రసమయి బాలకిషన్ అన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. “సంస్కారహీనంగా మాట్లాడటం సరికాదు.. నోరు అదుపులో పెట్టుకోవాలి, లేకపోతే ప్రజలే తిరగబడతారు” అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సర్పంచ్లు బొల్లం శ్రీధర్ పెద్దన్న, తాళ్లపెల్లి భీమయ్య, ఎర్రవెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ లింగాల నిర్మల లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ కనగండ్ల కవిత తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చు చంద్రకళ రాజయ్యతో పాటు సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సూరయ్యపల్లి రైతుల పాలం బాట కష్టాలు

- పాలం బాటలోనే అన్నదాతలకు అష్టకష్టాలు!
- వర్షాలకు బురదమయమైన రహదారులు..
- పాలాల్లోకి వెళ్లని ట్రాక్టర్లు

మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 6, ప్రజావాణి: పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో వ్యవసాయం చేస్తున్న రైతులకు పొలం బాటలు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. వానకాలం సాగు పనులు ముమ్మరంగా సాగుతున్న సమయంలో చేన్లకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారడంతో రైతులు పొలాలకు చేరుకోవడమే కష్టంగా మారింది.

విత్తనాలు, ఎరువులు చేర్చడమే గగనం

ఇటీవల కురిసిన వర్షాలకు పొలం బాటలన్నీ బురదమయంగా మారాయి. దీంతో వ్యవసాయ పనుల కోసం పొలాల్లోకి వెళ్లాల్సిన ట్రాక్టర్లు మార్గమధ్యలోనే బురదలో కూరుకుపోతున్నాయి. ట్రాక్టర్లు పొలాలకు చేరుకోకపోవడంతో విత్తనాలు, ఎరువులు, సాగు సామగ్రిని చేలకు తరలించడం రైతులకు గగనంగా మారింది.

సాగు పనులు ఆలస్యం.. అదనపు ఖర్చులతో రైతుల సతమతం

బురదలో దిగబడిన ట్రాక్టర్లను బయటకు తీసేందుకు గంటల తరబడి శ్రమించాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. దీంతో అదనపు కూలీ, యంత్రాల ఖర్చులు భరించాల్సి వస్తోందని,

విలువైన సమయం కూడా వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో పంట సాగు పనులు సైతం ఆలస్యమవుతున్నాయని వాపోతున్నారు.

“ట్రాక్టర్లు రాని బాటలో వ్యవసాయం ఎలా చేయాలి?”

“మా పొలాలకు వెళ్లేందుకు కనీస రహదారి సదుపాయం లేదు. వర్షం పడితే బాట మొత్తం బురదమయంగా మారుతోంది. ట్రాక్టర్లు కూడా పొలాలకు చేరుకోలేని పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం ఎలా చేసుకోవాలి?” అని సూరయ్యపల్లి

రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి వానాకాలంలో ఇదే సమస్య ఎదురవుతున్నా శాశ్వత పరిష్కారం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పొలం బాటలకు గ్రావెల్ రోడ్డు వేయాలని వేడుకోలు

సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సూరయ్యపల్లి గ్రామంలోని పొలం బాటల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు. కనీసం మట్టి లేదా గ్రావెల్ రోడ్డు నిర్మించి, వర్షాకాలంలోనూ ట్రాక్టర్లు, వ్యవసాయ వాహనాలు పొలాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల ఇబ్బందులను గుర్తించి వెంటనే రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

మిర్యాలగూడ పట్టణంలోని అవంతిపురం మార్కెట్ యార్డ్ నందు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కుల బంధువులకు, ప్రజాప్రతినిధులకు మరియు అతిరథ మహారథులకు ఘనంగా స్వాగత సుస్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు.

- ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి BLR

ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 06మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్ ,పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కుల బాంధవులందరూ ఐక్యంగా ఉంటూ సమాజ అభివృద్ధితో పాటు పద్మశాలి సంఘ సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహర్షి మార్కండేయుని దివ్య ఆశీస్సులతో సంఘ బలోపేతానికి, పేద కుటుంబాల శ్రేయస్సుకు పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, BLR బ్రదర్స్, యువజన విభాగాలు మరియు సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

పెద్దవంగర మండల పేద విద్యార్థి ప్రతిభ - కాకతీయ మెడికల్ కాలేజీలో ఎం బి బి ఎస్ సీటు - ఆర్థిక సహాయం కోసం తల్లి వేడుకోలు

పెద్దవంగర సెప్టెంబర్ 06 ప్రజావాణి మండలంలోని వడ్డెకొతపెల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి దంతలపల్లి గోపీచంద్ (20) పేదరికాన్ని జయించి వైద్య విద్యలో సీటు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు.గోపీచంద్ 10వ తరగతి హైదరాబాద్ గాంధీనగర్ లోని ప్రైవేట్ పాఠశాలలో 10/10 జి పి ఎ ఇంటర్మీడియట్ గౌలిదొడ్డి ప్రభుత్వ గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 980 మార్కులతో ఉత్తీర్ణుడై, నీట్ లో 1.25.000 ర్యాంక్ సాధించి కాకతీయ మెడికల్ కాలేజీ కె ఎం సి వరంగల్ లో ఎం బి బి ఎస్ సీటు పొందాడు.కుటుంబ నేపథ్యం గోపీచంద్ తండ్రి లేట్ ప్రవీణ్ కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించారు. తల్లి సైదా కూలి పని చేసుకుంటూ ఇద్దరు కొడుకులను కష్టపడి చదివిస్తోంది. కుటుంబానికి సొంత భూమి గానీ, ఆదాయ వనరు గానీ లేదు.ఎం బి బి ఎస్ ఫీజు, హాస్టల్, పుస్తకాల ఖర్చు దాదాపు లక్షల్లో ఉండటంతో తల్లి సైదా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ప్రతిభ ఉన్నా డబ్బు లేక చదువు ఆగిపోతుందేమోనని ఆవేదన చెందుతోంది.కాబట్టి దాతలు, దయగల హృదయులు గోపీచంద్ చదువుకు సహాయం చేయాలని తల్లి సైదా వేడుకుంటున్నారు.సహాయం చేయదలచిన వారు సంప్రదించవలసిన వివరాలు ఖాతా పేరు:దంతలపల్లి గోపీచంద్ ఖాతా నంబర్: 44198526121 IFSC: SBIN0017761, బ్యాంక్: SBI PhonePe / GPay / UPI: 8309572416 గ్రామం: వడ్డెకొతపెల్లి, మండలం: పెద్దవంగర, జిల్లా: మహబూబాబాద్

గ్రామాలు,పట్టణాల పరిస్థితుల పట్ల దిక్కు లేకుండా పోయింది కాంగ్రెస్ సర్కార్ కు

- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,సెప్టెంబర్ 06:బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో దోమ మండలంలోని, దిర్సంపల్లిలో పల్లె పడకేసిన స్థితిలో,పడకేసిన పారిశుధ్యంలో భాగంగా బి ఆర్ ఎస్ భారీ నిరసన ర్యాలీ. పల్లెల్లో చెట్లు లేవు,వాటికీ నీళ్లు పొసే దిక్కు లేదు,గ్రామ పంచాయితీ ట్రాక్టర్లల్లో డీజిల్ లేదు.గ్రీన్ ఛాలెంజ్ కార్యక్రమంలో, కెసిఆర్ హయంలో,తెలంగాణ రాష్ట్రన్ని పచ్చదానం చేస్తే, నేడు రేవంత్ రెడ్డి హయాంలో అభివృద్ధి పడకేసింది.ఆనాడు ఇంటి ఇంటికి కెసిఆర్ నీళ్లు,కాంగ్రెస్ సర్కార్ లో నేడు నీటి చుక్క కరువు.ఆనాడు కెసిఆర్ పరిపాలనలో, 24 గంటల కరెంట్,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో 3 గంటలు ఉంటే ఎక్కువ.గ్రామ పంచాయతిలో ట్రాక్టర్ లకు,డీజిల్ కరువు,డ్రైవర్ కరువు.వైకుంఠదామలలో అస్తవేతంగా, చెత్తచెదారం,నర్సరీలు మూతబడాయి. పరిపాలన గాలికి వదిలేసి, ప్రజల సంక్షేమం కోసం పని చేయాల్సింది పోయి,రాష్ట్రన్ని దోచుకునే పనిలో రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, తెలిపారు.రానున్న రోజుల్లో బి ఆర్ ఎస్ అధికారంలోకి రావడం పక్క అని,అధికారం ఎవరికీ సొత్తు కాదు అని మహేష్ రెడ్డి తెలిపారు.

గౌడిచెర్లలో బీఆర్ఎస్ నిరసన.. ఆరు గ్యారెంటీలపై తీవ్ర విమర్శలు

మన ప్రజావాణి ప్రతినిధి సంగారెడ్డి

సెప్టెంబర్ 6 సంగారెడ్డి: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గౌడిచెర్ల గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఈ ఆందోళన నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. “ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి? వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటి?” అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు ఇంటింటికీ వెళ్లి హామీలపై అవగాహన కల్పిస్తామని నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ను మరింత బలోపేతం చేసి ప్రజల పక్షాన పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు అన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు కార్యక్రమంలో గ్రామ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజమల్లేశం మాజీ సర్పంచ్ విజయ కృష్ణ కొలగల్ల నరసింహులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ఇద్దరి అరెస్ట్

- ఇద్దరు 19 ఏళ్ల యువకులకు రిమాండ్.

హుజూర్నగర్ సెప్టెంబర్ 06 (ప్రజావాణి) సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండల పరిధిలోని ఓ గ్రామంలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. ఈ విషయాన్ని హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు ఆదివారం సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనపై హుజూర్నగర్ పోలీస్ స్టేషన్లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా 19 సంవత్సరాల యువకులు కాంపాటి విరామ్ అలియాస్ రాము, పాముల ఆకాష్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితులను అరెస్ట్ చేసిన అనంతరం న్యాయస్థానం ముందు హాజరుపరిచి రిమాండ్కు తరలించినట్లు సీఐ తెలిపారు.మైనర్ బాలికలు, మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, వారిపై నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ చరమందరాజు హెచ్చరించారు.

గార్లలో ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు

మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 06(ప్రజా వాణి) గార్లలో ముత్యాలమ్మ తల్లికి బైండ్ల కులస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాలు సమర్పించారు.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతికగా నిలిచే ఉత్సవాలలో బైండ్ల సామాజిక వర్గానికి చెందిన మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి,తలపై బోనాలు పెట్టుకుని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తరలివచ్చారు.ముత్యాలమ్మ తల్లికి అభిషేకాలు, అలంకరణలు చేసి,గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మొక్కులు చెల్లించుకున్నారు.ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా సంప్రదాయబద్ధంగా కొనసాగించారు.ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనాలను ఎత్తుకుని, ముత్యాలమ్మ తల్లిని స్మరిస్తూ భక్తిగీతాలు ఆలపిస్తూ ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు.అనంతరం ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు.అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు ప్రార్థించారు.ఈకార్యక్రమంలో గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హతిరామ్ నాయక్,మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, బైండ్ల కులస్తులు, మహిళలు,యువత,కాలనీ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు పొందారు.శ్రావణమాసంలో సంప్రదాయాలను కొనసాగిస్తూ భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఇంద్రనగర్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఆదివారం కావడంతో లక్ష్మీ నారసింహుడి సన్నిధిలో భక్తుల రద్దీ...

- స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం.
- క్యూ లైన్ లలో వేచి ఉన్న భక్తులు.
- కొండపైన వాహనాలతో నిండిపోయిన ఆలయ ప్రాంగణం.
- భక్తులతో సందడిగా మారిన ఆలయ మాడవీధులు.

సెప్టెంబర్ 06 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవ స్థానంలో ఆదివారం సెలవు దినం కావడంతో భక్తుల సందడి నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తులతో నిండిపోయిన మాడ వీధులు. కొండపైకి వాహనాల దారి కూడా రద్దీగా మారడంతో భారీ ట్రాఫిక్ జామ్ అయింది. దీనితో ఆలయ సిబ్బంది వాహనాల పార్కింగ్ విషయంలో ఇబ్బందులు పడినట్లు తెలిపారు. యాదాద్రి నరసన్న దర్శనానికి దేశ నలు మూలల నుండి యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. జై బోలో లక్ష్మీ నరసింహ స్వామి అంటూ భక్తుల నామ స్మరణలతో మారు మోగిన యాదగిరిలు. స్వామివారి ధర్మ దర్శనానికి మూడు గంటల సమయం పడు తుంది. దీనితో క్యూ లైన్ లలో భారీగా నిలిచి పోయిన భక్తులు. క్యూ లైన్లు భారీగా ఉండడంతో వృద్ధులు పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడినట్లు కొందరు భక్తులు తెలిపారు.

గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా పసుపు నూరి నాగభూషణం ఏకగ్రీవ ఎన్నిక ...

- శుభాకాంక్షలు తెలిపిన పట్టణ ప్రముఖులు వ్యాపారస్తులు.

సెప్టెంబర్ 06 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి భువనగిరి పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షునిగా పసుపునూరి నాగభూషణంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. భువనగిరి పట్టణ ఎం ఎన్ ఆర్ గార్డెన్ లో జరిగిన గణేష్ ఉత్సవ కమిటీ సమావేశంలో నాగభూషణంను ఏకంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ తంగాళ్లపల్లి శ్రీవాణి , గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నూతన అధ్యక్షులు పసుపునూరి నాగభూషణంను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాభి నందనలు తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి పసుపు నూరి నాగభూషణంని పట్టణంలోని ప్రముఖులు , వ్యాపారవేత్తలు , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు , ప్రజా ప్రతినిధులు నాగభూషణం కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగ భూషణం మాట్లాడుతూ నా ఎన్నికకు సహక రించిన మాజీ అధ్యక్ష కార్యదర్శులకు తో పాటు పట్టణ ప్రముఖులకు పేరు పేరునా ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో నాకు అప్పగించిన ఈ బాధ్యత ను తూచా తప్పకుండా పాటిస్తానని మనసా వాచా కర్మేనా ఆ భగ వంతుని మీద ప్రమాణం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పలు వినాయక మండ పాల అధ్యక్షులతో పాటు మాజీ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ పెట్టుకున్నా ఫొటో ఎందుకు తీశారు? అని అడిగితే విలేకరిపై పోలీస్ అధికారి దురుసు ప్రవర్తన

మన సమగ్ర ప్రజావాణి జోగిపేట, సెప్టెంబర్ 06 (చిలిపిచేడ్)వని నిమిత్తం జోగిపేట నుంచి హత్నూర వైపు ద్విచక్ర వాహనంపై వెళు తున్న ఓ విలేకరితో చిలిప్‌చెడ్ మండల పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ రాములు దురుసుగా, అసభ్యకరమైన భాషలో మాట్లాడిన ఘటన వివాదాస్పదంగా మారింది.విలేకరి తెలిపిన వివరాల ప్రకారం.. తాను హెల్మెట్ ధరించి బైక్ నడుపుతున్నప్పటికీ, వెనుక నుంచి వచ్చిన ఓ కానిస్టేబుల్ తన ఫొటో తీశారని పేర్కొన్నారు. దీనిపై కానిస్టేబుల్‌ను ఫొటో ఎందుకు తీశారని ప్రశ్నించగా, ఫైన్ పడిన తర్వాత పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫొటో డిలీట్ చేసుకోవాలని చెప్పినట్లు తెలిపారు.తాను హెల్మెట్ ధరించినప్పటికీ ఫొటో ఎందుకు తీశారని ప్రశ్నించడంతో అక్కడే ఉన్న ఏఎస్ఐ రాములు జోక్యం చేసుకుని, “ఎందుకు అడుగుతున్నావు.. నువ్వెవరు.. విలేకరి అయితే ఏంటి?” అంటూ దురుసుగా మాట్లాడారని, అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ “ఏం చేసుకుంటావో చేసుకో” అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారని విలేకరి ఆరోపించారు.ఈ విషయంపై సంబంధిత ఎస్ఐకి ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా, డ్యూటీలో ఉన్న సిబ్బందిని సమర్థిస్తూ సరిగా స్పందించలేదని విలేకరి తెలిపారు. విలేకరులతో పోలీసు అధికారులు గౌరవంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, విధి నిర్వహణలో భాగంగా ప్రశ్నించినందుకు అసభ్యకరంగా మాట్లాడటం సరికాదని పలువురు పాత్రికేయులు అభిప్రాయపడుతున్నారు.ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి విలేకరితో అసభ్యకరంగా మాట్లాడినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని జర్నలిస్టులు కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి జిట్టన్న సేవలు చిరస్మరణీయం

- తెలంగాణ ఉద్యమ సింహం జిట్టన్న 2వ వర్ధంతి.
- నివాళులు అర్పించిన భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి.
- హాజరైన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి.

సెప్టెంబర్ 06 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి
తెలంగాణ మలిదశ ఉద్యమంలో తనదైన శైలిలో ప్రజాచైతన్యం తెచ్చి , స్వరాష్ట్ర సాధన కోసం జీవితాన్ని ధార పోసిన ఉద్యమ నాయకుడు స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి సేవలు చిరస్మరణీయమని బిఆర్ఎస్ నాయకులు కొనియాడారు. జిట్టా బాలకృష్ణారెడ్డి రెండవ వర్ధంతిని పురస్కరించు కుని భువనగిరి పట్టణ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. జిట్టా అందించిన ఉద్యమ స్ఫూర్తిని ,ఆయన సేవ లను ఈ కింది విధంగా గుర్తుచేసుకున్నారు గల్లీ నుంచి ఢిల్లీ దాకా తెలంగాణ స్వరానికి గుర్తింపు..తెలంగాణ సంస్కృతి,బోనాలు ,బతుకమ్మ , పీర్ల పండుగలు , భాషా , యాసల అస్తిత్వాన్ని చాటుతూ ఉద్యమాన్ని ఢిల్లీ వేదిక వరకు తీసు కెళ్లడం లో జిట్టా పాత్ర అద్వితీయమైనది. యువతకు మార్గదర్శి: తన ప్రసంగాలు , బహి రంగ సభల ద్వారా లక్షలాది మంది యువకు ల్లో తెలంగాణ ఆకాంక్షను రగిలించి , వారిని ఉద్యమ బాట పట్టించిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఆయన తీరని లోటు.. తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించిన జిట్టా భౌతికంగా మన మధ్య లేకపోవడం ఈ ప్రాంత ప్రజలకు,ముఖ్యంగా ఉద్యమ కారులకు ఎప్పటికీ పూడ్చలేని లోటు.జిట్టా బాలకృష్ణారెడ్డి ఆశయా లను,పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకుని తెలంగాణ ప్రగతికి పునాదులు వేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో జిట్టా బాలకృష్ణా రెడ్డి సతీమణి , స్థానిక బిఆర్ఎస్ పట్టణ నాయకులు , కార్యకర్తలు, ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

మీసేవా కేంద్రాలు అక్రమ వసుళ్ళకు అడ్డాలు...!

- అధిక ధరలతో వినియోగదారుల జేబులకు చిల్లులు.
- అధికారుల పర్యవేక్షణ శూన్యం..!
- సామాన్య మధ్యతరగతి ప్రజలపై మీ సేవా కేంద్రాల ప్రతాపం..!

సెప్టెంబర్ 06 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి
ప్రభుత్వ సేవలను ప్రజల ఇండ్ల ముందుకు తీసుకు రావాలనే దృఢ సంకల్పం తో ఏర్పాటు చేయబడిన 'మీసేవా' కేంద్రాలు కొందరి అక్రమార్జనకు అడ్డాలుగా మారుతున్నాయి. పాటించవలసిన నియమ నిబంధనలను నీటి మూటలు చేస్తూ , ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని నిర్వాహకులు ఎడాపెడా అక్రమ వసూళ్ల కు తెగబడుతున్నారు. కులం , ఆదాయం , నివాస ధ్రువీకరణ పత్రాల నుంచి మొదలుకొని ఆధార్ సవరణలు, రెఎ-న్యూ సేవల వరకు ప్రతి చిన్న పనికీ ప్రభుత్వం నిర్దేశించిన రుసుముల కంటే రెట్టింపు , ముమ్మడి మొత్తాలను వసూలు చేస్తున్న ఆరోపణలు భువనగిరి జిల్లా కేంద్రంలో చాలా ఉన్నాయి.
ప్రభుత్వ నిర్దేశిత రుసుముల కంటే అదనపు వసూలు...
మీసేవా కేంద్రాల్లో ఆయా సేవలకు చెల్లించాల్సిన రుసుము వసూలు రూపాయలను బోర్డులపై ఒక రకమైన ధరలు ప్రదర్శిస్తూ , వినియోగ దారుల నుంచి మాత్రం విచ్చలవిడిగా అదనపు వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. పోర్టల్ ద్వారా వచ్చే అసలు చలానా రసీదును మాత్రమే చేతి లో పెడుతూ , పక్కన అదనంగా తీసుకున్న సొమ్ముకు ఎలాంటి రసీదు ఇవ్వడం లేదు. విద్యార్థుల అడ్మిషన్ల సమయంలో , ప్రభుత్వ పథకాల దర ఖాస్తు గడువుముగుస్తున్న సమయంలో ప్రజల తొందర పాటును ఆసరాగా చేసుకుని దొరికిన కాడికి భారీగా దండుకుంటున్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలతో పాటుగా పలు పట్టణ ప్రాంతాల్లో కూడా ఈ దోపిడీ అధికమైందని వినియోగ దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
అధికారుల ఉదాసీనత-కరువైన పర్యవేక్షణ...
పారదర్శక సేవలు అందించాల్సిన మీ సేవా కేంద్రాల వద్ద ఈ దోపిడీపై ప్రజల నుంచి ప్రతి నిత్యం ఫిర్యాదులు వెల్లు వెత్తుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తెనట్లు వ్యవహరిస్తు న్నారనే విమర్శలు వ్యక్తమవు తున్నాయి. ఆకస్మిక తనిఖీలు చేపట్టక పోవడంశ, అక్రమాలకు పాల్పడే మీ సేవ కేంద్రాల లైసెన్సులను రద్దు చేయకపోవడంతో నిర్వాహకులు మరింత రెచ్చిపోతున్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలను నిలువునా దోచుకుంటున్న మీసేవా కేంద్రాల పై జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలని ప్రతి కేంద్రం వద్ద ప్రభుత్వ ధరల పట్టికను స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయించడమే కాకుండా, అధిక ధరలు వసూలు చేస్తే ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకురావాలని భువనగిరి పట్టణ మరియు పారిశాల ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణానికి భూమి పూజ...

- జెసిపి నడుపుతూ భూమి పూజకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్.
- ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలం ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.
- 1.41 టీఎంసీల సామర్థ్యంతో 58 వేల ఎకరాలకు సాగునీరు.

సెప్టెంబర్ 06 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆది వారం రోజున భూమి పూజ చేశారు. భూమి పూజలో భాగంగా జెసిపి నడుపుతూ ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. దీనితో త్వరలో పనులు జరుగనున్నాయి. గంధ మల్ల రిజర్వాయర్ పూర్తయితే ఆలేరు నియోజకవర్గంతో పాటు పరిసర మండలాలు సస్య శ్యామలం కానున్నాయి.గంధమల్ల ప్రాజెక్టు ద్వారా ఆలేరు నియోజకవర్గం లోని 58 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. 1.41 టీఎంసీల సామర్థ్యం తో గంధమల్ల ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ నుంది. గంధమల్ల రిజర్వాయర్‌తో రైతులకు సాగు నీటి భరోసా , వ్యవ సాయాభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి తిర్మలాపురం వద్ద శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సంకల్పంతో , స్థానిక శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కృషితో గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణ పనులు ముందుకు సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , ప్రజాప్రతి నిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష ప్రభుత్వ పాఠశాలల మూసివేత...!

- మోడీ పాలనలో అటకెక్కిన చదువుల తల్లి.!.
- పేదలు బడుగు బలహీన వర్గాల పిల్లలు విద్యనభ్య సించలేని దుస్థితి..!
- నీతి ఆయోగ్ నివేదిక వెల్లడి..!

సెప్టెంబర్ 06 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి

మోదీ పాలనలో దేశంలో చదువు అటకెక్కింది. విద్యా వ్యవస్థ నిర్వీర్య మైంది. బీజేపీ నేతృత్వం లోని ఎన్టీయే ప్రభుత్వ కార్పొరేట్ , ప్రైవేటు అను కూల విధానాల ఫలితంగా ప్రభుత్వ విద్య పతన మవడంతో పేదలు , బడుగు , బలహీన వర్గాల పిల్లలు విద్యనభ్యసించ లేని దుస్థితి భారత్ లో నెలకొంది. 2014-2024 మధ్య దాదాపు లక్ష ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని , ఈ దశాబ్ద కాలంలో పిల్లల పాఠశాల నమోదులో వచ్చిన 2.26 కోట్ల తగ్గు దలలో ఇది కీలకపాత్ర పోషించిందని నీతి ఆయోగ్ నివేదిక వెల్లడించింది. గతవారం విడుదలైన 'భారత దేశం లో పాఠశాల విద్యా వ్యవస్థ..కాలక్రమ విశ్లేషణ-నాణ్యత పెంపు కోసం విధాన మార్గసూచి' అనే ఈ నివేదిక ప్రకారం 2014-15 విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో 26.96 కోట్ల మంది పిల్లలు నమోదు కాగా , 2024-25 నాటికి వారి సంఖ్య 24.69 కోట్లకు తగ్గింది. ఈ కాలంలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 11.07 లక్షల నుంచి 10.13 లక్షలకు తగ్గింది. అదే సమయంలో ప్రభుత్వ-సహాయక పాఠశాలల సంఖ్య 83 వేల నుంచి 79 వేలకు పడి పోయింది. అయితే ఆ దశాబ్ద కాలంలో ప్రైవేట్ పాఠశాలల సంఖ్య మాత్రం 2.88 లక్షల నుంచి 3.39 లక్షలకు పెరిగింది. 'గత దశాబ్దంలో చాలావరకు పాఠశాలల మొత్తం నమోదు సుమారు 26 కోట్ల వద్ద స్థిరంగా కొన సాగినప్పటికీ , 2024-25 నాటికి అది 24.69 కోట్లకు తగ్గింది. ఈ తగ్గుదలకు పాక్షికంగా జనాభా సంబంధిత మార్పులు , తగ్గుతున్న సంతానోత్పత్తి రేట్ల కారణంగా పాఠశాల వయస్సు గల పిల్లల జనాభా తగ్గడం , పాఠశాలల విలీన ప్రభావం , ఉన్నత విద్యా దశల్లో విద్యార్థులను కొన సాగించడంలో ఉన్న సవాళ్లు కూడా ఇతర కారణాలు అని నివేదిక పేర్కొంది. విద్యా కార్యకర్త , విద్యా హక్కు వేదిక సమన్వయకర్త మిత్ర రంజన్ మాట్లాడుతూ ఇటు వంటి విలీనాలే పాఠశాలల సంఖ్య తగ్గ డానికి దారితీశాయని అభిప్రాయపడ్డారు. 'విలీనం పేరుతో పాఠశాల లను కలిపివేయడమే , పాఠశాలల్లో పిల్లల నమోదు గణనీయంగా తగ్గడానికి ప్రధాన కారణం అయింది. తమ నివాసాలకు సమీపంలో ఉన్న పాఠశాలలు మూత పడిన తర్వాత చాలా మంది పిల్లలు తమ తమ చదువులను మధ్యలోనే మానేస్తున్నారు. దీనివల్ల నమోదు సంఖ్య క్షీణి స్తోంది' అని రంజన్ తెలిపారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం మాధ్య మిక స్థాయిలో , అంటే 9వ, 10వ తరగతులలో డ్రాపౌట్ రేటు అత్యంత తీవ్రంగా ఉంది. ప్రాథమిక స్థాయిలో 2014-2024 దశాబ్దంలో డ్రాపౌట్ రేటు కేవలం 0.3 శాతంగా ఉంది. ఇది విద్యార్థులు తమ ప్రాథమిక విద్యా దశలో పాఠశాలలో కొన సాగే స్థాయి ఎంత బలంగా ఉందో సూచిస్తుంది. ఉన్నత ప్రాథమిక దశకు వచ్చేసరికి ఈ సంఖ్య 3.5 శాతానికి పెరిగింది. మాధ్యమిక స్థాయిలో ఈ సమస్య మరింత తీవ్ర మైందని , అక్కడ పాఠశాల మానేసే వారి శాతం ఏకంగా 11.5 శాతానికి చేదిందని ఆ నివేదిక వెల్లడించింది. 2014-15లో ఉన్న 91.58 శాతం నుంచి 2024-25 నాటికి 86.6 శాతానికి తగ్గింది. ఈ పరివర్తన రేటు పుదుచ్చేరి , కేరళం రాష్ట్రాల్లో అత్యధికంగా అంటే 99.6 శాతంగా నమోదయింది. మేఘా లయ (65 శాతం) , బీహార్ (66,7 శాతం) , మిజోరం (77.8 శాతం) , మధ్య ప్రదేశ్ (77.8 శాతం) , ఉత్తరప్రదేశ్ (78.1 శాతం) , జార్ఖండ్ (81.3 శాతం) , అరుణాచల్ ప్రదేశ్ (83.3 శాతం) , నాగాలాండ్ (83.8 శాతం) రాష్ట్రాల్లో ఈ రేటు సాపేక్షంగా తక్కువగా ఉంది. విద్యావ్యవస్థలను బలోపేతం చేయవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల నిర్లక్ష్యం పట్ల దేశంతో పాటు రాష్ట్ర ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

నేడు దూలిమిట్ట మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకుల ర్యాలీ

- ప్రజా వాణిలో రేవంత్ ప్రభుత్వంపై ఎంపిడిఓకు దరఖాస్తు

మద్దూరు సెప్టెంబర్ 6, ప్రజా వాణి.జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు (సోమవారం) ఉదయం 9గంటలకు దూలిమిట్ట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వంద రోజుల్లో అమలు చేస్తానని అమలు గాని హామీలను ఇచ్చి 1000 రోజులు గడిచిన నేటికి 6గ్యారంటీలలో ఒక్కటి అమలు చేయక పోగా 420 హామీలు ఇచ్చి ప్రజలకు అనేక అబద్ద చెప్పి గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అలాగే ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా ఎంపిడిఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి ప్రజా వాణిలో దరఖాస్తు చేయుటకు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామాల అధ్యక్షులు,కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సొసైటి డైరెక్టర్లు, మహిళ సంఘం ప్రతినిధులు, యూత్ నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య కార్యకర్తలు, పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని బైరాన్ పల్లి సర్పంచ్ బర్మా రాజమల్లయ్య,బి ఆర్ ఎస్ మండల నాయకులు బర్మా రాజమల్లయ్య ఒక ప్రకటనలో కోరారు.

ఒక్క తల్లి కడుపులో పుట్టకపోయినా అంతకన్న గొప్ప పేగు బంధం మాది: మద్దెల గిరి

కూకట్ పల్లి న్యూస్ (06 సెప్టెంబర్ 2026) మునిపల్లి నరేష్ యాదవ్ ప్రజావాణి దినపత్రిక ప్రతినిధి అక్క తమ్ముడు మధ్యన ప్రేమానురాగాలకు సూచకమే ఈ రాఖి,ఈ సందర్భంగా దళితుల ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత మాట్లాడుతు ఈ ఐక్యవేదికలో అక్క అక్క అంటు పిలుస్తూ తమ్ముడిగా గిరి దొరకడం చాలా సంతోషంగా ఉంది, మేము ఒక తల్లి కడుపులో పుట్టకపోయినా అంతకన్నా గొప్ప పేగుబంధం మాది అని రాఖి కట్టి శు భాకాంక్షలు తెలిపింది.అనంతరం రాఖి కట్టిన కవితక్కకి భారత రాజ్యాంగ పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చి సోదరి ఆశీస్సులు తీసుకున్నాడు.

ఆలయాలకు దారి లేక.. భక్తుల అవస్థలు

- బోనాలు, నాగులచవితి వేళల్లో తీవ్ర ఇబ్బందులు.. రహదారి నిర్మించాలని డిమాండ్

చిలుకూరు, సెప్టెంబర్ 6 (ప్రజావాణి): చిలుకూరు మండలం జానకినగర్ గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయానికి వెళ్లేందుకు తరలివెళ్లారు. అయితే ముత్యాలమ్మ తల్లి ఆలయంతో పాటు శీతల భవాని అమ్మవారి ఆలయానికి వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడంతో గ్రామ ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా కన్వీనర్ బట్టు ఠాగూర్ తెలిపారు.ఆలయాలకు వెళ్లే దారి సరిగా లేకపోవడంతో బోనాలు, పూజా సామగ్రితో వెళ్లే మహిళలు, వృద్ధులు, ఇతర భక్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.
ముఖ్యంగా నాగులచవితి, బోనాల పండుగ వంటి సందర్భాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు వెళ్లాల్సి ఉండగా.. సరైన దారి లేక అవస్థలు తప్పడం లేదని తెలిపారు.ఆలయాలకు వెళ్లే దారి విషయంలో కొంతమంది వ్యక్తులు ఆక్రమణలకు పాల్పడినట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను అధికారులు పరిశీలించాలని బట్టు ఠాగూర్ కోరారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వ అధికారులకు, స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి వినతులు అందించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఆలయాలకు వెళ్లేందుకు అవసరమైన డొంక రహదారిని నిర్మించి, భక్తులకు రాకపోకలు సులభతరం చేయాలని బట్టు ఠాగూర్ డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ మండల స్థాయి సమావేశానికి భారీగా తరలిరావాలి

ఖానాపూర్: అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఖానాపూర్ గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య తెలిపారు. పార్టీ నాయకులు శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశానికి ఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, పార్టీ విజయానికి ఐక్యతే ప్రధాన ఆయుధమని అన్నారు.ప్రతి కాంగ్రెస్ కుటుంబ సభ్యుడు సమావేశాన్ని బాధ్యతగా భావించి ఉదయం 11 గంటలకు అంబేద్కర్ చౌరస్తాకు చేరుకోవాలని సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య విజ్ఞప్తి చేశారు. జై కాంగ్రెస్.. జై జై కాంగ్రెస్ అంటూ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నిరసన..

- మున్సిపల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 6: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో నెలకొన్న మున్సిపల్ సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, చెత్త పేరుకుపోయి మురుగునీరు పొంగిపొర్లుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పనిచేయని వీధి దీపాలను మరమ్మతు చేయాలని, స్మశాన వాటికల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల మైదానాల్లో అపరిశుభ్రత నెలకొని ఉందని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే పారిశుధ్య చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. మున్సిపల్ సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.
పట్టణ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని ఉప్పు రాజ్‌కుమార్ హెచ్చరించారు.మాజీ కౌన్సిలర్ భిక్షపతి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలకవర్గం హయాంలో పట్టణ అభివృద్ధికి చేపట్టిన పనుల నిర్వహణను ప్రస్తుత పాలకవర్గం సక్రమంగా చేపట్టడం లేదని విమర్శించారు.అనంతరం జెండా చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మాజీ కౌన్సిలర్లు పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, నాంపాని సరేష్‌బాబు, ఎండీ ఖదీర్‌ఖాన్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు రామగిరి చంద్ర మౌళి, ఎండీ ఫహీం, బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు లవన్‌కుమార్, కిషోర్, జుబేర్, మహేష్, శ్యాంబాబు, వార్డు అధ్యక్షులు గండు రంగయ్య, కాశిపాక వాసు, వైద శ్రీనివాస్, నాయకులు ముఖిమ్, పల్లె మధు, నుగిళ్ల వీరేశం, అతిక్, ముబసీర్, అష్టల్ బాబా, రైతు నాయకులు సొల్లూరి రాజిరెడ్డి, యువజన నాయకులు అజార్, పెంచాల శ్రీకాంత్, పూదరి శేఖర్, పిట్టల మహేష్, పిట్టల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి...

రాయపోల్, సెప్టెంబర్ 06 (ప్రజావాణి)సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ జన్మదిన వేడుకలు బి ఆర్ఎస్ పార్టీ దౌల్తాబాద్ఉమ్మడి మండల సీనియర్ నాయకులు చింతకింది మంజూరు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. కేక్ కట్ చేసి, పండ్లు, మిఠాయిలు, పంచుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి పేదల పెన్నిధి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్న కార్యకర్తలు కష్టసుఖాల్లో పాలుపంచుకొని కార్యకర్తలతో ధైర్యం చెప్పి ఎల్లప్పుడు పదవి ఉన్న లేకున్నా ప్రజలతోనే పాలుపంచుకున్న వాడే నాయకుడని పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో కొంగరి సత్తయ్య, ఇప్ప ప్రభాకర్, మలగల్ల సాయిలు, నరసింహచారి, యాదయ్య, రాజు, బిక్షపతి, మల్లయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు...

పీఆర్సీ ఆరు డీఏలు వెంటనే ప్రకటించాలి

- జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి డిమాండ్
- ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల నుంచి పోటెత్తిన ఉద్యోగస్తులు

మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 06(ప్రజా వాణి)దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని,ప్రభుత్వం విడుదల చేయాల్సిన 6 పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలని జేఏసీ చైర్మన్ డిప్యూటీ కలెక్టర్ ల అసోసియేషన్ అధ్యక్షులు వీ.లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వేదికగా ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సంకల్ప సభ భారీ జన సందోహం మధ్య విజయవంతమైందని తెలిపారు.ఈసందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.రిటైర్ అయిన ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల రిటైర్మెంట్ ప్రయోజనాలను ఎలాంటి జాప్యం లేకుండా చెల్లించాలని, ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌లోని లోపాలను సరిదిద్ది,నగదు రహిత మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.ఉద్యోగుల న్యాయమైన హక్కులు, రావాల్సిన బకాయిలు సాధించే వరకు అందరూ ఏకతాటిపై నిలిచి పోరాడాలని పిలుపునిచ్చారు.?సంకల్ప సభ విజయవంతంగా కొనసాగుతున్న తరుణంలో,ప్రభుత్వం నుండి జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డిని అధికారికంగా చర్చల ఆహ్వానం అందింది.ఈ పరిణామాన్ని సభికులంతా హర్షధ్వానాలతో స్వాగతించారు.ప్రభుత్వ సానుకూల స్పందనను గౌరవిస్తూ సభను కాస్త ముందుగానే ముగించి,జేఏసీ బృందం చర్చలకు బయలుదేరింది.ప్రభుత్వంతో స్నేహపూర్వక వాతావరణంలోనే సమస్యల పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ మహాసభలో భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లాల నుంచి టీజీఆర్ఎస్ఏ,టీజీటీఏ ప్రతినిధులు, ఉద్యోగులు టీజీఆర్ఎస్ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బాదావత్ భద్రునాయక్, ప్రధాన కార్యదర్శి గుండి రాజులు దొర,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రాథోడ్, జీపీవోఎస్ జిల్లా నాయకులు ధారావత్ భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పెరట్లో గంజాయి సాగు.. 9 మొక్కలు స్వాధీనం

- 9 గంజాయి మొక్కలు స్వాధీనం
- రూ.60 వేల విలువ
- నిందితుడు రిమాండ్

సెప్టెంబర్ 6, (ప్రజావాణి) చింతలమానేపల్లి: మండలంలోని గూడెం గ్రామంలో గంజాయి అక్రమ సాగుపై పోలీసులు దాడి నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు కౌటాల సీఐ బి. సంతోష్‌కుమార్, చింతలమానేపల్లి ఎస్సై కమలాకర్ పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కుంబారి శంకర్ (68) తన పెరటి స్థలంలో అక్రమంగా గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు గుర్తించారు. అక్కడ సాగు చేస్తున్న 9 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.60 వేలుగా అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. గంజాయి సాగు, విక్రయం, రవాణా, వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గంజాయి అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిస్తే సమీప పోలీస్‌స్టేషన్ లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సీఐ బి. సంతోష్‌కుమార్ కోరారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

మరో రెండేళ్లు ఆగితే మీరూ ఉండరు, మా చిరకాల కోరికలు తీరవు!

● రిటైర్డ్ హాస్టల్ వెల్ఫేర్ రవీందర్ రెడ్డి

చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 6 చిన్నంబావి:మండల పరిధిలోని కొప్పునూరు ఎస్సీ బాలుర హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా పనిచేసి రిటైర్డ్ అయిన రవీందర్ రెడ్డి చిన్నంబావి మండల కేంద్రంలో ఆదివారం పాత్రికేయ మిత్రుల సమావేశంలో మాట్లాడుతూ – ఎన్నోసంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నమాన్యాయమైన డిమాండ్స్ నెరవేర్చి మాకు న్యాయం చేకూర్చామని కోరిన మాకు కొడంగల్లో జరిగిన టీచర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ – మరో రెండేళ్లు పిఆర్సీ, డిఏలు ఏమి అడగొద్దు అనడం ఎంతవరకు సబబు. ఇలాంటి పరిస్థితి ఇంతవరకు ఏ ప్రభుత్వం లోనూ ఎదురుకాలేదు. తెగేదాక లాగితే తాడు కూడా పాము అయ్యి కరుస్తుందట. ఇక,మనంభవిష్యత్తు కార్యాచరణ రూపొందించి ఫాలో కావల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈనెల 10 తేదీన హైద్రాబాద్ ఎల్. బి స్టేడియంలో జరిగే మహాధర్నాలో ప్రతిఒక్కరు హాజరై తాడో, పేడో తేల్చుకోవాల్సిన అవసరం ఉంది. మన ముఖ్యమంత్రి ఎప్పుడు మాట్లాడిన – రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని బాగా లేదనేసాకుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. అవతల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కూడా అలాగే ఉంది. అయినా, అక్కడి ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్ తీసుకునే వాళ్ళకి రెండు డిఏలు, పిఆర్సి ఇవ్వడానికి ఆమోదం తెలిపారు. మరి మన ప్రభుత్వానికి ఏమైంది? పోరాడితే పోయింది ఏమి లేదు. అందుకే, మన న్యాయమైన డిమాండ్స్ సాధించేందుకు, ఉద్యోగులు, పింఛనర్స్ అందరూ 10 న హైద్రాబాద్ లో జరిగే మహాధర్నాలో ప్రతిఒక్కరు పాల్గొని ధర్నా విజయవంతం చేద్దామన్నారు.

సంగారెడ్డిలో డెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ 10వ రాష్ట్ర మహాసభలు

మన ప్రజావాణి ప్రతినిధి సంగారెడ్డి, సెప్టెంబర్ 6:డెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ (DATA) ఆధ్వర్యంలో 10వ రాష్ట్ర మహాసభలు ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించను న్నట్లు సంఘం నాయకులు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కార్యక్రమం కొనసాగనుంది.ఈ మహాసభల్లో విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు, ఉపాధ్యాయుల ఇబ్బందులు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు.ప్రైవేట్ యాజమాన్యాల జోక్యం, విద్యా రంగంలో ఎదురవుతున్న సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సంఘం తన డిమాండ్లను మహాసభల్లో ప్రస్తావించనుంది.

ప్రధాన డిమాండ్లు:
విద్యా రంగంలో సరైన ప్రాధాన్యత కల్పించాలి.
ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి.
విద్యా రంగంలో ప్రభుత్వ పెట్టుబడులను పెంచాలి.
విద్యార్థులు, ఉపాధ్యాయులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.
ప్రైవేట్ విద్యా సంస్థలపై సమర్థవంతమైన పర్యవేక్షణ ఉండాలి.
విద్యా రంగ పరిరక్షణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.
మహాసభలకు ఉపాధ్యాయులు, విద్యా రంగానికి చెందిన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని

డెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారునవోదయ సిద్ధార్థ -- మానవ హక్కుల సంస్థ చైర్మెన్ గారుభప్రాసదర్
2. దలారెడ్డిగారు రాష్ట్ర కార్యదర్శి- మానవ హక్కుల సంస్థ
3. బాల్రికి గారు – సమబా సైనికల్ రోష్ట్ర ప్రుధ్య కార్యదర్శి
4. DV డిగ్గి బాబుగారు – మానవ హక్కుల సము రాష్ట్ర కొఆర్డినేటర్
5 తలారి కుమారిగారు- – మానవ హక్కులకుడ్డు ఉపాధక్షుల
6. 1 మిద్దెల గాల్ రెడ్డిగారు- " "సంగారెడ్డి జిల్లా ఆరక్షులు "Ssw" Ou అసిస్టెంట్ ప్రొఫెసర్లు

1. professor – వెంకటదాస్
2. ప్రొఫెసర్-00)-మొహవద్దిక్
3 శ్రీనివాసులు-0us Referval professor
4. పద్మారాల్ గారు – అవకేట్ (+-ఉ) హైకోర్ట్
5. రజత మేదంగారు- DATA stale Committe member
6. మంజూల రెడ్డిగారు – అడ్డకేట్
7. మల్లెట్ – పెరియార్ ఎడుకేషన్ సొసైటి చైర్మెన్
? మెడల్ జిల్లా అర్వక్షులు-బాబురావ్- మానవ హక్కుల సంస్థ
9. కైస్టర్ వీగె- మానవ హక్కుల సంస్థ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి
10. బహలతో పసాద్ – సంగాండ్డి జిల్లా కాందార్శి ఇతరులు పాల్గొన్నారు

వెయ్యి రోజుల ప్రజా పాలనకు ప్రజల మద్దతు

● నరసింహులపేటలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ ర్యాలీ

డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 6, ప్రజావాణి:కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నరసింహులపేట మండల కేంద్రంలో వెయ్యి రోజుల ప్రజా పాలన దినోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా పాలనకు కాంగ్రెస్ ప్రభుత్వం నిదర్శనంగా నిలుస్తోందని రామచంద్రనాయక్ అన్నారు. వెయ్యి రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో డోర్నకల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బ సోమిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జీనకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజ్ రాజశేఖర్, సమన్వయ కమిటీ అధ్యక్షులు దస్రు నాయక్, ఆలయ చైర్మన్ వేముల విజయపాల్ రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల గోడు పట్టదా?

● ఓట్లప్పుడు నెత్తిన పెట్టుకుని.. ఇప్పుడు నడిరోడ్డున వదిలేశారు
● కాంగ్రెస్ హామీలపై మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఘాటు ప్రశ్నలు

డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్ 6,ప్రజావాణి. ఎన్నికల సమయంలో ఆటో కార్మికులను అక్కున చేర్చుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆటో కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్ద తండాలో ఆటో డ్రైవర్ల కష్టాలను స్వయంగా తెలుసుకోవడానికి తానే స్వయంగా ఆటోను నడిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...
"ఓట్లప్పుడు ఆటో అన్నలను నెత్తిన పెట్టుకుని ఊరేగారు.. ఇప్పుడు వాళ్లు మీకు కనిపించడం లేదా?" అంటూ ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ. 12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని నిలదీశారు. ఈ హామీ అమలుపై ఆటో కార్మిక సంఘాలు కూడా పలుమార్లు ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే.
"నేనే స్టీరింగ్ పట్టి చూపిస్తున్నా"

ఆటో కార్మికుల సమస్యలను కేవలం మాటల్లో కాకుండా వారి జీవన పరిస్థితులను స్వయంగా తెలుసుకునేందుకు తానే ఆటో నడిపి చూపిస్తున్నానని సత్యవతి రాథోడ్ అన్నారు.
"ఒక మాజీ మంత్రిగా.. ఒక ఆడబిడ్డగా.. నేనే స్వయంగా స్టీరింగ్ పట్టి ఈ ఆటోను నడిపి చూపిస్తున్నా. కనీసం నన్నయినా చూసి, నా వెనుక నిలబడిన వేలాది మంది ఆటో కార్మికుల ఆక్రోశాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోవాలి" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు.ఆటో కార్మికుల కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే ఆర్థిక భరోసా కల్పించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్

చేశారు. ఇటీవల ప్రభుత్వం ఆటో కార్మికులకు రూ. 12 వేల సాయం అంశాన్ని మంత్రివర్గంలో చర్చిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, హామీ అమలుకు స్పష్టమైన చర్యలు కనిపించాల్సి ఉందని ఆటో సంఘాలు కోరుతున్నాయి.
"ఆటోలు కాదు.. కార్మికుల బతుకులు"
"నా వెనుక ఉన్నది కేవలం ఆటోలు కాదు.. మీరు గొంతు కోసిన కార్మికుల బతుకులు" అంటూ సత్యవతి రాథోడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాగితాలకే పరిమితం చేయకుండా, ఆటో కార్మికుల కుటుంబాలకు అండగా నిలవాలని ఆమె డిమాండ్ చేశారు.
హామీలను అమలు చేసే వరకు ఆటో కార్మికుల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని ఆమె స్పష్టం చేశారు.

కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ వినూత్న నిరసన.. ప్రజలకు 'బాకీ కార్డుల' పంపిణీ

భిక్కనూర్ , సెప్టెంబర్ 6 (ప్రజావాణి):ఎన్నికల సమయంలో హామీల వర్షం కురిపించి.. అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల జాడ కనిపించడం లేదంటూ బీఆర్ఎస్ నాయకులు వినూత్న నిరసనకు తెరలేపారు. ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 'బాకీ కార్డులు' ముద్రించి గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు.ఎన్నికల ముందు ఎన్నో పథకాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ఆ హామీలను అమలు చేయడం మరిచిపోయిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. దీంతో పథకాలు అందకపోయినా కనీసం 'బాకీ కార్డు' అయినా ప్రజల చేతిలో ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా గుర్తు చేస్తూ ప్రజలకు బాకీ కార్డులు అందజేశారు. "పథకాలు ఎప్పుడొస్తాయో తెలియదు.. కానీ బాకీ మాత్రం గుర్తుండాలి" అంటూ బీఆర్ఎస్ నాయకులు వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ప్రజల ఓట్లు పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ వినూత్న కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేందర్‌రెడ్డి, తునికి వేణు, నరేష్, భాను, రవి తదితరులు పాల్గొన్నారు

టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా కార్యదర్శిగా వెంకటేష్ నియామక

● నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నియామక పత్రం అందజేశారు

జమ్మికుంట సెప్టెంబర్ 6 (ప్రజావాణి) కరీంనగర్. జిల్లాఇల్లందకుంటలోటీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఇల్లందకుంట మండలం కసగర్తి గ్రామ నేత అకినపల్లి వెంకటేష్ నియమితులయ్యారు టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు అకినపల్లి వెంకటేష్ కు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నన్ను నియమించిన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ కి నా నియామకానికి సహకరించిన ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ కొరివి అరుణ్ కుమార్ కి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇల్లందకుంట మండలహుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారునా మీద నమ్మకంతో నాకు ఎస్సీ డిపార్ట్మెంట్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిత్యం కృషి చేస్తానుఅని చెప్పారు.

మున్నేరు పాలేరు కెనాల్ తీర్మానం ముమ్మాటికి చారిత్రక ద్రోహమే

● శీలంశెట్టి రమేష్,గార్ల మాజీ ఎంపిటిసి

మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 06(ప్రజా వాణి)గార్ల మండల ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూ మున్నేరు-పాలేరు కెనాల్ తీర్మానం చేయడం ముమ్మాటికీ ఈ ప్రాంతానికి చేస్తున్న చారిత్రక ద్రోహమేనని గార్ల మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఓట్లతో గెలిచి,వారి ఆశీస్సులతో పదవులెక్కిన సర్పంచులు ప్రజాప్రయోజనాలను కాలరాస్తూ తమ స్వార్థ రాజకీయాల కోసం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు .మండల ప్రజల ఆకాంక్షలను, మనోభావాలను తుంగలో తొక్కి మున్నేరు-పాలేరు లింక్ కెనాల్‌కు గ్రామ పంచాయతీల పేరుతో తీర్మానాలు ఇప్పించడం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయడమే కాక, ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడవడమే అన్నారు.ప్రజా ప్రతినిధులు ముసుగులో స్థానిక ప్రజల గొంతు కోస్తున్న ఈ ద్రోహపూరిత చర్యను గార్ల మండల ప్రజలు, రైతుల తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మండల ప్రయోజనాల కోసం ఈ తీర్మానం చేస్తున్నామని చెబుతున్న సర్పంచులు, ఈ ప్రాంతానికి మున్నేరు ద్వారా అసలు ఎలాంటి శాశ్వత సాగునీరు,తాగునీరు అందుతుందో ప్రజల ముందు బహిరంగంగా పెట్టాలని డిమాండ్ చేశారు.గతంలోనూ ఇదే మండల ప్రజల ప్రయోజనాలను బలిపెట్టి, సీతారామ ప్రాజెక్టు విషయంలోనూ ఇలాగే అడుగడుగునా ద్రోహం చేసి గార్ల ,బయ్యారం మండలాల రైతుల కడుపు కొట్టారు.ఆనాడు చేసిన మోసాల వల్ల ఈ ప్రాంతం ఎడారిగా మారుతుంటే చూస్తూ ఊరుకున్న నాయకులు,ఇప్పుడు మళ్లీ మున్నేరు-పాలేరు రూపంలో మరోసారి ఈ ప్రాంతాన్ని నిలువునా ముంచేయడానికి కుట్ర పన్నుతున్నారన్నారు.?ఈ తీర్మానంలో గార్ల మండల ప్రజలకు ఒరిగే ప్రయోజనాలపై సర్పంచులు తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

గత ద్రోహానికి సమాధానం ఏది?:
గతంలో సీతారామ ప్రాజెక్టు విషయంలో ఇదే తరహా మోసపూరిత చర్యల వల్ల గార్ల,బయ్యారం మండలాలకు జరిగిన తీవ్రమైన ద్రోహాన్ని మళ్లీ ఇప్పుడు మున్నేరు-పాలేరు రూపంలో పునరావృతం చేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని పూర్తిగా సర్వనాశనం చేయాలని చూస్తున్నారా?అని ప్రశ్నించారు.

శాశ్వత సాగునీటిపై స్పష్టత ఏది?:
మున్నేరు ద్వారా గార్ల మండలంలోని ఏ ఒక్క ఎకరానికైనా శాశ్వత సాగునీరు అందేలా ఈ ప్రాజెక్టులో ఏమైనా గ్యారెంటీ ఉందా? కేవలం నీటిని తరలించుకుపోవడం తప్ప ఈ ప్రాంత రైతుల బతుకులు పచ్చబడేందుకు ఇందులో ఏముంది? అని అన్నారు.

తాగునీటి భద్రత మాటేమిటి?:
రాబోయే రోజుల్లో గుక్కెడు తాగునీరు కూడా దొరకని దారుణమైన పరిస్థితులు ఏర్పడితే,మున్నేరు ద్వారా ఈ మండల ప్రజలకు ఏ శాశ్వత తాగునీటి వసతిని కల్పిస్తున్నారో తెలపాలన్నారు.

భూ నిర్వాసితుల ఉపాధి బలి:
గత అనుభవాలను దృష్టిలో ఉంచుకోకుండా, అప్పట్లో సీతారామ ప్రాజెక్టు పేరుతో నష్టపోయిన రైతుల గోడును మరచిపోయి, ఇప్పుడు మళ్లీ ఈ కెనాల్ ద్వారా భూములు కోల్పోతున్న రైతుల బతుకులను రోడ్డున పడేయడానికి మీరెవరు??ప్రజల గొంతు నొక్కుతూ, స్వార్థ ప్రయోజనాల కోసం ద్రోహానికి పాల్పడుతున్న ఈ తీర్మానం వెనుక ఉన్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా తీర్మానాలను వెనక్కి తీసుకుని గార్ల,బయ్యారం మండలాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు.లేనియెడల ఈ ప్రాంత ప్రజలను, రైతులను ఐక్యం చేసి చరిత్రలో ఎరుగనిరీతిలో తీవ్రమైన ప్రజా ఉద్యమం చేపట్టి తగిన మూల్యం చెల్లించేలా చేస్తామని హెచ్చరించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

ప్రజావాణి,నెల్లికుదురు: మండల కేంద్రం నెల్లికుదురు సమీపంలోని శ్రీ రామకృష్ణ గురుకుల పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరంలో 10వ,తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే వేదిక పై మీటై సందడి చేశారు.స్థానిక అమూల్య గార్డెన్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఎక్కడెక్కడో పలు రంగాలలో ప్రతిభ చాటుకుంటూ స్థిరపడి ఉన్న పూర్వ విద్యార్థులు తమ బిజీ లైఫ్ ను కొంతసేపు పక్కన పెట్టి బాల్య స్మృతులు, చదువుకున్న రోజులను, క్లాసులో తోటి మిత్రులతో వ్యవహరించిన తీరును గుర్తు చేసుకున్నారు. ఎక్కడెక్కడ ఉంటున్నారు?ఏమేమి చేస్తున్నారు? పిల్లలు ఏం చేస్తున్నారని ఆత్మీయతతో కుశల ప్రశ్నలు వేసుకున్నారు.విద్యాబుద్ధులతో పాటు జీవిత పాఠాలు బోధించి, ప్రయోజకులు కావడానికి కారణమైన నాటి ఉపాధ్యాయులు ప్రస్తుత సీనియర్ జర్నలిస్టు గొల్లపల్లి విజయ్ బాబు గౌడ్,టిపిటిఎఫ్ జిల్లా బాలాస్టి రమేష్,కృష్ణమాచారి,పెరుమాండ్ల కుమార్,బొడ్డు యాకయ్య,రాస వెంకటరెడ్డి,కందగట్ల రమేష్,సాయికుమార్,బ్రహ్మయ్య,ఉప్పలయ్య, మురళీకృష్ణ,రాధాకృష్ణ లను పూర్వ విద్యార్థులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలు గడిచినప్పటికీ ఎక్కడ కలిసినా తమ పట్ల ఎప్పుడూ గౌరవభావంతో ఉంటూ గురుశిష్యుల అనుబంధాన్ని చాటి చెబుతున్న పూర్వ విద్యార్థుల తీరును తీరును అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. మీరు ఎంచుకున్న రంగాలలో మరింత వృద్ధి చెందాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర నేత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, విశ్రాంత ఉపాధ్యాయులు కూరపాటి వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బడి బాగుపడింది.. ఫలితాలు మెరిశాయి... అక్షర తపస్వి 'కాలేరు యాదగిరి' సేవలకు సువర్ణ సన్మానం!

- పెనుగొండ జడ్పీహెచ్ఎస్‌ను ప్రగతి నిలయంగా మార్చిన దార్శనికుడు..
- టెన్త్ ఫలితాల్లో నయా రికార్డు!
- ఎంఈఓగా మండల విద్యా వి కాసానికి అహర్నిశల కృషి,లయన్స్ జిల్లా 320 ఎఫ్ గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం.

కేసముద్రం సెప్టెంబర్06,ప్రజావాణి.ఒక మంచి ఉపాధ్యాయుడు తరగతి గది భవిష్యత్తును మారిస్తే.. ఒక దార్శనికత కలిగిన ప్రధానోపాధ్యాయుడు వందలాది కుటుంబాల తలరాతను మారుస్తాడు. ప్రభుత్వ పాఠశాల అంటే కేవలం చదువు మాత్రమే కాదు, కార్పొరేట్ సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యను, అద్భుతమైన వసతులను అందించవచ్చని నిరూపించిన అక్షర శిల్పి కాలేరు యాదగిరి.మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం పెనుగొండ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులుగా, ప్రస్తుత ఎంఈఓ గా ఆయన అందిస్తున్న సేవలు విద్యా రంగానికే ఆదర్శప్రాయం.ఆయన విద్యా తపస్సుకు, సేవా నిరతికి దక్కిన సముచిత గౌరవంగా.. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఎఫ్ ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి గాను "ఉత్తమ ఉపాధ్యాయుడిగా" ఎంపికై సన్మానం అందుకోవడం ఉమ్మడి వరంగల్ జిల్లాకే గర్వకారణంగా నిలిచింది.

స్కూల్ డెవలప్‌మెంట్‌లో నయా చరిత్ర.. కార్పొరేట్‌కు దీటుగా పెనుగొండ బడి.!

కాలేరు యాదగిరి పెనుగొండ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పాఠశాల రూపురేఖలను పూర్తిగా మార్చివేశారు. దాతల సహకారంతో, గ్రామ కమిటీలను సమన్వయం చేసుకుంటూ పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. సుందరమైన తరగతి గదులు, స్వచ్ఛమైన తాగునీరు, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలను ఒక దేవాలయంగా తీర్చిదిద్దారు. ఆయన చూపిన చొరవతో పెనుగొండ బడి నేడు జిల్లాలోనే ఒక మోడల్ స్కూల్‌గా నిలిచింది.

టెన్త్ ఫలితాల్లో సరికొత్త రికార్డు.. అధికారుల ప్రశంసలు.!

యాదగిరి పర్యవేక్షణలో పెనుగొండ పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో విప్లవాత్మక మార్పులు సాధించింది.వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ద్వారా పదో తరగతి బోర్డు పరీక్షల్లో ఉత్తమ ఉత్తీర్ణత శాతాన్ని సాధించి రికార్డు సృష్టించారు. అటు హెచ్ఎంగా స్కూల్ ప్రగతిని నడిపిస్తూనే, ఇటు కేసముద్రం మండల విద్యాశాఖ అధికారిగా మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడానికి ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఉన్నతాధికారుల మనసు గెలుచుకున్నాయి.

జనగామ వేదికగా ఘన సన్మానం.. లయన్స్ గవర్నర్ హర్షం!

జనగామలో ఉమ్మడి వరంగల్ జిల్లాల లయన్స్ క్లబ్ ప్రతినిధుల సమక్షంలో జరిగిన అట్టహాసమైన సన్మాన మహోత్సవంలో కాలేరు యాదగిరిని లయన్స్ జిల్లా 320 ఎఫ్ గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. యాదగిరి లాంటి నిరంతర శ్రామికులు, సేవాతత్పరత కలిగిన ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థకు లభించడం అదృష్టమని కొనియాడారు.కేసముద్రం లయన్స్ క్లబ్ మరియు స్థానిక లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి, ప్రతిష్టాత్మకమైన జ్ఞాపికను (మెమెంటో) అందజేసి అభినందనల వర్షం కురిపించారు.

తన నిరంతర కృషితో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని కైవసం చేసుకున్న ఎంఈఓ కాలేరు యాదగిరికి కేసముద్రం మండల విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయ లోకం, పెనుగొండ గ్రామ ప్రజలు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ పురస్కారం ఆయన సేవలకు లభించిన నిజమైన గుర్తింపు అని తెలిపారు.

జాతీయ స్థాయిలో రాయికల్ సత్తా-ప్రగతి హై స్కూల్ కు బెస్ట్ మేనేజ్మెంట్ అవార్డు

- బెస్ట్ స్కూల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్-2026 అవార్డు కైవసం

రాయికల్, సెప్టెంబర్ 06:(ప్రజావాణి) రాయికల్ పట్టణంలోని ప్రగతి హైస్కూల్ జాతీయ స్థాయిలో సత్తా చాటింది. నేషనల్ స్కూల్ అవార్డ్స్-2026లో "బెస్ట్ స్కూల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్-2026" విభాగంలో ప్రతిష్టాత్మక జాతీయ అవార్డును పాఠశాల యాజమాన్యం ఆదివారం అందుకుంది.న్యూఢిల్లీ ద్వారకలోని ఐటీసీ హోటల్ లో ఆదివారం నిర్వహించిన నేషనల్ స్కూల్ అవార్డ్స్-2026 పురస్కార ప్రదానోత్సవంలో ఈ అవార్డును ప్రగతి హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, యాజమాన్య ప్రతినిధులు గోపాల్ రెడ్డి, మల్లేష్ స్వీకరించారు.తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ విభాగంలో ప్రగతి హైస్కూల్ ఎంపికై జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు సమర్థవంతమైన పాఠశాల నిర్వహణ, క్రమశిక్షణ, ఆధునిక బోధనా విధానాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలకు ఈ జాతీయ గుర్తింపు లభించడం గర్వకారణమని పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ పేర్కొన్నారు. ఈ అవార్డు పాఠశాల భవిష్యత్ ప్రగతికి మరింత స్ఫూర్తినిస్తుందని తెలిపారు.రాయికల్ ప్రగతి విద్యాలయానికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల విద్యాభిమానులు, పూర్వ విద్యార్థులు, స్థానికులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల కేబినెట్ మంత్రి చిరాగ్ పాస్వాన్, ఎన్ఎస్ఏ ఫౌండర్ శిఖా, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ పార్లమెంటు లోక్ సభ డాక్టర్ ప్రభాకర్, డిప్యూటీ డైరెక్టర్ లోక్ సభ సెక్రటేరియట్ నిఖిల్ మిగ్లాని, డా. గౌరవ్ కపూర్, సుమిత్ వర్మ, సోమా సింగ్, అభిషేక్ కె. యాదవ్, నీనా భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

సౌదీ అరేబియాలో వలస కార్మికుడు మృతి

- గడ్డం మోహన్ మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించిన సాటా బృందం

రాయికల్, సెప్టెంబర్ 06 (ప్రజావాణి): బతుకుదెరువు కోసం తొమ్మిదేళ్ల క్రితం సౌదీ అరేబియాకు వెళ్లిన తెలుగు బిడ్డ చివరకు విగతజీవిగా స్వగ్రామానికి చేరిన ఘటన అందరినీ కలచివేసింది.రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామానికి చెందిన గడ్డం మోహన్ ఉపాధి కోసం సౌదీ అరేబియాలోని రియాద్‌లో పనిచేస్తున్నాడు. రోజువారీ పనికి వెళ్లిన సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. తోటి కార్మికులు ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి బ్రెయిన్ సర్జరీ అవసరమని నిర్ధారించి శస్త్రచికిత్స చేశారు.కుటుంబం పేదరికంలో ఉండటంతో, బాధిత కుటుంబం సాటా రియాద్ అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చను సంప్రదించింది. దీంతో సాటా సభ్యులు ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, సింగు నరేష్ కుమార్, ముదిగొండ శంకర్, నూరుద్దీన్, లోకేష్ తదితరులు మోహన్ కుటుంబానికి అండగా నిలిచి వైద్య సహాయం అందించారు.అయితే పరిస్థితి విషమించి ఆగస్టు 23న మోహన్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సాటా బృందం భారత రాయబార కార్యాలయం డెత్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమన్వయం చేసి అన్ని లాంఛనాలు పూర్తి చేసి మృతదేహాన్ని స్వగ్రామానికి పంపించింది.తెలంగాణ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి స్వగ్రామం వరకు ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సాటా అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చ మాట్లాడుతూ సహకరించిన భారత రాయబార కార్యాలయ అధికారులకు, తెలంగాణ ప్రభుత్వానికి, సాటా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సౌదీలో ఏ తెలుగు, భారతీయ వ్యక్తి కష్టాల్లో ఉన్నా ధైర్యంగా సాటాను సంప్రదించవచ్చని, అండగా ఉంటామని తెలిపారు.

చేయూత కొత్త పెన్షన్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం...

- ఈనెల 25 లోపు వెరిఫికేషన్లు పూర్తి చేయాలి.
- నూతన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించాలి.
- మున్సిపాలిటీల్లోనూ అధికారులకు బాధ్యతలు.
- మొబైల్ యాప్ వివరాల నమోదు-కలెక్టర్ ఆమోదంతో తుది జాబితా.

సెప్టెంబర్ 06 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి

చేయూత పథకం కింద కొత్త పెన్షన్ల మంజూరుకు తెలంగాణ ప్రభుత్వం ప్రక్రియను ప్రారంభించింది. మీ కొత్తగా వచ్చిన దర ఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి-అర్హులైన లబ్ది దారులను గుర్తించేందుకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ నెల 25లోపు వెరిఫికేషన్ 1 పూర్తి చేసి , అర్హులైన వారి జాబితాను జిల్లా కలెక్టర్లకు పంపించాలని ఆదే శించింది. చేయూత పథకం కింద కొత్త పెన్షన్ల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రక్రియను ప్రారంభించింది. కొత్తగా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్దిదారులను గుర్తించేందుకు ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసింది.

ఈ నెల 25 లోపు వెరిఫికేషన్ లు పూర్తి చేయాలి...

ఈనెల 25లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. " కొత్త పెన్షన్ల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలనను ఈ " వెరిఫికేషన్ అనంతరం అర్హులైన లబ్దిదారుల జాబితాను సంబంధిత జిల్లా కలెక్టర్లకు పంపించాల్సి ఉంటుంది.

పారదర్శకంగా పరిశీలన...

అర్హత ఉన్న ప్రతి దర ఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదే శించింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక అధికారుల నియామకం గ్రామీణ ప్రాంతాల్లో దరఖాస్తుదారుల వివరాలను పరి శీలించేందుకు ఎంపిడిఓలు , ఎంపిఓలు, ఇతర మండల స్థాయి అధికారులు , సూపరింటెండెంట్ స్థాయి అధికారులు , అంతకంటే పై స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించ నున్నారు.

మున్సిపాలిటీల్లోనూ అధికారులకు బాధ్యతలు...

పట్టణ ప్రాంతాల్లో సూపరింటెండెంట్లు , రెవెన్యూ ఇన్స్పెక్టర్లు , ప్లానింగ్ అధికారులు, సీనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారులు , అంతకంటే పై స్థాయి అధికారులను వెరిఫికేషన్ కోసం నియ మించనున్నారు.

మొబైల్ యాప్ వివరాల నమోదు...

క్షేత్రస్థాయిలో నిర్వహించే వెరిఫికేషన్ వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయాలని ప్రభుత్వం సూచించింది. పరిశీలనలో గుర్తించిన వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉంటుంది.

కలెక్టర్ ఆమోదంతో తుది జాబితా...

వెరిఫికేషన్ పూర్తైన తర్వాత అర్హులైన లబ్ది దారుల తుది జాబితాను సిద్ధం చేస్తారు. ఈ జాబితాకు జిల్లా కలెక్టర్ ఆమోదం ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తర్వాతే పెన్షన్ల మంజూరు. కలెక్టర్ ఆమోదం పొందిన అనంతరం అర్హులైన వారికి కొత్త చేయూత పెన్షన్ల మంజూరు ఉత్తర్వులు జారీ చేయ నున్నారు. దీంతో కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన పెన్షన్ అందే ప్రక్రియ ముందుకు సాగనుంది.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

- హామీల అమలకు డిమాండ్ చేస్తూ నా బిఆర్ఎస్ పోరు బాట
- మడిపల్లి బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం
- ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ మాజీ సర్పంచ్ మూగల పరశురాములు ఉప సర్పంచ్ పోషినిసత్యనారాయణ వార్డు సభ్యులు

జమ్మికుంట సెప్టెంబర్ 6 ప్రజావాణికరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలో మడిపల్లి గ్రామంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రవేశపెట్టిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన ప్రతి ఒక్కరికి కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పొలిమేర నుండి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలి వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారుతెలంగాణ ప్రజానీకాన్ని సకల రంగాలలో నిర్వీర్యం చేస్తూ దేశంలోనే మొదటి స్థానంలో సుభిక్షంగా ఉన్న రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిరసిస్తూ మడిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన తెలియజేయడం జరిగిందిఈ సందర్భంగా ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో 420 హామీలతోతెలంగాణ ప్రజానీకాన్ని నయవంచనకు గురి చేసిందని ఇది ప్రజా ప్రభుత్వం కాదని ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా తెలిపారువృద్ధాప్య పెన్షన్లు పెంచుతామనినిరుద్యోగ భృతి విద్యార్థినీలకు స్కూటీలు అందజేస్తామని విద్య భరోసా కింద ఐదు లక్షల రుణం విద్యార్థులకు అందజేస్తామనిరెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి తెలంగాణ యువతను విద్యార్థులను మోసం చేయడం దుర్మార్గమైనాదని విమర్శించారుకళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లాంటి పథకాలకు తులం బంగారం అదనంగా ఇస్తామని మహిళలకు నెలకు 2500 అందిస్తామని మోసపూరిత

ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన కూడా ఆరు గ్యారెంటీల అమలు నోచుకోకపోవడం సిగ్గుచేటని ఈ సందర్భంగా పేర్కొన్నారురానున్న రోజుల్లో ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠ చెబుతారు అని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ వార్డు సభ్యులు బోనగాని సురేష్ గంగారం సాయిరాం ఎండి రహిమాన్ పసరగొండ శ్రీనివాస్ కస్తూరి రాములు మాజీ సర్పంచ్ మూగల పరశురాములు మాజీ ఉపసర్పంచ్ పోసిని సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ ఓల్లాల చిరంజీవి గంగారపు మమత ప్రదీప్ మేక మల్ల హారిక బాంబే సురేష్ అప్పాల శ్రీధర్ అంబాల సాయి మాట్ల రాకేష్ గ్రామస్తులు అధిక సంఖ్యలోతదితరులు పాల్గొన్నారు

పొలానికి వెళ్లేదెలా?

- బురద బాటలో దిగబడుతున్న ట్రాక్టర్లు..
- మేము వ్యవసాయం ఎలా చేసుకోవాలి?
- పంట సాగు పనులు ఆలస్యము
- సూరయ్యపల్లి రైతుల ఆవేదన!

మన ప్రజావాణి. మంథని ప్రతినిధి మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో వ్యవసాయం చేసే రైతులకు పొలానికి వెళ్లే రహదారి తీవ్ర నరకాన్ని చూపిస్తోంది. వానకాలం సాగు పనులు ముమ్మరమైన వేళ, చేన్లకు వెళ్లే బాటలు అధ్వానంగా తయారవ్వడంతో పంట పొలాలకు వెళ్లలేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ?ఇటీవల కురిసిన వర్షాలకు పొలం బాటలన్నీ తీవ్రంగా బురదమయంగా మారాయి. ఎంతలా అంటే.. వ్యవసాయ పనుల కోసం పొలాల్లోకి వెళ్లాల్సిన ట్రాక్టర్లు మధ్యలోనే బురదలో కూరుకుపోతున్నాయి. ట్రాక్టర్లు కూడా రాకపోవడంతో విత్తనాలు, ఎరువులు, సాగు సామాగ్రినంతా చేన్లకు చేర్చడం రైతులకు గగనతలమవుతోంది. దిగబడిన ట్రాక్టర్లను బయటకు తీయడానికే గంటల కొద్దీ సమయం పడుతోందని, దీనివల్ల వేలకు వేలు అదనపు ఖర్చులతో పాటు విలువైన సమయం వృథా అవుతోందని రైతులు వాపోతున్నారు.

?"మా పొలాలకు వెళ్లేందుకు కనీస రహదారి సదుపాయం లేక నరకం చూస్తున్నాం. ట్రాక్టర్లు కూడా రాలేని ఈ బురద బాటలో మేము వ్యవసాయం ఎలా చేసుకోవాలి?" అని సూరయ్యపల్లి రైతులు ప్రశ్నిస్తున్నారు. సరైన బాట లేక పంట సాగు పనులు ఆలస్యమవుతున్నాయని, తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సూరయ్యపల్లి గ్రామ పొలం బాటలకు రోడ్డు నిర్మాణం చేపట్టి తమను ఆదుకోవాలని గ్రామానికి చెందిన రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

టీపీసీసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశం

భిక్కనూర్, సెప్టెంబర్ 6 (ప్రజావాణి):గాంధీభవన్‌లో ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ముఖ్య ప్రతినిధులు హాజరై పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర చైర్మన్ కొవ్వంపల్లి సత్యనారాయణతో భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర కార్యదర్శి పోటీగిని శంకర్ సమావేశమయ్యారు. పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేయడం, ప్రజా సమస్యలపై మరింత చురుగ్గా పనిచేయడం వంటి అంశాలపై వారు చర్చించినట్లు తెలిపారు.రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశం సందర్భంగా పార్టీ నాయకుల మధ్య జరిగిన ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు విస్తరించి, ప్రజలకు మరింత చేరువయ్యేలా కృషి చేయాలని నాయకులు సూచించారు.

యంగ్ ఇండియా స్కూల్ పనులు వేగవంతం చేయాలి

- ఒకే క్యాంపస్‌లో ప్రపంచస్థాయి విద్య.. యంగ్ ఇండియా స్కూల్‌కు శరవేగంగా పనులు
- నాణ్యతలో రాజీ వద్దు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

చిలుకూరు, సెప్టెంబర్ 6 (ప్రజావాణి): సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం సీతారాంపురం సమీపంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని, నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలకు ఎలాంటి రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు.పేద, మధ్యతరగతి కుటుంబాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉచిత నాణ్యమైన విద్యను ఒకే క్యాంపస్‌లో అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తోందని మంత్రి తెలిపారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ స్థాయి వసతులతో పాఠశాలలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం.. బాకీ కార్డులతో బీఆర్ఎస్ నిరసన.

కొండాపూర్, సెప్టెంబర్ 06 (ప్రజావాణి):కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తొగరుపల్లి గ్రామంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు లి"కాంగ్రెస్ బాకీ కార్డు"లిలను ప్రతి కుటుంబానికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రవి మాట్లాడుతూ.. రైతు భరోసా, రుణమాఫీ, వరి పంటకు రూ.500 బోనస్, రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఉపాధి హామీ, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేలు, మహిళలకు నెలకు రూ.2,500, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ కింద తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు బీమా, పారిశుద్ధ్య కార్యక్రమాలు, కేసీఆర్ కిట్ తదితర హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేసేందుకు ప్రతి కుటుంబానికి బాకీ కార్డు పంపిణీ చేస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి, మాజీ ఎంపీటీసీలు సంతోష్ రెడ్డి, రాజు, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుచ్చయ్య, మాజీ వార్డు మెంబర్ టెంటు బాలు,నరేందర్ రెడ్డి, రాములు, మాణిక్యం, రామ్‌చందర్, గంగయ్య, ఉదయ్, జక్కయ్య తదితర పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్.బి.వి.ఆర్.ఆర్. మోడల్ పాఠశాలలో మెగా వైద్య శిబిరం

మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :కొత్తకోట మండల పరిధిలోని రాజా బహద్దూర్ వెంకట రామా రెడ్డి మోడల్ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆదివారం రోజు మెగా వైద్య శిబిరాన్ని ఘనంగా వైద్య శిబిరాన్ని యస్.వి.యస్. మెడికల్ కాలేజ్ హాస్పిటల్, మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో నిర్వహించారని ఆర్ బి వి ఆర్ ఆర్ సొసైటీ కన్వీనర్ టీ గిరిధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వైద్య విభాగాలకు చెందిన సుమారు 30 మంది వైద్య నిపుణులు తో జనరల్ మెడిసిన్, ఫిజిషియన్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, ఆప్తమాలజీ, ఈ.ఎన్.టి., పీడియాట్రిక్స్, పల్మనాలజీ, సైకియాట్రీ, డెర్మటాలజీ విభాగాలకు చెందిన వైద్యులుతో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.పాఠశాలలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న మొత్తం 650 మంది విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందించారు. వైద్య శిబిరంలో అవసరమైన విద్యార్థులకు యస్.వి.యస్. మెడికల్ కాలేజ్ హాస్పిటల్ తరపున ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపు నిర్వహించిన స్కూలు యాజమాన్యానికి ఉపాధ్యాయులకు ఎస్వీఎస్ మెడికల్ కాలేజీ యాజమాన్యానికి విద్యార్థులు తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజా బహద్దూర్ వెంకట రామా రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ తరపున వైస్ ప్రెసిడెంట్ ఉ కన్వినర్ శ్రీ టి. గిరిధర్ రెడ్డి, కోశాధికారి ప్రొఫెసర్ శ్రీ కె. చంద్రశేఖర్ రెడ్డి, మేనేజ్‌మెంట్ సభ్యులు శ్రీమతి ఎ. సుకన్య రెడ్డి, శ్రీమతి రూపా రెడ్డి, శ్రీమతి అనురాధ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ. హైమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ కె. బాజీ రెడ్డి, మేనేజర్ శ్రీ కె. సుధాకర్ రెడ్డితో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి భద్రత కల్పించాలి

- దళిత సంఘాల డిమాండ్



మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 6, ప్రజావాణి:కాటారం డివిజన్ దళిత సంఘాల ఆధ్వర్యంలో మాదేపూర్ మండలం అన్నారం గ్రామ సర్పంచ్ నేతృత్వంలో మాదేపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఆదివారం వినతిపత్రం అందజేశారు.అన్నారం గ్రామంలో నెలకొల్పిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని కొందరు దుండగులు తొలగించే లేదా ఎత్తుకెళ్లే ప్రయత్నాలు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల విగ్రహానికి తక్షణమే పోలీసు భద్రత కల్పించాలని కోరారు.అదేవిధంగా, విగ్రహాన్ని తొలగించే కుట్ర చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదులో పాత్రధారులు బయటకు కనిపించినప్పటికీ, ఈ ఘటన వెనుక సూత్రధారులు దుద్దిల్ల కుటుంబ సభ్యులేనని పేర్కొన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ గారు వెంటనే స్పందించి అంబేడ్కర్ విగ్రహ రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు కోరారు.

రేగళ్ల గ్రామపంచాయతీలో పోడు భూముల పట్టాల అవకతవకలా?



లక్ష్మీదేవిపల్లి/మన ప్రజావాణి (06 సెప్టెంబర్ 26): లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఉమ్మడి రేగళ్ల గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 500 మంది రైతులకు పోడు భూముల సర్వే నిర్వహించారు. అనంతరం గ్రామ సభలో తీర్మానం కూడా ఆమోదించారు. అయితే ఎస్డిఎల్సిలో 98 మంది రైతుల దరఖాస్తులను రిజెక్ట్ అయినప్పటికీ, ఆ విషయాన్ని సంబంధిత రైతులకు ఎందుకు తెలియజేయలేదు?, రైతులకు సమాచారం ఇవ్వకపోవడం అధికారుల లోపమా?, లేదా మధ్యవర్తుల జోక్యమా?, 98 మంది రైతుల దరఖాస్తులు ఎందుకు రిజెక్ట్ అయ్యాయో అధికారులు ఎందుకు స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదు. అదే విషయంలో ఐటీడీఏ పీవో వద్దకు అనేక రోజులుగా తిరుగుతున్నా, సమస్యపై స్పష్టమైన సమాధానం లభించకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. రైతులకు రిజెక్ట్ చేసిన కారణాలను వెంటనే తెలియజేయాలి, 98 మంది రైతుల దరఖాస్తులను పునఃపరిశీలించాలి, పోడు భూముల పట్టాల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలి, రైతులకు న్యాయం జరిగే వరకు ప్రశ్నిద్దాం.. పోరాడుదాం.. అని లక్ష్మీదేవిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ మెంబర్ జె. హరిక్రిష్ణ తెలిపారు.

మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్న గాదరి కిషోర్ జాగ్రత్త

- తలకొప్పుల సైదులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాలగూడ

ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 06 మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్న గాదరి కిషోర్ జాగ్రత్త..... తలకొప్పుల సైదులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాలగూడ గత పది ఏళ్ల అధికారం అనుభవించి దోచుకొని దాచుకోవటానికి అలవాటు పడిన గాదర్ కిషోర్ అధికారం పోయేసరికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన మా శాసనసభ్యుల పైన నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నావ్, ఇలాంటి తింగర మాటలు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాలుక కోస్తారని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తెలంగాణ ప్రజలకు అనేకమైన హామీలు ఇచ్చి ఒక హామీ కూడా నెరవేర్చకుండా పదేళ్లు రాష్ట్రాన్ని అప్పులకుప్పా చేస్తే కెసిఆర్ కి భజన చేసుకుంటా వారి కాళ్ల దగ్గర పడుకున్నావు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి చేయకుండా ఉంటే అప్పుడు ఎందుకు మాట్లాడలేదు రా సన్యాసి కిషోర్ అని అన్నారు., కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి తో పాటు నలుగురు దళిత ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. కెసిఆర్ ప్రభుత్వంలో దళితులకు మంత్రి పదవి ఇవ్వకపోతే ఎందుకు అడగలేదు రా. గాదిద కిషోర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుంటే కళ్ళు కనిపించడం లేదని తెలిపారు.దళితులకు మూడు ఎకరాలు ఏమైందిరా అని అడిగారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని చెప్పి కేసీఆర్ ఒక్కడే ఫామ్ హౌస్ కట్టుకొని పడుకుంటే ఎందుకు మాట్లాడలేదు అని తెలిపారు.ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల తోటి గ్రామాలు కలకలలాడుతుంటే చూసి ఓర్వలేక నోటికొచ్చినట్టు ఈ కేటీఆర్,గాదరి కిషోర్, గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి హద్దుమీరి. మాట్లాడితే మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేతిలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి వస్తుందని,రాబోయే రోజుల్లో మీకు రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, బుచ్చి రెడ్డి , యువజన కాంగ్రెస్ నాయకులు దైద సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా మాళోత్ అశోక్, ప్రధాన కార్యదర్శిగా భూక్య రాము
- జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తా: ఎమ్మెల్యే కూనంనేని
- జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా: ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- ఐక్యంగా హక్కుల కోసం పోరాడాలి: కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్
- గిరిజన హక్కుల సాధన కోసం కృషి చేయాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా
- సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం: మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ లాల్‌సింగ్
- హాజరైన టీయూడబ్ల్యూజే ట్రేడ్ యూనియన్--143 రాష్ట్ర ట్రెజరర్ యోగినంద, టీటీడబ్ల్యూజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయక్

కొత్తగూడెం/మన ప్రజావాణి (06 సెప్టెంబర్ 26): తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని ఆదివారం రోజు జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీలోగల శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, వైరా శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్‌పాషా, కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ లాల్‌సింగ్, టీయూడబ్ల్యూజే ట్రేడ్ యూనియన్--143 రాష్ట్ర ట్రెజరర్ యోగినంద, టీటీడబ్ల్యూజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు బానోత్ వీరు నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా మాళోత్ అశోక్, ప్రధాన కార్యదర్శిగా భూక్య రాము, ట్రెజరర్‌గా బానోత్ రాందాస్, వైస్ ప్రెసిడెంట్‌గా బదావత్ దశరథ్, గౌరవ సలహాదారులుగా హాలావత్ రామారావు, కార్యదర్శులుగా అజ్మీరా సురేష్, బాదావత్ కోటేష్, ధరావత్ వెంకట్, బానోత్ రాము, కొర్రా శివరాం, సభ్యులుగా కృష్ణ, రంజిత్, నాగేశ్వరావు, సైదులు, రఘురాం, బి.సురేష్, బి.రాంచందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

-- జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తా: కూనంనేని

జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. తాను కూడా జర్నలిస్టుగా పనిచేశానని గుర్తుచేశారు. జర్నలిస్టుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని అన్నారు. జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు ప్రభుత్వంతో చర్చిస్తున్నట్లు చెప్పారు.

- జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా: ఎమ్మెల్యే రాందాస్ నాయక్

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ ప్రతినిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

-- ఐక్యంగా హక్కుల కోసం పోరాడాలి: మేయర్ మూడ్ గణేష్

హక్కుల సాధన కోసం జర్నలిస్టులందరూ ఐక్యంగా పోరాడాలని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. జర్నలిస్టులు క్లిష్ట పరిస్థితుల్లోనూ విధులు నిర్వర్తిస్తారని, వారికి వృత్తి నిబద్ధత ఎక్కువ అని కొనియాడారు. జర్నలిస్టులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు.

-- గిరిజన హక్కుల సాధన కోసం కృషి చేయాలి: ఎస్.కె. సాబీర్‌పాషా

గిరిజన జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వారికి రావాల్సిన హక్కుల సాధన కోసం గిరిజన జర్నలిస్టులు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్‌పాషా అన్నారు. అనేక వనరులున్నప్పటికీ సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని, గిరిజనులు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలతోపాటు అవసరమైతే వారి పోరాటాలకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని సాబీర్‌పాషా అన్నారు.

-- సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం: మార్కెట్ కమిటీ చైర్మన్ లాల్‌సింగ్

సమాజాన్ని అభివృద్ధి చేయడంలో జర్నలిస్టులది కీలక పాత్ర అని కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ లాల్‌సింగ్ అన్నారు. జర్నలిస్టుల వల్ల ఎన్నో ప్రజా సమస్యలు వెలుగులోకి వచ్చాయని, తద్వారానే వాటికి పరిష్కారం లభించిందన్నారు. మీడియా కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో ప్రస్తుతం జర్నలిస్టులకు గుర్తింపు కరువైందని అన్నారు.

-- హక్కుల సాధనకోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలి:

జర్నలిస్టులు తమ హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని టీయూడబ్ల్యూజే ట్రేడ్ యూనియన్--143 రాష్ట్ర ట్రెజరర్ యోగినంద, టీటీడబ్ల్యూజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయక్‌లు పిలుపునిచ్చారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. జర్నలిస్టులంటే కొందరు అధికారులు, రాజకీయ నాయకుల, వ్యాపారస్తులు చిన్నచూపు చూస్తున్నారని, వారికి కలంతోనే సమాధానం చెప్పాలని హితవుపలికారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం, ఇళ్ల స్థలాల సాధన, హెల్త్ కార్డుల జారీ, ప్రత్యేక సంక్షేమ నిధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

-- జర్నలిస్టులు సంక్షేమమే లక్ష్యం: ఐజేయూ జిల్లా అధ్యక్షులు బి. వెంకటరత్నం

జర్నలిస్టుల సంక్షేమమే ఐజేయూ ప్రధాన లక్ష్యమని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి. వెంకటరత్నం అన్నారు. జర్నలిస్టులు తలుచుకుంటే హీరోలను జీరో చేస్తారని, జీరోగా ఉన్న వారిని హీరోలను చేస్తారని అన్నారు. అలాంటి జర్నలిస్టులు నేడు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని, సోషల్ మీడియా వచ్చిన దగ్గరి నుంచి జర్నలిస్టులకు విలువ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు గౌరవానికి భంగం కలిగితే ఐక్య ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

-- ఐకమత్యమే జర్నలిస్టుల మహాబలం: టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్

ఐకమత్యమే జర్నలిస్టులకు మహాబలం అని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ అన్నారు. యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్నట్లు చెప్పారు. జర్నలిజం అనేది సమాజంలో నాల్గవ స్థంభం అని, ఆ స్థంభానికి నేడు బీటలువారే పరిస్థితులు వచ్చాయని, కొందరు సూడో జర్నలిస్టుల కారణంగా మిగతా వారికి చెడ్డపేరు వస్తుందని అన్నారు. జర్నలిస్టులు తమ ఉనికి కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడబ్ల్యూజేఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తేజావత్ వినోద్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మనోహర్, కొత్తగూడెం కార్పొరేషన్ 6వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ బి.ఎస్.రావు, టీజీటీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్, బంజారా సంఘాల జేఏసీ గౌరవాధ్యక్షుడు రమేష్ రాథోడ్, వైస్ చైర్మన్ ధరావత్ కాన్షీరామ్, రమేష్, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు జె.బి. బాలు, సేవా లాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధారావత్ సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్జున్ రావు, గుగులోత్ కృష్ణ, జర్నలిస్టులు బదావత్ శంకర్, ధారావత్ గణేష్ నాయక్, రమేష్, రాంబాబు, మధు, శ్రీను, రామారావు, మొక్కల బాలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై హెచ్ఆర్‌సీఐ పరిశీలన

- కొండల రాజేందర్ కుమార్ ఆధ్వర్యంలో డిపో సందర్శన
- ఉద్యోగుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్

పెద్దపల్లి సెప్టెంబర్ 6 ప్రజావాణి :హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జ్ కొండల రాజేందర్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్టీసీ డిపోను సందర్శించి డిపో మేనేజర్‌ను కలిసి సన్మానించారు. అనంతరం డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లతో సమావేశమై వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లు, కండక్టర్లు తమ విధుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులకు వివరించారు. ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించుకునే పరిస్థితులు కల్పించాలని, అదనపు పనిభారం తగ్గించాలని కోరారు. పదవీ విరమణకు ముందు కనీసం పది రోజుల పాటు డ్రైవర్లకు ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని డ్రైవింగ్‌కు బదులుగా కూర్చొని నిర్వహించగలిగే తేలికపాటి విధులు కేటాయించాలని ఉద్యోగులు కోరారు. పదవీ విరమణ చేయాల్సిన లక్ష్మణ్ అనే డ్రైవర్‌ను పదవీ విరమణకు కేవలం కొద్ది రోజుల ముందు కూడా విధులకు పంపించారని వారు తెలిపారు.ఇప్పటికే గుండె సంబంధిత సమస్యతో స్టెంట్ అమర్చిన లక్ష్మణ్‌ను విధులకు పంపించడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారని, బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్న సమయంలో పరిస్థితిని గమనించి బస్సును పక్కకు నిలిపి ప్రాణాపాయం తప్పించారని ఉద్యోగులు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా కోరింది. అదేవిధంగా వ్యక్తిగత కక్షలు, వేధింపుల కారణంగా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని కొండల రాజేందర్ కుమార్ తెలిపారుఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఏ విధమైన అన్యాయం జరిగినా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా అండగా ఉంటుంది. ఉద్యోగుల హక్కులు, ఆరోగ్యం,భద్రత పరిరక్షణ కోసం చట్టపరంగా పోరాడుతాం.ఉద్యోగులు ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా మా దృష్టికి తీసుకురావాలి" అని కొండల రాజేందర్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఆరిఫ్ అలీ, అంబాల నరేశ్, తాండ్ర శ్రీనివాస్, సాగర్, ప్రశాంత్,సైమన్, లింగమూర్తి,మహేందర్‌తదితర నాయకులు పాల్గొన్నారు. జగిత్యాల ఆర్టీసీ డిపోకు చెందిన పలువురు డ్రైవర్లు, కండక్టర్లు కూడా పాల్గొని తమ సమస్యలను వివరించారు.

గోదావరి పుష్కరాల భక్తుల కోసం డార్మెంటరీ నిర్మాణం

- భద్రాచలంలో రూ 1.50 కోట్ల వ్యయంతో డార్మెంటరీ నిర్మాణాలకు భూమి పూజ : భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు
- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలి : భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాచలం/మన ప్రజావాణి (06 సెప్టెంబర్ 26): వచ్చే ఏడాది 2027 జూన్ – జులై నెలలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం డార్మెంటరీ హాల్ నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నామని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు.గోదావరి పుష్కరాల కోసం భద్రాద్రి జిల్లాలోని దక్షిణ అయోధ్యగా పేరు ప్రఖ్యాతలు గడిచిన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంకు విచ్చేసి భక్తుల కొరకు ఈ డార్మెటరీ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా భద్రాచలంలోని అమ్మ సత్రం ప్రాంతం వద్ద దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ 1.50 కోట్ల వ్యయంతో "డార్మెంటరీ జి ప్లస్ వన్ భవన్ " నిర్మాణానికి ఆదివారంభూమి పూజ కార్యక్రమాలను నిర్వహించగా ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడారు. గోదావరి పరివాహక ప్రాంతాలలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భక్తులు హాజరవుతారని, ముఖ్యంగా భద్రాచలం పుణ్యక్షేత్రానికి దేశ నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారని తెలిపారు. భక్తులకు కనీస వసతులను కల్పించే ఉద్దేశం లో భాగంగా వారి వసతి కొరకు దేవాదాయ శాఖ తరపున ఈ డార్మెటరీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పది రోజులకు ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశం ఈ పుష్కర పనులపై నిర్వహిస్తామని అధికారులు ఇది గమనించి పనిచేయాలని తెలిపారు. ఘాట్ నిర్మాణాలను ఇరిగేషన్ శాఖ అధికారులు, త్రాగునీటి సరఫరాను ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖ అధికారులు, రోడ్డు పనులను ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిర్వహించి ఎప్పటి కప్పుడు పనులను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు .అనంతరం భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తుందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రారంభించిన ఘాట్ నిర్మాణాలతో పాటు డార్మెంటరీ నిర్మాణాలను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏడు జిల్లాలో గోదావరి పుష్కర పనులు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా భద్రాచలంలో జరుగుతున్న పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఈఓ దామోదర్, సర్పంచ్ పూనం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు రమణ, కారం దుర్గారావు, వాణి తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం వ్యవసాయ సహకార సంఘంలో అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

- గడువు ముగిసినా దక్కని డిపాజిట్ సొమ్ము
- సమాచార హక్కు చట్టం దరఖాస్తుకు కరువైన స్పందన

వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 06 (ప్రజావాణి):వెంకటాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో అధికారుల వైఖరి వల్ల స్థానిక రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. రైతులు తాము దాచుకున్న ఫిక్స్ డ్ డిపాజిట్ల గడువు ముగిసినప్పటికీ, సంబంధిత సొమ్మును తిరిగి చెల్లించకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారు. డిపాజిట్ బాండ్లు తమ వద్ద ఉన్నాయని, గడువు ముగిసినందున అసలు మరియు వడ్డీ లెక్కగట్టి ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అయితే పాత రికార్డులు దొరకడం లేదని, ఖాతా పుస్తకాలు ప్రస్తుతం అందుబాటులో లేవు అంటూ అధికారులు చెబుతున్నారని బాధితులు తెలిపారు. పంట పెట్టుబడులు, కుటుంబ అవసరాల కోసం దాచుకున్న సొమ్ము సమయానికి అందకపోవడంతో తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సహకార సంఘం కార్యకలాపాలు, డిపాజిట్ల నిర్వహణకు సంబంధించిన సమాచారం కోరుతూ నిబంధనల ప్రకారం సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద దరఖాస్తు చేసినప్పటికీ, నిర్దీత గడువు లోగా అధికారులు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. దీనితో కార్యాలయ నిర్వహణపై తమకు పలు సందేహాలు కలుగుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు.ఈ విషయమై జిల్లా సహకార శాఖాధికారి తక్షణమే జోక్యం చేసుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేసి, తమ డిపాజిట్ సొమ్మును ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

హామీల అమలుకు డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పోరు

- బీహెచ్ఈఎల్ నుంచి ఇస్నాపూర్ వరకు ఆటోల ర్యాలీ
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి ధ్వజం

పటాన్‌చెరు, సెప్టెంబర్ 6 (ప్రజావాణి): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో శనివారం నిరసన కార్యక్రమాలు ఉధృతంగా నిర్వహించారు. పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్‌రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి ఇస్నాపూర్ చౌరస్తా వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు తాగునీరు, వీధి దీపాలు, మెరుగైన శాంతిభద్రతలు, బస్తీ దవాఖానాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కనీస అవసరాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నాయకులు విమర్శించారు.అనంతరం ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో నిరసన సభ నిర్వహించారు. ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, విద్యార్థులకు స్కూటీలు, దివ్యాంగులకు పెన్షన్లు అందిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. మహిళలు, విద్యార్థులు, దివ్యాంగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, దివ్యాంగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విలేకరితో దురుసు ప్రవర్తనపై ఉన్నతాధికారులు విచారణ జరపాలి -- టి జె డబ్ల్యూ ఏ జాతీయ జనరల్ సెక్రటరీ శెట్టి వెంకటేష్

జోగిపేట, సెప్టెంబర్ 06 మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి జిల్లా ప్రతినిధి చిలిప్‌చెడ్ మండల పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ రాములు ఓ విలేకరితో దురుసుగా, అసభ్యకరమైన భాషలో మాట్లాడినట్లు వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ జనరల్ సెక్రటరీ శెట్టి వెంకటేష్ డిమాండ్ చేశారు. విలేకరి తెలిపిన వివరాల ప్రకారం పని నిమిత్తం జోగిపేట నుంచి హత్నూర వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా తాను హెల్మెట్ ధరించి ఉన్నప్పటికీ వెనుక నుంచి వచ్చిన పోలీసు సిబ్బంది తన వాహనానికి సంబంధించిన ఫొటో తీసినట్లు, దీనిపై ఫొటో ఎందుకు తీశారని ప్రశ్నించిన సందర్భంలో అక్కడే ఉన్న ఏఎస్ఐ రాములు తనతో దురుసుగా మాట్లాడి అసభ్యకరమైన పదజాలం ఉపయోగించారని ఆరోపించారు. అంతేకాకుండా తాను విలేకరినని చెప్పినప్పటికీ "విలేకరి అయితే ఏంటి?" అంటూ ప్రశ్నిస్తూ అవమానకరంగా మాట్లాడినట్లు బాధిత విలేకరి పేర్కొన్నారని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన స్పందన లభించలేదని విలేకరి వెల్లడించిన నేపథ్యంలో, ఆరోపణలు నిజమా కాదా అన్నది అధికారిక విచారణ ద్వారా తేల్చాల్సిన అవసరం ఉందని శెట్టి వెంకటేష్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు మరియు ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య వారధిగా పనిచేసే పాత్రికేయులు విధి నిర్వహణలో భాగంగా ప్రశ్నలు అడగడం సహజమని, అదే సమయంలో పోలీసులు కూడా తమ విధులను చట్టపరంగా, మర్యాదపూర్వకంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. హెల్మెట్ ధరించిన వాహనదారుడి ఫొటో ఎందుకు తీస్తున్నారనే విషయాన్ని ప్రశ్నించినందుకు ఒక విలేకరితో అసభ్యకరంగా మాట్లాడినట్లు ఆరోపణలు రావడం ఆందోళనకరమని, అయితే ఏ ఒక్కరినీ ముందుగానే దోషిగా నిర్ధారించకుండా సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు సీసీ కెమెరా దృశ్యాలు, అందుబాటులో ఉన్న ఆధారాలు, సంబంధిత సిబ్బంది మరియు విలేకరి వాంగ్మూలాలను పరిశీలించి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఆయన కోరారు. పాత్రికేయుల గౌరవం, విధి నిర్వహణకు సంబంధించిన హక్కులు కాపాడటంతో పాటు పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొనే పరిస్థితులను కూడా సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని శెట్టి వెంకటేష్ సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ ఉన్నతాధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, పాత్రికేయ సంఘాలతో సమన్వయంతో సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించే విధానం కొనసాగించాలని ఆయన కోరారు.

ప్రజా పాలనా కాదు ఇది ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం

- సిరిసేడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం
- రేణికుంట్ల శ్యామల కుమార్ సర్పంచ్

జమ్మికుంట సెప్టెంబర్ 6 (ప్రజావాణి) కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలో సిరిసేడు గ్రామంలోతెలంగాణ ప్రజానీకాన్ని సకల రంగాలలో నిర్వీర్యం చేస్తూ దేశంలోనే మొదటి స్థానంలో సుభిక్షంగా ఉన్న రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిరసిస్తూ సిరిసేడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన తెలియజేయడం జరిగిందిఈ సందర్భంగా సర్పంచ్ రేణికుంట్ల శ్యామల కుమార్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో 420 హామీలతోతెలంగాణ ప్రజానీకాన్ని నయవంచనకు గురి చేసిందని ఇది ప్రజా ప్రభుత్వం కాదని ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా తెలిపారుపెంచుతామనినిరుద్యోగ భృతి విద్యార్థినీలకు స్కూటీలు అందజేస్తామని విద్య భరోసా కింద ఐదు లక్షల రుణం విద్యార్థులకు అందజేస్తామనిరెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి తెలంగాణ యువతను విద్యార్థులను మోసం చేయడం దుర్మార్గమైనాదని విమర్శించారుకళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లాంటి పథకాలకు తులం బంగారం అదనంగా ఇస్తామని మహిళలకు నెలకు 2500 అందిస్తామని మోసపూరిత ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన కూడా ఆరు గ్యారెంటీల అమలు సోచుకోకపోవడం సిగ్గుచేటని ఈ సందర్భంగా పేర్కొన్నారురానున్న రోజుల్లో ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠ చెబుతారు అని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో జేకే చిన్నరాయుడుముస్తఫా దామోదర్ చిరంజీవితారక్ మురళి అనిల్ శేఖర్ జితేందర్ సంపత్ పరుశరామ్ ప్రమోద్ రాజు చంద్రమౌళి అరవింద్ శివ జానీరాకేష్ సధి తదితరులు పాల్గొన్నారు

పేదలకు ఇండ్లు ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..

- సర్పంచి పులి వెంకన్న

ప్రజావాణి,నెల్లికుదురు: పేదలకు ఇండ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ పథకంలో రూ.5 లక్షలు మంజూరు చేస్తూ కట్టుకునేలా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని సర్పంచి పులి వెంకన్న అన్నారు. మండల కేంద్రం నెల్లికుదురు లో ఆదివారం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు గృహప్రవేశంలో సర్పంచ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంబంధిత దంపతులకు సర్పంచి సూతన వస్త్రాలను బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెల్లికుదురు పట్టణంలో ప్రతి పేదవాడు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.స్థానిక ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ సహకారంతో నెల్లికుదురు పట్టణ కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రతి ఒక్కరికి పక్కా గృహం నిర్మించుకునేలా విడుతలవారీగా మంజూరు ఇప్పించేలా కృషి చేస్తానని అన్నారు దళితులు గిరిజనులు వృద్ధులు వికలాంగులు గుడిసెవాసులు పారిశుద్ధ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇండ్ల మంజూరి కి పాటు పడతామన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్, మద్ది కృష్ణమూర్తి, సలుగు వీరేష్,పులి సాంబయ్య, ఆకుల రాములు, సోమయ్య,రమేష్,రాజు,రాము తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల కల సాకారం..

- మారెళ్ళపాడు లిఫ్టులో గోదావరి పరవళ్లు..
- 16 వేల ఎకరాలకు సాగునీరు..
- మంత్రి తుమ్మల కృషికి ఫలితం..
- విజయవంతమైన ట్రయల్ రన్..
- రైతన్నల్లో హర్షాతిరేకాలు
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యక్ష పర్యవేక్షణతో గడువులోగా పూర్తి..

భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (06 సెప్టెంబర్ 26): మణుగూరు, అశ్వాపురం మండలాల రైతుల కళ్లలో దశాబ్దాలుగా మెరుస్తున్న ఆశ నేడు సాకారమైంది. వానలు సరిగా కురవక, భూగర్భ జలాలు అడుగంటి బీడుగా మారిన భూములకు గోదావరి తల్లి నీరు అందించాలన్న రైతన్నల చిరకాల వాంఛ మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రూపంలో నెరవేరింది. ఈ పథకం ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి కావడంతో మణుగూరు, అశ్వాపురం మండలాల పరిధిలోని 16 వేల ఎకరాలకుపైగా ఆయకట్టుకు ఇక సాగునీటికి కొదవ ఉండదన్న భరోసా లభించింది.

మంత్రి తుమ్మల కృషి ఫలించింది

సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నాటి నుంచే ఈ ప్రాంత రైతుల గోడు తెలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తుమ్మలచెరువుతో పాటు, అశ్వాపురం మండలాన్ని సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో మారెళ్ళపాడు ప్రాజెక్టు ప్రతిపాదనలకు ప్రాణం పోశారు. మొదటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్నప్పుడే అంచనాలు రూపొందించి, రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రతిపాదనలకు మంజూరు తెప్పించారు. అప్పటి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు శంకుస్థాపన చేసినా, ప్రభుత్వం మారడంతో ప్రాజెక్టు మూలనపడుతుందేమోనని రైతులు ఆందోళన చెందారు. అయితే రైతు పక్షపాతిగా పేరున్న తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రి కావడంతో పరిస్థితి మారింది. ఒకటికి పదిసార్లు ప్రాజెక్టును సందర్శించి, అధికారులను పరుగులు పెట్టించి పనులు పూర్తి చేయించారు.

ఎమ్మెల్యే నిరంతర పర్యవేక్షణ

పనులు గడువులోగా పూర్తయ్యేలా చూడాలంటూ మంత్రి తుమ్మల స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు బాధ్యత అప్పగించారు. ఆగస్టు నెలాఖరుకల్లా తుమ్మలచెరువుకు నీళ్లు అందించి తీరాలన్న మంత్రి ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దాదాపు 20 రోజులపాటు రేయింబవళ్లు ప్రాజెక్టు వద్దే మకాం వేసి పనులను స్వయంగా పర్యవేక్షించారు. ఫలితంగా నిర్దీత గడువులోగానే ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయింది.

రైతుల్లో ఆనందోత్సాహాలు

దశాబ్దాల కల నెరవేరడంతో తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన పనులను సైతం యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ఇంకా సాగునీరు అందని ఆయకట్టు రైతులను ఆదుకోవాలని రైతుల తరఫున పినపాక నియోజకవర్గ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, తుమ్మల వీరాభిమాని కోలేటి భవానీశంకర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు.

ప్రాజెక్టు ముఖచిత్రం..

మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మణుగూరు, అశ్వాపురం మండలాల్లోని సుమారు 16,180 ఎకరాలకు సాగునీరు అందనుంది. రూ.113.17 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పథకంలో మెయిన్ కెనాల్ పొడవు 9.850 కి.మీ. ఉండగా, తొలిదశలో 7 వేల ఎకరాలకు నీరందించే ఏర్పాట్లు చేశారు. సీతారామ మెయిన్ కెనాల్ నుంచి ఎత్తిపోతల ద్వారా ఈ నీటిని అందిస్తారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతర పర్యవేక్షణతో ప్రాజెక్టు తుది రూపు సంతరించుకుంది.

వెయ్యి రోజుల విఫల పాలనపై నీరుకుళ్లలో బీఆర్ఎస్ సమరభేరి

- పల్లెల విధ్వంసం.. పడకేసిన పారిశుద్ధ్యంపై నిరసనగా నీరుకుళ్ల సంతలో 'బాకీ కార్డుల' పంపిణీ

ఆత్మకూరు ప్రజావాణి ప్రతినిధి సుమన్ నీరుకుళ్ల, సెప్టెంబర్ 6: కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ చేపట్టిన 'సమరభేరి' కార్యక్రమంలో భాగంగా శనివారం నీరుకుళ్ల గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ బాకీ కార్డులను పంపిణీ చేశారు.పల్లెల అభివృద్ధి కుంటుపడటం, పారిశుద్ధ్య వ్యవస్థ పడకేయడంపై గ్రామస్తులకు వివరిస్తూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరుపై బాకీ కార్డుల ద్వారా అవగాహన కల్పించారు. గ్రామంలోని పలు వీధుల్లో పర్యటిస్తూ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తడక నీరజ, మాజీ సర్పంచ్ ఆర్వం బలరాం, వార్డు సభ్యుడు ఆర్వం మధుకర్, వంగేటి వేణు, అంకిత సదానందం, దండి కుమార్, వడ్డేపల్లి రాజు, జాను తరుణ్, ప్రభాకర్, వంగేటి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా బడుగుల సైదులు

కోదాడ సెప్టెంబర్ 6,ప్రజావాణి :హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ భవన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణానికి చెందిన బడుగుల సైదులు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. కోదాడ పట్టణంలోని పి.ఎం.శ్రీ జెడ్పీహెచ్‌ఎస్ కోదాడ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయనకు విద్యారంగంలో చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు బడుగుల సైదులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. ప్రకృతితో పిల్లలకు అనుబంధం పెంచుతూ, చెట్లు, పచ్చదనం, ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యతను పాఠ్యాంశాలతో అనుసంధానం చేస్తూ బోధిస్తున్నారు.విద్యార్థులను ప్రకృతిని ప్రేమించేలా, పర్యావరణాన్ని కాపాడేలా ప్రోత్సహిస్తూ పలు కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ఆయన బోధనా విధానంలో ప్రత్యేకతగా నిలుస్తోంది. పుస్తక జ్ఞానంతో పాటు సమాజం, ప్రకృతి పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా విద్యార్థుల ను తీర్చిదిద్దేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న బడుగుల సైదులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కోదాడ పట్టణ ప్రజలు అభినందించారు.తనకు లభించిన ఈ పురస్కారంమరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణపై వారిలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తానని బడుగుల సైదులు తెలిపారు.

కష్టంలో కార్యకర్తకు కాంగ్రెస్ అండగా..

- సీనియర్ నాయకుడు వీరాస్వామి తల్లి బక్కమ్మకు సమ్మిగౌడ్ నివాళి

కేసముద్రం, సెప్టెంబర్ 6, ప్రజావాణి.కార్యకర్త కుటుంబంలో విషాదం నెలకొంటే పార్టీ అండగా నిలుస్తుందనే భరోసాను కేసముద్రం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మి గౌడ్ చాటారు. కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తిరుగుడు వీరాస్వామి తల్లి బక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.బక్కమ్మ మృతి విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ ఆదివారం ఉప్పరపల్లిలోని ఆమె నివాసానికి చేరుకున్నారు. పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
సంతోషంలోనే కాదు.. కష్టంలోనూ మీ వెంటే.!

ఈ సందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్తకు అండగా ఉంటుందని అన్నారు. సంతోషంలో మాత్రమే కాదు.. బాధలోనూ భుజం తట్టి పక్కన నిలబడటమే పార్టీ కుటుంబ బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరికైనా కష్టం ఎదురైతే సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు.కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా ఉంటూ ఒకరి కష్టాల్లో మరొకరు తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు దయాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కంచ రాజు, పలస పద్మా వెంకన్న, తండా సంపత్, యువత అధ్యక్షుడు తండా శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరిగే విజేందర్, పబ్బతి సారంగం, అడప రమేష్, ఏటురోజు పరిపూర్ణచారి, పబ్బతి శ్రీనివాస్, పలస నాగేష్, బట్టు మురళి, కంకల కొమురయ్య, ఆవుల బాబు, కంచ భద్రయ్య తదితరులు ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు ఏడాదికి 12 వేలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసింది

- బి ఆర్ ఎస్ ఎం ఎల్ ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి

మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 6 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి (ప్రజావాణి) ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులైనా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని నిరసిస్తూ మల్కాజ్‌గిరిలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఎంబీసి కార్పొరేషన్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలోని వాజ్‌పాయ్ నగర్ రైల్వే గేట్ నుంచి ఓల్డ్ నేరేడ్‌మెట్, వినాయక్ నగర్ చౌరస్తా, సఫిల్‌గూడ, ఈస్ట్ ఆనంద్‌బాగ్, మల్కాజ్‌గిరి చౌరస్తా వరకు ఆటోల ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ వచ్చినప్పటికెళ్లి ఆటో డ్రైవర్ల బతుకులన్నీ ఆగమయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బీఆర్ఎస్ శ్రేణులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల వైఫల్య పాలనపై నిరసన

- ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి
- జమ్మికుంట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆటో నిరసన ర్యాలీ

జమ్మికుంట సెప్టెంబర్ 6 (ప్రజావాణి)కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల వైఫల్య పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రికల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాలతో జమ్మికుంట పట్టణంలో ఆటో కార్మికులకు మద్దతుగా నిరసన ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొని ఆటో కార్మికులకు సంఘీభావం తెలిపారుఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూఆటో కార్మికుల జీవన పరిస్థితులు రోజురోజుకూ దయనీయంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ సంపాదనతో కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో కార్మికులకు ఆదాయం తగ్గిపోవడంతో ఆటో కిస్తీలు ఇంటి అద్దెలు పిల్లల చదువుల ఖర్చులు వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడిందన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనలో ఆటో కార్మికులు పేదలు మధ్యతరగతి ప్రజల సమస్యలను

పట్టించుకోకుండా వైఫల్య పాలన సాగిస్తోందని విమర్శించారు. ఆటో కార్మికుల జీవన పరిస్థితులు రోజురోజుకూ దయనీయంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారురోజువారీ సంపాదనతో కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో కార్మికులకు ఆదాయం తగ్గిపోవడంతో ఆటో కిస్తీలు ఇంటి అద్దెలు పిల్లల చదువుల ఖర్చులు వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడిందన్నారుగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆటో కార్మికులకు అందిన సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.12,000 ఆర్థిక సహాయాన్ని వెంటనే అమలు చేయాలని ఆటో కార్మికులకు సబ్సిడీ రుణాలు అందించాలని ఆధునిక ఎలక్ట్రిక్ ఆటోలు అందించి వారి

కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు
పేద మధ్యతరగతి కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉండాలని చైర్మన్ సూచించారు. కేవలం ఇతర కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా కష్టపడి జీవిస్తున్న ఆటో కార్మికులు చిరు వ్యాపారులు కార్మిక వర్గాల సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారుఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ స్పష్టం చేశారుఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కాన్సిలర్లు పిఏ సిఎస్ వైర్మన్ పోనగంటి సంపత్,పొడేటి రామస్వామి పోల్నేని సత్యనారాణ రావు కే డి సి సివైస్ చైర్మన్ పింగళి రమేష్ బీఆర్ఎస్ నాయకులుఆటో యూనియన్ నాయకులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

జ్ఞానమే నా ఆయుధం నా తల్లిదండ్రులే నాకు ఆదర్శం

- చైతన్య భూమిలో పాడుగుల రోషిని స్వేరో

6 సెప్టెంబర్ 2026 (ప్రజావాణి) మునిపల్లి నరేష్ యాదవ్ ప్రతినిధి
దమ్మాయి గూడ డివిజన్, రాజీవ్ గృహ కల్ప కాలనీ లోని చైతన్య భూమి వద్ద మాల సంక్షేమ సంఘం పొలామూరి వినాయకరావు అధ్యక్ష తన 235o35 మరియు జ్ఞాన కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ సంఘం అధ్యక్షులు డాక్టర్ గోల్లూరి రాజు అధ్యక్షతన జరిగిన 32 వ పూలమాల కార్యక్రమలకు ముఖ్య అతిధిగా పాడుగుల రోషిని స్వేరో హాజరై ఆ మహనీయులకు పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అంబెడ్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్ (మాజీ కౌన్సిలర్), అంబెడ్కర్ సంఘం అధ్యక్షులు ప్రజ డాక్టర్ గోల్లూరి రాజు, పొలామూరి వినాయక రావు లు మాట్లాడుతూ పాడుగుల రోషిని నిరుపేద కుటుంబం నుంచి విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యశించడం మనకు ఎంతో గర్వాంగా ఉంది అన్నారు, ఎస్ సంపత్, నామడి రాజా, ప్రభాకర్ లు పూల మొక్కలను

బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం రోషిని మాట్లాడుతూ నేను ఈ రోజు నా జీవితంలో ఒక ముఖ్యమైన విజయాన్ని సాధించను. ఈ స్థాయికి రావడానికి నా తల్లిదండ్రులు చేసిన కష్టం, త్యాగం, ప్రోత్సాహం ఎంతో గొప్పవి. వారి అచంచలమైన సహకారం లేకుండా నా కలలను సాకారం చేసుకోవడం సాధ్యమయ్యేది కాదు.నా తల్లిదండ్రులు తమ సౌకర్యాలను తృజించి, నా చదువుకు ప్రాధాన్యత ఇచ్చారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నా భవిష్యత్తుపై నమ్మకం కోల్పోలేదు, వారి కష్టం, ప్రేమ, ఆశీర్వాదాలే నా విజయానికి పునాది, డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చూపిన జ్ఞాన మార్గం నాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది.గురుకుల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సాహసస్ఫూర్తి పెంపొందించేందుకు స్వేరో కార్యక్రమాన్ని ప్రోత్సహించారని అంది. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, బత్తుల శ్రీనివాస్, రాదా బాయి,బల్ల ఈశ్వరి గ్యాస్ వెంకటేష్, వెంకటమ్మ, రాధకృష్ణ, బొల్లం పాండు, డి నాగేశ్వరావు, డప్పు రమేష్, దర్శనాల విష్ణు, సాయి రెడ్డి, రాజకుమార్, శ్రీనివాసచారి, రంగయ్య, శేషయ్య, పోతుల వెంకటేష్, ఏ కన్నయ్య, అనిల్ పాల్గొని విజయవంతం చేసినందుకు పాడుగుల రూప చంద్రమౌళి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

పెద్ద మల్లారెడ్డిలో ఇంటింటికి 6గ్యారంటీల బాకీ కార్డుల పంపిణీ..

భిక్కనూర్, సెప్టెంబర్ 06: (ప్రజావాణి):భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో 6 గ్యారంటీలకు సంబంధించిన బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు బాకీ కార్డులను పంపిణీ చేస్తూ, 6 గ్యారంటీలకు సంబంధించిన వివరాలను ప్రజలకు వివరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు, ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలు మరియు ఇంకా రావాల్సిన బకాయిల వివరాలను ప్రజలకు తెలియజేశారు. ప్రతి కుటుంబం తమకు రావాల్సిన హక్కులు, ప్రయోజనాలపై అవగాహన కలిగి ఉండాలని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, హామీల అమలుపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరు సాయ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లూరి హనుమంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజలింగం, రాములు, మాజీ ఉపసర్పంచ్ వడ్ల బ్రహ్మచారి, బీఆర్ఎస్ నాయకులు పబ్బ బాలాజీ, నాలిక ప్రవీణ్, బండి రవి, దాచుపల్లి అశోక్, నడిపోల్ల రామస్వామి, వడ్ల శ్రీనివాస్, రాధ నరసింహులు, నిజాంపేట కమలేష్ కమలేష్, పెంజర్ల సురేష్ రెడ్డి ఎర్రోళ్ల స్వామి, తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ఉత్తమ మీడియా కోఆర్డినేటర్ గా జబ్బార్ ఖాన్.

కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 6 కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ఉత్తమ మీడియా కోఆర్డినేటర్గా జబ్బార్ ఖాన్ ఎంపికయ్యారు.దీంతో ఆదివారం ఆయనకు లైన్స్ క్లబ్ రాష్ట్ర మల్టిపుల్ లీడర్ భట్టాచార్య చేతుల మీదుగా సేవా అభినందన అవార్డును గౌతమి నగర్ లోని ఆర్ఆర్ గార్డెన్లో అందుకున్నారు. అలాగే కమాన్ పూర్ లైన్స్ క్లబ్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను తమ పత్రిక ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది.అలాగే లైన్స్ క్లబ్ సభ్యునిగా కొనసాగుతూ లైన్స్ క్లబ్ మీడియా కోఆర్డినేటర్ గా కొనసాగుతున్నారు. ఆయన లైన్స్ క్లబ్ కు చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర లైన్స్ క్లబ్ వారు ఉత్తమ మీడియా కోఆర్డినేటర్ గా ఎంపిక చేసి అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ చైర్మన్ స్థానా రామకృష్ణారెడ్డి,లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్,సభ్యుడు లగిశెట్టి చంద్రమౌళి పాల్గొన్నారు. జబ్బార్ ఖాన్ అవార్డు అందుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

బోయ చంద్రమ్మ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- తహసీల్దార్,కంప్యూటర్ ఆపరేటర్‌తో పాటు చంద్రమ్మ కూతురు,అల్లుడిపై చర్యలు తీసుకోవాలి.
- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు-చర్యలు లేకుంటే తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా.

ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,సెప్టెంబర్ 06:పరిగి మండలం నస్కల్ గ్రామానికి చెందిన బోయ చంద్రమ్మ భర్త అనంతయ్యకు సంబంధించిన భూమిలో ఆమెకు తెలియకుండా,అనుమతి లేకుండా అదనంగా 1 ఎకరా 21 గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపిస్తూ ప్రజాసంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంపై బాధ్యులైన వారందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.నస్కల్ గ్రామంలో సర్వే నంబర్లు 40,59,61,62లో వరుసగా 1-03, 2-24, 2-21,1-26 గుంటల చొప్పున మొత్తం 7-33 గుంటల పట్టా భూమి బోయ చంద్రమ్మకు ఉంది.ఇందులో గతంలో ఆమె అవసరాల నిమిత్తం 1-00 ఎకరం భూమిని విక్రయించగా,ప్రస్తుతం 6-33 గుంటల భూమి మిగిలి ఉంది.ఈ భూమిలో నుండి 22.06.2026న తన పెంపుడు కొడుకుగా భావిస్తున్న గణేష్‌కు 1-24 గుంటల భూమిని చంద్రమ్మ రిజిస్ట్రేషన్ చేసింది.అయితే ఈ రిజిస్ట్రేషన్‌పై ఆమె కూతురు లక్ష్మి పరిగి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో,తదుపరి రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారులు నిలిపివేశారు.తర్వాత గ్రామ పెద్దలు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించే ప్రయత్నంలో భాగంగా,22.07.2026న చంద్రమ్మ తన కూతురు లక్ష్మి పేరుపై సర్వే నంబర్ 59లో 1-03 గుంటలు,సర్వే నంబర్ 61లో 1-03 గుంటలు, మొత్తం 2-06 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు.అదే రోజు హైదరాబాద్‌కు చెందిన సుభాష్‌కు మరో 0-37 గుంటల భూమిని

రిజిస్ట్రేషన్ చేసినట్లు పేర్కొన్నారు.అయితే,చంద్రమ్మ ఆరోపణ ప్రకారం,అదే రోజు ఆమె నుండి తీసుకున్న వేలిముద్రలు, ఫోటో,ఇతర వివరాలను దుర్వినియోగం చేసి,ఆమెకు తెలియకుండా,ఎలాంటి అనుమతి లేకుండా అదనంగా 1-21 గుంటల భూమిని లక్ష్మి పేరుపై రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు.ఈ మేరకు డాక్యుమెంట్ నంబర్ 1528/2026 ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్ జరిగినట్లు తెలిపారు.చంద్రమ్మ తన పంట రుణం కోసం ఇటీవల ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ)తీసుకున్న సమయంలో తనకు చెందాల్సిన 1-21 గుంటల భూమి తన పేరుపై లేకపోవడం గుర్తించి తీవ్ర ఆవేదనకు గురయ్యారు.ఈ విషయంపై గ్రామస్తులతో కలిసి తహసీల్దార్‌ను సంప్రదించగా, సమస్యను పరిష్కరించాల్సిన అధికారి బాధ్యతారహితంగా స్పందించారని వారు ఆరోపించారు.చంద్రమ్మ 01.09.2026న పరిగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు కూతురు లక్ష్మి,అల్లుడు మల్లేష్,సంబంధిత తహసీల్దార్,కంప్యూటర్ ఆపరేటర్‌పై కేసు నమోదు చేయకపోవడం అన్యాయమని ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు.ఈ నేపథ్యంలో పరిగి పట్టణంలోని పాల సెంటర్ కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటయ్య, దేవనోని గూడెం వెంకటయ్య,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హక్కుల పోరాట సంఘం నాయకులు కొత్తూరు చంద్రయ్య,గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్,ధితురాలు బోయ చంద్రమ్మ మాట్లాడుతూ..బోయ చంద్రమ్మకు చెందాల్సిన 1ఎకరా 21 గుంటల భూమిని ఉద్దేశపూర్వకంగా కాజేయడానికి ముందస్తు ప్రణాళికతో వ్యవహరించారని ఆరోపించారు. చంద్రమ్మకు తెలియకుండా ఆమెసంతకం,ఫోటో,వేలిముద్రలను ఉపయోగించి అదనపు డాక్యుమెంట్‌ను సిద్ధం చేసి రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంలో పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న తహసీల్దార్,కంప్యూటర్ ఆపరేటర్,లక్ష్మి,ఆమె భర్త మల్లేష్‌పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే డాక్యుమెంట్ నంబర్ 1528/2026పై సమగ్ర విచారణ జరిపి,అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి చంద్రమ్మకు చెందిన భూమిని తిరిగి ఆమె పేరుపై నమోదు చేయాలని కోరారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని నాయకులు తెలిపారు.ఫిర్యాదు చేసిన అనంతరం కూడా బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పరిగి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎం.డి.హబీబ్,నర్సిములు తదితరులు పాల్గొనగా,నస్కల్ గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు హాజరయ్యారు.

మరికల పంచాయతీలో గ్రామ పారిశుధ్యం అధ్వానం: పడకేసిన పాలన!

- ధనవాయిపేట గ్రామంలో పేరుకుపోయిన చెత్త... దోమల నివారణ చర్యలు శూన్యం
- ఓట్ల వేళ ఇచ్చిన హామీలు నీటిమూటలేనంటూ స్థానికుల ఆగ్రహం



వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 06 (ప్రజావాణి):
మరికల గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ తీవ్రంగా పడకేసింది. సర్పంచ్, పంచాయతీ పాలకవర్గం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.గ్రామాల్లో పారిశుధ్యం క్షీణించి దోమల తీవ్రత పెరుగుతున్నప్పటికీ, దోమల నివారణ మందు పిచికారీ చేయడం కానీ, బ్లీచింగ్ పౌడర్ చల్లే ప్రక్రియ కానీ పంచాయతీ సిబ్బంది చేపట్టడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పంచాయతీకి కేటాయించిన ట్రాక్టర్ పరిమిత సేవలకు మాత్రమే వాడుతున్నారని, వీధుల్లోని చెత్తను క్రమం తప్పకుండా తరలించడంలో అధికారులు విఫలమయ్యారని పేర్కొంటున్నారు. ముఖ్యంగా పరిధిలోని ధనవాయిపేట గ్రామంలో పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. వీధులు, డ్రెయిన్ల వద్ద చెత్తాచెదారం కుప్పలుగా పేరుకుపోవడంతో తీవ్ర దుర్గంధం వెలువడుతోంది. స్థానికులు, చిన్నపిల్లలు రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తామని హామీ ఇచ్చి గెలిచిన ప్రజాప్రతినిధులు... గెలిచిన తర్వాత గ్రామ సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు, జిల్లా అధికారులు తక్షణమే స్పందించి ధనవాయిపేట సహా మరికల పంచాయతీలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, క్రిమిసంహారక మందులు చల్లించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

యువత ఫోన్లకే పరిమితం కావొద్దు.. క్రీడా మైదానంలో సత్తా చాటాలి : మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు....!

- వేములవాడలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

//వేములవాడ నియోజకవర్గం// సెప్టెంబర్ - 07 (ప్రజావాణి) నేటి యువత స్మార్ట్ ఫోన్లతో కాలక్షేపం చేయడం కాదు.. క్రీడా మైదానంలో ఉండి తమ సత్తా చాటాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు.వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం జిల్లాస్థాయి బాలురు, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక ప్రక్రియ జరిగింది. ఈ నెల 26, 27, 28 తేదీలలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఈ ఎంపికలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. స్మార్ట్ ఫోన్ తో వచ్చే ఆనందం కంటే క్రీడా మైదానంలో పొందే అనుభవాలే జీవితానికి కీలకమన్నారు. యువత ఆటపాటల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు.క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదని, వాటి ద్వారా సమాజంలో మంచి గుర్తింపుతో పాటు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం, క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందుతాయని అన్నారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి ముందు వరుసలో నిలవాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖను తన వద్ద ఉంచుకుని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. రాజన్న సిరిసిల్ల నియోజకవర్గంలో దాదాపు రూ.200 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఈ ప్రాంత విద్యారంగానికి తలమానికంగా నిలుస్తుందన్నారు. నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, రాజన్న సిరిసిల్ల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ 1000 రోజుల వైపల వైపల్యాలపై బి ఆర్ ఎస్ సమరభేరి

నసురుల్లాబాద్ సెప్టెంబర్ 6 (ప్రజావాణి) నస్రుల్లాబాద్ మండలంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పై బి ఆర్ ఎస్ సమరభేరి నిర్వహించింది. బాన్సువాడ నియోజకవర్గంలో ఇంచార్జి బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో నిరాశన ర్యాలీ చేపట్టారు. ఆదివారము టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల వైఫల్యాలను ప్రజలోనికి తీసుకెళ్లినందుకు నసురుల్లాబాద్ లో బి ఆర్ ఎస్ సమరభేరి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తైన నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ. ఊహల పల్లకిలో ఊపుతున్న రేవంత్ రెడ్డి... బట్టి మాటలన్నీ వట్టి మాటలే ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పుడు వెయ్యి రోజులు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విప్లమైంది. ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ పార్టీ చూసుకుంటుంది... ఏడవ గ్యారంటీ నేను ఇస్తున్నాను.. అదే ప్రజా ప్రజా సామాన్య పరిరక్షించుడు అని చెప్పిన రేవంత్ రెడ్డి. ప్రజాస్వామపద్ధంగా. శాంతియుతంగా నిరాశన ర్యాలీ నిర్వహించినందుకు సైతం అనుమతి ఇవ్వకపోతే ఇంకేమికుడా ప్రజాస్వామ్యాన్ని పరిక్షిస్తారు. అని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రశ్నించారు.
ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ అయినా పూర్తిగా అమలు చేశారా.
వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు మిగిలింది హామీల మోసం. నిరాశ. నిర్లక్ష్యమే. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తాం... ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ ఉద్యమం కొనసాగిస్తాం! ఈ సందర్భంగా సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు జి నర్సింలు గౌడ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని. రానను ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జి నర్సింలు గౌడ్, టేకుల సాయిలు, మెగావత్ భాస్కర్, అక్కర్, భాస్కర్, అల్లం గంగారం, చుంచు శేఖర్, నాగరాజు, గంపల శంకర్, వెంకట్, వివిధ మండల పార్టీ సీనియర్ నాయకులు గణేష్, ఎజాస్, గుండ్ల మధు గోపిరెడ్డి, కిషన్, నవీన్, తెల్ల రవి, అఖీమ్ బాలకృష్ణ, సంజీవు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

420 హామీల అమలుకు ప్రజావాణిలో బీఆర్ఎస్ సమరశంఖం

- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై నిరసనకు పిలుపు
- 7న నియోజకవర్గ వ్యాప్తంగా వినతిపత్రాల సమర్పణ



ప్రజావాణి హనుమకొండ నవీన్ బ్యూరోపరకాల, సెప్టెంబర్ 6: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలు, 420 వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి పరకాల నియోజకవర్గం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కేంద్రాల్లో వినతిపత్రాలు సమర్పించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.
ఈ నెల 7వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు పరకాల నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజావాణి కేంద్రాల వద్ద వినతిపత్రాలు అందజేయనున్నారు.
పరకాల పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం మండలాల్లోని మండల అభివృద్ధి కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. అలాగే 15, 16, 17వ విభాగాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు వరంగల్ మహానగర పాలక సంస్థ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఆరు హామీలతో పాటు ప్రజలకు ఇచ్చిన 420 వాగ్దానాల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ప్రజల తరఫున తమ గొంతును వినిపించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి.. హామీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఘనంగా ముత్యాలమ్మ పండుగ భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మహిళలు

- కాంగ్రెస్, సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా ముత్యాలమ్మ ఉత్సవాలు

?చింతలపాలెం సెప్టెంబర్ 6 (ప్రజావాణి)మండల కేంద్రంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో ముత్యాలమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి. ఉదయం నుంచే మహిళలు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై, నెత్తిన బోనాలతో మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.ఈ ఉత్సవాల్లో కాంగ్రెస్, సీపీఐ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నంది రెడ్డి ఇంద్రారెడ్డి ఉస్తేల నారాయణరెడ్డి గంధం చంద్రయ్య గుజ్జుల నరేందర్ రెడ్డి షేక్ జియలుద్దీన్ గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు రెండు పార్టీల శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన పార్టీ కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి పగిడాల శ్రావణి పర్యటన

చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 6
చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తెలంగాణ రక్షణ సేన పార్టీ కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి పగిడాల శ్రావణి పర్యటించారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను ఆమె ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగంలో ఇబ్బందులు, స్థానికంగా నెలకొన్న ప్రజ సమస్యలపై ఆమె ప్రత్యేకంగా దృష్టి సారించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని పగిడాల శ్రావణి డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. రైతుల సమస్యలపై ప్రెస్‌మీట్ నిర్వహించిన పగిడాల శ్రావణి, రైతులు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మీడియా దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు అండగా నిలవడంతో పాటు, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆమె కోరారు. రైతు సమస్యలే ప్రధాన అజెండాగా ప్రజల పక్షాన తెలంగాణ రక్షణ సేన పోరాడుతుందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. చిన్నంబావిలో పగిడాల శ్రావణి పర్యటనకు స్థానికంగా ప్రాధాన్యత లభించింది. రైతులు, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిపై స్పందించడం ద్వారా ప్రజా సమస్యలపై తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కరాటే శ్రీను సాగర్ వనపర్తి జిల్లా ఇన్చార్జి వనమాల ప్రదీప్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు రుద్రమోణి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

నక్షా బాట కాదంటూ తప్పించుకోవద్దు!

చెన్నారావుపేట సెప్టెంబర్ 6 ప్రజావాణి:మండల కేంద్రంలో 150 మంది రైతులకు ప్రధాన ఆధారమైన ఎల్లాయిగూడెం--మాధవనగర్ వ్యవసాయ రహదారికి తక్షణం మరమ్మతులు చేపట్టాలని జల్లి గ్రామానికి చెందిన కాట కుమారస్వామి సీఎస్‌కు వినతిపత్రం అందజేశారు. గుంతలమయమైన రహదారితో పంటలు, ఎరువులు, విత్తనాల రవాణాకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షాలకు పరిస్థితి మరింత దారుణంగా మారిందని తెలిపారు.రెండు నెలలుగా పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని, గతంలో ఇదే మార్గంలో ప్రభుత్వ, ఉపాధి హామీ పనులు జరిగినట్లు ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు.'నక్షా బాట కాదు' అని చెబుతున్న అధికారులు గతంలో జరిగిన పనులకు సంబంధించిన నిధులు, అంచనాలు, బిల్లులు, అధికారిక మ్యాప్ రికార్డులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.రైతుల సంఖ్యను ప్రత్యేక సంతకాలతో కాకుండా రెవెన్యూ, విద్యుత్, ఎంపీడీఓ రికార్డుల ఆధారంగా అధికారులే నిర్ధారించాలని కోరారు.రహదారిపై ప్రమాదకర గుంతలను వెంటనే పూడ్చి, స్థల పరిశీలనతోపాటు పూర్తి మరమ్మతులకు అంచనాలు సిద్ధం చేసి శాశ్వత పరిష్కారం చూపాలని సీఎస్‌ను విజ్ఞప్తి చేశారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షలు

రామగిరి.మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 06:
ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యం లో నిర్వహించిన ఉచిత మధుమేహ పరీక్షా శిబిరం విజయవంతమైంది. సోమవారం సెంటినరీకాలనీ మార్కెట్ రోడ్డులోని బస్‌స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో 80 మందికి ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు,డా. శరణ్య మారుతి యాదవ్ ప్రజలకు మధుమేహంపై అవగాహన కల్పించారు.మధుమేహాన్ని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించుకోవాలని సూచించారు.సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు రోజువారీ వ్యాయామం, శారీరక శ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తెలిపారు.మధుమేహం ప్రారంభ దశలో చాలామందిలో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవచ్చని, నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని డా.శరణ్య పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య,అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి టీవీ సురేష్‌బాబు,చైర్మన్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణరెడ్డి,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

మన ప్రజావాణి ప్రతినిధి సంగారెడ్డి సెప్టెంబర్ 6 తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సంయుక్త సమావేశం అనంతరం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఇతర ఎమ్మెల్యేలతో కలిసి కేసీఆర్ మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు తదితర అంశాలపై చర్చించారు. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ ప్రజల సమస్యలపై మరింత సమర్థవంతంగా పోరాటం చేయాలి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ మరింత బలంగా పనిచేసేందుకు పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు సమిష్టిగా ముందుకు సాగాలి సమావేశంలో MLA లు కొత్త ప్రభాకర్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు

మరియమ్మకు బీఆర్ఎస్ నేతల నివాళి

చెన్నారావుపేట సెప్టెంబర్ 6 ప్రజావాణి మండల కేంద్రంలోని జోజిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అంద్ర బాలజోజి అత్తమ్మ కొండవీటి మరియమ్మ మృతి చెందగా, ఆమె పార్థివదేహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మరియమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబానికి అండగా ఉంటామని వెంకన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి,కొండవీటి ప్రదీప్ కుమార్,మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య,మండల నాయకులు ములుక సాంబయ్యకవి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ బోడ మురళీ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు కట్టయ్య, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాచర్ల బుచ్చయ్య మృతి

మద్దూరు సెప్టెంబర్ 6,ప్రజా వాణి.మండలంలోని లద్దూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాచర్ల బుచ్చయ్య (75) ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు విలేఖర్లకు తెలిపారు.బుచ్చయ్య తన చిన్ననాటి నుండే కాంగ్రెస్ వాదిగా జీవనం సాగిస్తున్న క్రమంలో గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు జనగామ సురక్ష హాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు,కూతుర్లు ఉన్నట్లు తెలిపారు.

గ్లోబల్ ఎక్సలెన్స్ ఐకాన్ అవార్డ్స్ - 2026లో షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కి అవార్డుల పంట

- మార్షల్ ఆర్ట్స్ గ్లోబల్ ఆర్ట్స్ స్టార్ కిడ్ అవార్డులు న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు కైవసం
- సినీ కళాకారులతో అవార్డుల అందజేత

షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 06:తెలంగాణ రాష్ట్రంలో ఆమెచూర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అవార్డ్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ ఎక్సెలెన్స్ ఐకాన్ అవార్డ్స్ – 2026 హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. కరాటే, కుంగ్ ఫు విద్యలలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చిన వారిని ఎన్నుకొని ప్రతి సంవత్సరంశీ ఈ అవార్డులు అందజేయడం జరుగుతుంది. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా అవార్డు ఫంక్షన్ సినీ కళాకారుల తో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ అవార్డు కార్యక్రమం లో షాద్ నగర్ పట్టణానికి చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కి చెందిన విద్యార్థులు అవార్డులు కైవసం చేసుకొని తమ సత్తా చాటారు. ఇందులో కుంగ్ ఫు విద్యార్థులు నాజ్మా బేగం,ఇషిక రెడ్డి, సునైనా బేగం,వేదదిత్య, నాగ,కావలి దిక్షిత,దాన్షిక, వాన్షిక,రక్షిత్, చరణ్ తేజ్,కమల్ దత్, సాత్విక్, దినేష్ తదితరులు తమ నైపుణ్యం కనబర్చిన సందర్భంగా గ్లోబల్ స్టార్ కిడ్స్ ఐకాన్ అవార్డ్స్ సొంతం చేసుకున్నారు. వీరికి సినీ కళాకారులైన శివం శివరాత్రి, గబ్బర్ సింగ్ సాయిబాబా, దువ్వూరి సంజయ్, సుహాని నాథ్ చైల్డ్ ఆర్టిస్ట్, మాస్టర్ కేశవ్ గౌడ్, అమర్ సింగ్, సం సాయి చేతులమీదుగా అవార్డులు అందజేశారు.

అంత్యక్రియలకు వెళ్లి తిరిగి వస్తుండగా బైక్ ప్రమాదం

బెజ్జంకి, సెప్టెంబర్ 6 (ప్రజావాణి)సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం వడ్లూరుకు చెందిన జక్కని సత్తయ్య బైక్‌పై స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యారు.బెజ్జంకి--బేగంపేట ప్రధాన రహదారిపై హాస్టల్ సమీపంలో రాళ్ల కుప్పపైకి బైక్ అదుపుతప్పి దూసుకెళ్లడంతో కిందపడిపోయారు.బెజ్జంకిలో బంధువుల అంత్యక్రియలకు హాజరై వడ్లూరుకు తిరిగి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో సత్తయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించి, చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .ప్రస్తుతం వైద్యులు చికిత్స అందిస్తున్నారని సమాచారం.

మణికంఠ ప్రైవేట్ థియేటర్ ను ప్రారంభించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

జమ్మికుంట సెప్టెంబర్ 6 (ప్రజావాణి)జమ్మికుంట పట్టణ పరిధిలోని 7వ వార్డులో తాటిపెల్లి సతీష్ మణికంఠ ప్రైవేట్ థియేటర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ మరియు పరిసర ప్రాంతా వాసులకు చిన్న చిన్న సెలబ్రేషన్స్ జరుపుకోవడం కోసం అందుబాటులో ఉంటుందని ప్రస్తుత పోటీ ప్రపంచంలో మన జమ్మికుంట లో ఇలాంటివి ప్రజలకు అందుబాటులోకి తేవడం మంచి ఆలోచన అని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఫిరోజ్,రాజేందర్.రజినీకాంత్,సురేష్ తదితరులు పాల్గొన్నారు

దర్గా రామచంద్రయ్య నూతన గృహప్రవేశానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు

- మాజీ జెడ్పిటిసి తనయుడురామకృష్ణ

షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 06: నియోజకవర్గంలోని కొందుర్గ్ మండలానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దర్గా రామచంద్రయ్య నూతనంగా నిర్మించుకున్న గృహంలో గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై రామచంద్రయ్య కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొందుర్గ్ మాజీ జెడ్పీటీసీ రామకృష్ణ, కొందుర్గ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మహదేవ్‌పూర్ సర్పంచ్ రవీందర్‌రెడ్డి తదితరులు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రామచంద్రయ్య కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ నూతన గృహంలో రామచంద్రయ్య కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని రామచంద్రయ్యకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రైతు సమితి అధ్యక్షుడు, సీనియర్ నాయకులు రెడ్డి నర్సింహులు, కోట కృష్ణ, తంగెళ్లపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్, బలరాజ్, సత్యనారాయణ, బాలిరెడ్డి, నరసింహారెడ్డి, రాములు, రవి, రాజ్‌కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

శ్రీ చైతన్య స్కూల్..ఆదివారం సెలవు దినమైనా పదో తరగతి విద్యార్థులకు తరగతులు..

షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 06:ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6:30 వరకు క్లాసులపై ఆరోపణలు
విద్యార్థులపై అధిక ఒత్తిడి పెంచొద్దంటున్న ఎస్ఎఫ్ఐ
ప్రభుత్వ నిబంధనలను అధికారులు పర్యవేక్షించాలని డిమాండ్
షాద్‌నగర్: ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పాఠశాలలు నిర్వహించాల్సి ఉండగా.. షాద్‌నగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో మాత్రం నిబంధనలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం సెలవు దినమైనప్పటికీ పదో తరగతి విద్యార్థులను పాఠశాలకు రప్పించి తరగతులు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ పాఠశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు తగినంత విశ్రాంతి, ఆటలు, కుటుంబంతో గడిపే సమయం కూడా అవసరమని అన్నారు. అయితే శ్రీచైతన్య పాఠశాలలో వారంలో ఏడు రోజులూ విద్యార్థుల ను తరగతులకు హాజరయ్యేలా చేస్తున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదివారం వంటి సెలవు రోజున కూడా పదో తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించడం సరైన విధానం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.
ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతులా?
పాఠశాలలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు విద్యార్థులతో తరగతులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని శ్రీకాంత్ తెలిపారు. ఇంత సుదీర్ఘ సమయం విద్యార్థులను పాఠశాలలో ఉంచడం వల్ల వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. మార్కులు, ర్యాంకులు, పరీక్షల పేరుతో విద్యార్థులపై నిరంతరం ఒత్తిడి పెంచడం వల్ల చదువుపై ఆసక్తి తగ్గే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.విద్యార్థులకు మంచి విద్య అందించడంతో పాటు వారి మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, విశ్రాంతికి కూడా

ప్రాధాన్యం ఇవ్వాల్సిన బాధ్యత విద్యాసంస్థలపై ఉందన్నారు.
తల్లిదండ్రుల లేఖల పేరుతో సెలవు రోజుల్లో క్లాసులు?
ఆదివారం తరగతుల నిర్వహణపై పాఠశాల ఉపాధ్యాయులను ప్రశ్నించగా.. తల్లిదండ్రుల నుంచి లేఖలు తీసుకున్న తర్వాతే సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్నామని వారు తెలిపినట్లు శ్రీకాంత్ వెల్లడించారు.
అయితే “పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తాయా? లేక తల్లిదండ్రుల నుంచి లేఖలు తీసుకుని నిబంధనలను మార్చుకుంటారా?” అని ఆయన ప్రశ్నించారు. తల్లిదండ్రుల అనుమతి పేరుతో సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించడాన్ని సమర్థించలేమని అన్నారు. ఈ అంశంపై విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
విద్యార్థులపై మానసిక ఒత్తిడి వద్దు
పదో తరగతి విద్యార్థులపై పరీక్షలు, మార్కులు, ర్యాంకుల పేరుతో అధిక ఒత్తిడి పెంచడం సరికాదని శ్రీకాంత్ అన్నారు. విద్యార్థులు తక్కువ మార్కులు వస్తాయనే భయంతో మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడకూడదన్నారు. చదువు అనేది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే సాధనంగా ఉండాలి తప్ప.. నిరంతర ఒత్తిడికి కారణం కాకూడదని సూచించారు.

ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి మానసిక ఆరోగ్యం, శారీరక ఆరోగ్యం, విశ్రాంతి సమయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.
ఎంఈఓ తక్షణమే స్పందించాలి
షాద్‌నగర్ పరిధిలోని సంబంధిత విద్యాశాఖ అధికారులు ఈ వ్యవహారంపై వెంటనే దృష్టి సారించాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శ్రీచైతన్య పాఠశాలలో సెలవు రోజుల్లో తరగతుల నిర్వహణ, పాఠశాల పని వేళలు, విద్యార్థులపై విద్యా ఒత్తిడి తదితర అంశాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని కోరారు.విచారణలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నిర్వహిస్తున్నట్లు తేలితే సంబంధిత యాజమాన్యంపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని శ్రీకాంత్ కోరారు.
గమనిక: పై వార్తలోని పాఠశాలపై చేసిన ఆరోపణలు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ చేసినవిగా మాత్రమే పేర్కొనడం వార్తా పరంగా సముచితం. ప్రచురణకు ముందు పాఠశాల యాజమాన్యం/విద్యాశాఖ అధికారుల స్పందనను కూడా జోడిస్తే వార్త మరింత సమతుల్యంగా ఉంటుంది.

లక్ష్మీదేవిపల్లి పై ప్రశ్నిస్తే బెదిరింపులు సరికాదు

- ప్రజా సమస్యల పై ప్రశ్నిస్తే ప్రతిఫలంగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తే దానికి మేము సిద్ధమే..
- షాద్ నగర్ ప్రజా సంఘాల నాయకులు

షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 06 :లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పై ప్రజా సంఘాలుగా ప్రజల పక్షాన మాకు ఉన్న అనుమానాలను ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడటం సరైంది కాదని, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే ప్రతిఫలంగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తే దానికి మేము సిద్ధంగా ఉన్నామని ప్రజా సంఘాల నాయకులు తిరుమలయ్య, పినపాక ప్రభాకర్, టీజీ.శ్రీనివాస్, రవీంద్రనాథ్, బి.సత్యం , అర్జునప్ప, ప్రశాంత్, శ్రీకాంత్, ఆకాష్ నాయక్, సత్యనారాయణలు మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా షాద్ నగర్ లో ఓ జరిగిన సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణకు నోటిఫికేషన్ వెలువడిన సందర్భంలో ప్రజా సంఘాలుగా మేము ప్రాజెక్ట్ యొక్క డిపిఆర్ ను బయట పెట్టాలని, ఈ రిజర్వాయర్ ద్వారా రైతాంగానికి , పరిశ్రమలకు ఎంత నీరు కేటాయిస్తారు అనే విషయం ప్రభుత్వం చెప్పాలి అని డిమాండ్ చేసాము. అదే విధంగా సాగు నీరు, త్రాగు నీరు అందించటం ప్రాజెక్టుల యొక్క ముఖ్య ఉద్దేశం . అందువల్ల మేము రైతాంగానికి మొత్తం ఎన్ని ఎకరాలకు ఏయే నియోజకవర్గాలలో, ఏయే మండలాలలో నీరు అందిస్తారు అనేది ప్రజలకు తెలపాలని కోరడం జరిగింది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మొదట డిజైన్ జూరాల నుండి నీటిని ఎత్తిపోయాలని ప్రతిపాదిత దశలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సామర్థ్యం 10 టీఎంసీ లుగా ఉంది. కానీ గత ప్రభుత్వం డిజైన్ ను మార్చిన తరువాత రిజర్వాయర్ సామర్థ్యాన్ని 2.8 టీఎంసీ లుగా ప్రదీపాదన చేశారు. దీని ద్వారా 4 లక్షల 13 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రతిపాదనలు చేశారు. గత ప్రభుత్వం ఈ రిజర్వాయర్ ను విస్మరించిన సందర్భంగా ఇప్పుడు తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రిజర్వాయర్ ను మొదలు పెడుతున్న తరుణంలో ఈ రిజర్వాయర్ కింద సాగు నీరు ఎన్ని ఎకరాలకు ఆయకట్టు ఉన్నదో చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉంది. గత మూడు దశాబ్దాలుగా పాలమూరు రంగారెడ్డి జిల్లాలకు సాగునీరు, త్రాగునీరు అందించాలని ప్రజా

సంఘాలు ప్రజలు పోరాడుతూనే ఉన్నారు. అన్ని రాజకీయ పార్టీలు పాలమూరుకు అన్యాయమే చేశాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడా పాలమూరుకు అన్యాయమే జరిగింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ప్రాధాన్యత ఇవ్వకుండా మరో సారి పాలమూరుకు అన్యాయం చేసే విధంగా డిండి ఎత్తిపోతల పథకం పేరుతో పాలమూరు రంగారెడ్డి కి రావాల్సిన నీటిని నల్గొండకు తరలిస్తున్నారు ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ నుండే నల్గొండకు నీటిని తరలిస్తే లక్ష్మీదేవిపల్లి కి చుక్క నీరు కూడా వచ్చే అవకాశం లేదు. కాబట్టి డిండి లిఫ్టును అడ్డుకోవాలని చెప్పటం జరిగింది. అంతేకాకుండా ఈ ప్రాంతంలో పర్యావరణ విధ్వంసం చేసే డేటా సెంటర్ల నిర్మాణం కూడా శరవేగంగా జరుగుతున్నాయి. డేటా సెంటర్ల నిర్వాహణకు సర్వర్లను చల్లబర్చటానికి విపరీతమైన నీటిని వినియోగించాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి ఇవన్నీ అంశాలు దృష్టిలో ఉంచుకొని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ యొక్క డిపిఆర్ ను బయట పెట్టాలని డిమాండ్ చేయటం జరిగింది. మేము లేవనెత్తిన అంశాలపై సమాధానాలు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడటం అనేది నియంతృత్వ పాలనకు నిదర్శనం.షాద్ నగర్ నియోజక వర్గంలో అధికార పార్టీ ప్రజల నుండి , ప్రజాసంఘాల నుండి వచ్చే నిరసనలను అంగీకరించే స్థితిలో లేదు. నిరసనలు తెలపడం అనేది ప్రజాస్వామిక హక్కు , ప్రభుత్వాలు ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలన చేయాలి కానీ అందుకు విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం ద్వారా బెదిరింపులు, అక్రమ కేసులు నమోదు చేయడం, ప్రజల నిరసనలను అదుపులోకి తీసుకురావాలని నియంతృత్వ విధానంతో పనిచేస్తుంది. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలు నియంతృత్వ పాలనా విధానాన్ని ఎంచుకోవడం దురదృష్టకరం. ఈ మధ్య కాలంలో షాద్ నగర్ లో ప్రతి పక్షాలు, ప్రజా సంఘాలు, ఇతర సంఘాలు ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ప్రతీ సందర్భంలో బెదిరింపుల విధానాన్ని ఎంచుకోవడం హేయమైన చర్యగా భావిస్తున్నాం. ప్రజా స్వామ్యం ఫరిడవిల్లాలంటే ప్రజల యొక్క అసంతృప్తులకు చోటు కల్పించాలి. అలా కాకుండా అణిచివేతా విధానాలను ఎంచుకోవడం ప్రజాస్వామ స్ఫూర్తికి విరుద్ధం. ఈ ఈ విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలతో పాటు ఏడవ గ్యారంటీగా “ప్రజాస్వామ్య పునరుద్ధరణ” ను ప్రకటించారు. కానీ అందుకు భిన్నంగా రాష్ట్రంలో ఇక్కడ పాలన కొనసాగుతుంది. ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువస్తున్న ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు “తగినమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని” ఇక్కడి కాంగ్రెస్ నాయకులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తే అందుకు ప్రతిఫలంగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తే అందుకు మేము సిద్ధంగానే ఉంటాము. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం షాద్ నగర్లో ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలన చేయాలని, ప్రజలు , ప్రజా సంఘాలు లేవనెత్తున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని తెలియజేస్తున్నాం. మీ బెదిరింపులు, అక్రమ కేసుల వల్ల మా కార్యాచరణను నియంత్రించాలని అనుకోవడం సరైంది కాదు. ఇకనైనా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ డిపిఆర్ బయట పెట్టాలని, డిండి లిఫ్ట్ ను వ్యతిరేకించాలని, డేటా సెంటర్లకు నీరు ఎక్కడనుండి ఇస్తారో చెప్పాలి. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ద్వారా ఎన్ని లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తారో తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాజ తపదని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తిరుమలయ్య, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కోశాధికారి టీజీ శ్రీనివాస్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు అర్జునప్ప, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్, పాలమూరు ప్రాజెక్టుల సాధన కమిటీ చైర్మన్ సత్యనారాయణ, బీసీ యువజన సంఘం నేత పసుపుల ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ నేత శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ నేత ఆకాష్ నాయకు లు పాల్గొన్నారు..

ఆలయాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

- గంటలు,స్కూటీ, హెల్మెట్, రించ్ పానా స్వాధీనం

సిద్దిపేట, సెప్టెంబర్ 6 (ప్రజావాణి)సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఆలయంలో చోరీకి యత్నిస్తుండగా పోలీసుల సమయస్ఫూర్తితో నిందితుడు పట్టుబడ్డాడు. ఈ మేరకు సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్ కేసు వివరాలను వెల్లడించారు.
నిందితుడిని దుబ్బాక మండలం రాజక్కపేటకు చెందిన ఆస సుదర్శన్ (35)గా గుర్తించారు. డ్రైవర్‌గా పనిచేసే సుదర్శన్ గతంలో వివిధ జిల్లాల్లో మోటార్ సైకిల్ దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉండి పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో వాటర్ ట్యాంక్ డ్రైవర్‌గా పనిచేస్తున్న సమయంలో ప్రమాదానికి గురై కుడికాలుకు ఫ్రాక్చర్ కావడంతో పని లేకపోవడంతో డబ్బుల కోసం గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు.
పలు ఆలయాల్లో చోరీలు
సెప్టెంబర్ 1న నాంచారుపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రెండు గంటలను దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఇరుకోడు ఎల్లమ్మ ఆలయంలో పెద్ద, చిన్న గంటలతో పాటు హుండీని ఎత్తుకెళ్లి, దానిని పగులగొట్టి నగదును తీసుకున్న అనంతరం హుండీని పొలాల్లో పడేసినట్లు పేర్కొన్నారు.
సెప్టెంబర్ 4న రాఘవాపూర్ ఎల్లమ్మ ఆలయంలో మూడు గంటలు, అదే రాత్రి ముస్తాబాద్ మండలం బదనకల్ ఎల్లమ్మ ఆలయంలో రెండు గంటలను దొంగిలించినట్లు తెలిపారు.

అనంతరం దొంగిలించిన గంటలను రంగధాంపల్లి చౌరస్తాలోని స్క్రాప్ షాపులో విక్రయించినట్లు పోలీసులు వెల్లడించారు.
మరో చోరీకి యత్నిస్తుండగా పట్టివేత
సెప్టెంబర్ 5న బురుగుపల్లి ఎల్లమ్మ ఆలయం వద్ద మరో దొంగతనానికి యత్నిస్తుండగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి నలుపు రంగు సుజుకి అవెనిస్ స్కూటీ (మూ10ఖీజ7843),ఆకుపచ్చ రంగు వేగా హెల్మెట్, తాళాలు, వస్తువులను పగలగొట్టేందుకు ఉపయోగించిన రించ్ పానాతో పాటు దొంగిలించిన కొన్ని ఆలయ గంటలను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన సీఐ విద్యాసాగర్,దర్యాప్తు అధికారి డి. నవత, ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుళ్లు రాజు,రవికాంత్,మల్లేష్, నాగరాజు, ప్రవీణ్, రాకేష్, ప్రదీప్, మహేష్‌తో పాటు పోలీసు సిబ్బందిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు.

గడ్డిపల్లిలో అభివృద్ధికి భారీ నిధులు

■ రూ.7 కోట్లతో రోడ్డు పనులకు శ్రీకారం -- రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం

■ అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖల మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

గరిడేపల్లి, సెప్టెంబర్ 6 (ప్రజావాణి):సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖల మంత్రి శ్రీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.గడ్డిపల్లి గ్రామంలో రూ. 7 కోట్ల నిధులతో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రారంభ కార్యక్రమాలను మంత్రి పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అదేవిధంగా గడ్డిపల్లిలో రూ. 200 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. పాఠశాల నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కీలకమైనవని పేర్కొన్నారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా, పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి అధికారులకు సూచించినట్లు తెలిపారు. మంత్రి పర్యటన సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రికి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నారని, గడ్డిపల్లి గ్రామానికి భారీ నిధులు మంజూరు చేసి రోడ్లు, విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారంపై వారు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పర్యటనతో గడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు మరింత మేలు చేకూర్చాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ పీ వీ టీకాలు మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచం

● ఉప్పల్ బాగాయత్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి

మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 6 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి (ప్రజావాణి) HPV టీకా మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచం హెచ్ పి వి టీకాకు అధిక ప్రాధాన్యతనిచ్చిన ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి అభ్యర్థన మేరకు పీ హెచ్ సీ వారు అసోసియేషన్ ప్రాంగణంలో హెచ్ పి వి వాక్సినేషన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ముఖ్యంగా హెచ్ పి వి వ్యాక్సిన్ 14,15 సంవత్సరాల ఆడపిల్లలందరికీ ఇప్పించడం వలన యువతులలో, భవిష్యత్తులో మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. కావున అసోసియేషన్ వారు అధిక ప్రాధాన్యతతో మన బిడ్డల భవిష్యత్ ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా అందరికీ బిపి, షుగర్ టెస్టు చేయించుకున్నవారికి తగిన మెడిసిన్ ఇవ్వడం జరిగింది.

పెద్దదగడ గ్రామంలో ఘనంగా జూపల్లి అరుణ్ బాబు 43వ జన్మదిన వేడుకలు

● కాంగ్రెస్ శ్రేణుల సందడితో మార్మోగిన పెద్దదగడ గ్రామం

● భాలీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 6 చిన్నంబావి మండల పరిధిలోని పెద్దదగడ గ్రామ సర్పంచ్ ఉడుతల భాస్కర్ ఉప సర్పంచ్ మొలకలపల్లి రమేష్ ఆధ్వర్యంలోజూపల్లి అరుణ్ బాబు 43వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. జూపల్లి అరుణ్ బాబుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దదగడ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఊరంతా బైక్ ర్యాలీ నిర్వహించి వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అరుణ్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. కాంగ్రెస్ శ్రేణుల భారీ హాజరుతో కార్యక్రమం ఉత్సాహ భరితంగా సాగింది. నాయకులు, కార్యకర్తలు జూపల్లి అరుణ్ బాబుకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. జూపల్లి అరుణ్ బాబు జన్మదిన వేడుకలు పెద్దదగడ గ్రామంలో ఘనంగా నిర్వహించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకలు కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో పెద్ద దగడ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములుగు నరసింహ మేఘాల గోపాలకృష్ణ బర్త్డే శివయ్య గౌడ్ భక్తుల యుగేందర్ గౌడ్ కొమ్మ శ్రీనివాసులు తిరుమల కురుమూర్తి పెరమాల చిన్న కురుమూర్తి కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలు విజయవంతం చేశారు.

గుగ్గిళ్లలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్న 1993--94 బ్యాచ్..

● గురువులకు ఘన సన్మానం

బెజ్జంకి, సెప్టెంబర్ 6 (ప్రజావాణి)సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుగ్గిళ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 1993--94 విద్యా సంవత్సరంలో 7వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయంగా కలుసుకున్నారు. సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగ, వ్యాపార, కుటుంబ బాధ్యతలను పక్కనపెట్టి ఒకే వేదికపైకి చేరిన చిన్ననాటి మిత్రులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా తమకు ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి సేవలను గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాలలో తాము చదువుకున్న నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒక్కొక్కరు తమ జీవిత ప్రయాణంలో సాధించిన విజయాలు, ఎదుర్కొన్న కష్టాలు, అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు.చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో పలువురు భావోద్వేగానికి గురై ఆనందబాష్పాలు రాల్చారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, చిన్ననాటి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయం

● ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో వెలుగులు

● అర్హులందరికీ దశలవారీగా ఇళ్ల మంజూరు: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ప్రజావాణి ఆత్మకూర్ ప్రతినిధి సెప్టెంబర్ 5ఆత్మకూరు: పేదల జీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు, ప్రతి నిరుపేద కుటుంబం సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలంలోని లింగమడుగుపల్లి, కామారం, గుడెప్పాడ్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ఇందిరమ్మ ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం లబ్ధిదారులను శాలువాలతో సన్మానించి, వారి కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. సొంతింటిలోకి అడుగుపెడుతున్న పేద కుటుంబాల ఆనందాన్ని చూసి ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. పేదల కళ్లలో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

ఇళ్లు లేని పేద కుటుంబాలను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్ హామీలపై బీ ఆర్ఎస్ వినూత్న నిరసన

ప్రజావాణి సెప్టెంబర్ 6 కమలాపూర్ మండల్ మర్రిపల్లిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ హామీలపై బిఆర్ ఎస్ వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు ఎన్నికల సమయంలో హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల జాడ కనిపించడం లేదంటూ బిఆర్ఎస్ నాయకులు వినూత్న నిరసన చేపట్టారు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ఎన్నికల ముందు ఎన్నో పదకాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీలను అమలు చేయడం మర్చిపోయిందని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ప్రజల ఓట్లు పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుడ

కృష్ణ బృందావన్ కాలనీలో హౌస్ ప్యానెల్ ఘనవిజయం

● 55 ఓట్ల మెజారిటీతో హ్యాట్రిక్

అమీన్‌పూర్, సెప్టెంబర్ 6 (ప్రజావాణి): అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ బృందావన్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో హౌస్ ప్యానెల్ ఘన విజయం సాధించింది. వరుసగా మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. మొత్తం 307 ఓట్లు పోలవగా, హౌస్ ప్యానెల్‌కు 180 ఓట్లు లభించాయి. ప్రత్యర్థి ప్యానెల్‌పై 55 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది.నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉదయ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శరత్, కోశాధికారిగా త్రినాథ్‌బాబు, జాయింట్ సెక్రటరీగా యోగేందర్‌రెడ్డి, అర్గనైజింగ్ సెక్రటరీగా రేవంత్ ఎన్నికయ్యారు.హ్యాట్రిక్ విజయంతో కాలనీ వాసులు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

ఎంపీ రవిచంద్ర వ్యవసాయ క్షేత్రంలో ఉప్పలమ్మ వేడుక..

● హాజరైన మాజీ మంత్రి దయాకర్ రావు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

ప్రజావాణి,ఇనుగుర్తి:బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలోని వ్యవసాయ క్షేత్రంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉప్పలమ్మ పండుగ చేశారు.ఈ పండుగకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, సంఘం ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు, ఆకుతోట ఆదినారాయణ,వేం రాంచంద్రారెడ్డి తదితరులు ఉప్పలమ్మను దర్శించుకొ ని పూజలు చేశారు. వద్దిరాజు కుటుంబ సభ్యులు వద్దిరాజు కమలమ్మ,వద్దిరాజు కిషన్ శశిరేఖ,వద్దిరాజు దేవేందర్ ఇందిర, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర విజయలక్ష్మి, వద్దిరాజు మోహన్ వాసవి, వద్దిరాజు వెంకటేశ్వర్లు పద్మ, వద్దిరాజు వెంకటేశ్వర్లు ఉమా మహేశ్వరి దంపతులు కుటుంబ సభ్యులు తదితరులు ఉప్పలమ్మకు పూజాది క్రతవులు నిర్వహించారు.స్థానిక సర్పంచి తమ్మడపల్లి కుమార్, దిశ సభ్యులు బాబురావు,వద్దిరాజు కుటుంబ సభ్యులకు బంధువులు మిత్రులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ, సంగిశెట్టి శంకర్, సంగిశెట్టి ప్రభాకర్, సంగిశెట్టి రాంమూర్తి-పద్మ, డాక్టర్ జే.ఎన్.వెంకట్,డాక్టర్ గంగుల గంగాభవాని, డాక్టర్ బర్మా వెంకటేశ్వర్లు, డాక్టర్ విజయ్ పాల్-డాక్టర్ మాలతి,బోరిగం సోమయ్య-స్వరూపారాణి, వారి కుమారుడు విజయ్,వద్దిరాజు శ్రీనివాస్,వద్దిరాజు నాగరాజు,జే.ఎన్.విశ్వంత్ రెడ్డి,వద్దిరాజు గిరినందన్ తదితరులు ఉప్పలమ్మను దర్శించుకున్నారు.

పద్మశాలి సేవా పురస్కార్ అవార్డును అందుకున్న కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి

ప్రజావాణి సెప్టెంబర్ 6 కమలాపూర్ మండలం కూడా చైర్మన్ గుండు సుధారాణి చేతుల మీదుగా పద్మశాలి సేవా పురస్కార్ అవార్డు అందుకున్న కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి ఈరోజు హనుమకొండ ఎస్ వి ఎస్ కాలేజ్ క్యాంపస్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూడా చైర్మన్ గుండు సుధారాణి ంజం విద్యాసంస్థల అధినేత ఎర్రవెల్లి తిరుమలరావు అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి రాష్ట్ర అధ్యక్షుడు కామార్థపు మురళి ఈగ మల్లేశం వద్నాల నరేందర్ బచ్చు ఆనందం వైద్యశీ రాజగోపాల్ తదితరులు ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురికి పద్మశాలీలకు అవార్డులు ప్రధానం చేయడం అయినది

కందుగులలో బిఆర్ఎస్ ఆటో ర్యాలీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన

హుజురాబాద్ సెప్టెంబర్: 6 (ప్రజావాణి) హుజురాబాద్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచన మేరకు హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆటో ర్యాలీ నిర్వహించారుగ్రామ ఉప సర్పంచ్ మండ సతీష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12,000 ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. నేటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదనీ అలాగే గత రెండేళ్లుగా గ్రామ పంచాయతీలకి నిధులు ఇవ్వక పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారుదీనికి నిరసనగా ఈ రోజు కందుగుల గ్రామంలో ఆటోలతో ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆర్ గ్యారంటీలు అమలుపరచి గ్రామపంచాయతీల పాలన గాడిన పట్టేలా అవసరమైన నిధులు కేటాయించాలని సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ ర్యాలీలో గ్రామ ఉప సర్పంచ్ మండ సతీష్, గ్రామ సీనియర్ నాయకులు బెల్లి రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లి రవి మాజీ ఎంపిటిసి కాసిశీ పద్మ రఘుపతిరెడ్డి వార్డు సభ్యులు గోలి అరణ్యవిజయకుమార్ మండ కవిత శ్రీనివాస్ తలకొక్కుల భిక్షపతి ఎలగందుల రమేశ్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశం.. కదలని శాఖ!

- బ్రీడింగ్ చెక్కర్స్ నియామకంపై కదలని వైద్య ఆరోగ్యశాఖ నెలరోజులుగా జాప్యం
- సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రభావం



చెన్నారావుపేట సెప్టెంబర్ 6 ప్రజావాణి వర్షాకాలం.. దోమల విజృంభణ.. సీజనల్ వ్యాధుల ముప్పు.. అయినా వైద్య ఆరోగ్యశాఖలో మాత్రం కదలిక కనిపించడం లేదు.డెంగీ, మలేరియా నియంత్రణలో కీలకంగా పనిచేసే బ్రీడింగ్ చెక్కర్లను విధుల్లోకి తీసుకోవడంలో అధికారులు జాప్యం చేస్తున్నారు.ప్రభుత్వం అదనంగా పది మందిని నియమించాలని ఆదేశించినా ఆగస్టు గడిచిపోయి సెప్టెంబర్ వచ్చినా నియామకాలు చేపట్టలేదు.తమ సమస్యను ప్రజావాణిలో కలెక్టర్ సత్యశారద దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆమె ఆదేశించినట్లు బ్రీడింగ్ చెక్కర్స్ తెలిపారు.అయినా నెల రోజులు గడుస్తున్నా ఆదేశాలు అమలుకాకపోవడంపై వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే, దోమల ఉత్పత్తి కేంద్రాల గుర్తింపు, వ్యాధులపై అవగాహనకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు.వ్యాధులు ప్రబలిన తర్వాత కాకుండా ముందుగానే నివారణ చర్యలు చేపట్టాలని, తమను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని బ్రీడింగ్ చెక్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు భూక్య శ్రీనివాస్ నాయక్, బాదావత్ రామ్ చందర్, జన్ను సరిత, చిన్న పెల్లి దేవేందర్, చాణిక్య, బాదావత్ బద్రు, రాజేశ్వరరావు, రామ్ కుమార్, చిర్ర రాజు, మోహన్ రావు లు కోరుతున్నారు.

ఇస్నాపూర్‌లో యువతి మిస్సింగ్.. ఆచూకీ కోసం పోలీసుల దర్యాప్తు

పటాన్‌చెరు, సెప్టెంబర్ 6 (ప్రజావాణి):పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్ పద్మారావునగర్ కాలనీలో యువతి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధనుంజయ్ తన చెల్లెలు మీనా (19)తో కలిసి గత కొంతకాలంగా ఇస్నాపూర్‌లో నివాసం ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు.ఈ నెల 5వ తేదీన అనారోగ్య కారణంగా మీనా డ్యూటీకి వెళ్లకుండా గదిలోనే ఉంది. మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో తన దుస్తులు సర్దుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లింది. సాయంత్రం సుమారు 7.30 గంటలకు ధనుంజయ్ ఇంటికి తిరిగి వచ్చి చూడగా మీనా కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు.దీంతో తన చెల్లెలు ఆచూకీ కనుగొనాలని కోరుతూ ధనుంజయ్ పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన మీనా ఎత్తు సుమారు 4.9 అడుగులు, చామన ఛాయ కలిగి ఉండి, గ్రీన్ కలర్ చుడిదార్ ధరించి ఇంటి నుంచి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పరకాల సీఐని కలిసిన నడికూడ మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి లింగాల తిరుపతి

ప్రజావాణి హన్మకొండ బ్యూరో నవీన్ నడిగూడ ప్రజావాణి సెప్టెంబర్ 6పరకాల, హనుమకొండ: పరకాల పోలీస్ సర్కిల్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్ ను నడికూడ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో సీఐ ప్రవీణ్ కుమార్ విజయవంతంగా రాణించాలని, పరకాల పోలీస్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని లింగాల తిరుపతి ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తూ పోలీసు శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెంపొందించేలా సేవలందించాలని కోరారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ బాధ్యతలు, పరకాల ప్రాంతంలో శాంతిభద్రతల పరిస్థితిపై ఇరువురు పరస్పరం మాట్లాడుకున్నారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ కు లింగాల తిరుపతి మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

కాశీబుగ్గ లోని వెంకటేశ్వర కాలనీ లో అనుమానితులు పై పోలీసు అధికారులు తనిఖీలు చేశారు

- కాశీబుగ్గ సీఐ జి రామకృష్ణ ఆధ్వర్యములో నేర తనిఖీలు చేశారు

పలాస ప్రజావాణి ప్రతినిధి జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు పలాస మున్సిపాలిటీ పరిధిలో నీ వెంకటేశ్వర కాలనీ లో ఆదివారము కాశీబుగ్గ సీఐ. గంధము రామకృష్ణ ఆధ్వర్యములో అనుభూతులను తనిఖీలు చేశారు. ఇందులో కొన్ని వాహనాలు ను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ జి రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో నేరాలను అరికట్టడానికి మరియు అసాంఘిక శక్తుల కదలికలపై నిఘా ఉంచడానికి చర్చ కార్యక్రమము చేపడతామని తెలిపారు. అలాగే ఉంటుందని అనుమానితుల గుర్తింపుకు సంబంధించిన ఎలాంటి గుర్తింపు పత్రాలు లేకుండా చట్టవిరుద్ధంగా నివసిస్తున్న అపరిచిత వ్యక్తులను లేదా పాత నేరస్థులను పట్టుకోవడానికి ఇది ఉపయోగపడుతుందినీ స్పష్టము చేశారు. తనిఖీలుల్లో సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం, అనుమతి లేని ఆయుధాలు లేదా గంజాయి వంటి నిషేధిత పదార్థాలను స్వాధీనం చేసుకోవడం కోసం ఈ సోదాలు చేస్తారు. ప్రజల్లో భరోసా: ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశం ప్రజలను అప్రమత్తం చేయడం కోసము ఇలాంటి నేర తనిఖీలు చేయడం జరుగుతుందని సీఐ జి రామకృష్ణ స్పష్టం చేశారు.

పరకాలకు పూర్వ వైభవం తీసుకురావాలి

- గ్రీన్‌ఫీల్డ్ హైవేతో అభివృద్ధికి కొత్త అవకాశాలు
- పరకాలలో రింగ్‌రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వం, ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి: ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

ప్రజావాణి హనుమకొండ నవీన్ బ్యూరో పరకాల, సెప్టెంబర్ 6: చారిత్రక ప్రాధాన్యత కలిగిన పరకాల పట్టణానికి పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని శాసన మండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పరకాల పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులకు పలు అభివృద్ధి సూచనలు చేశారు.పరకాల మీదుగా వెళ్లనున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే కారణంగా పట్టణం అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయని ఆయన పేర్కొన్నారు. పరకాల ఒక ప్రధాన జంక్షన్‌గా మారే అవకాశం ఉన్న నేపథ్యంలో, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.గ్రీన్‌ఫీల్డ్ హైవే మార్గాన్ని పరకాల అభివృద్ధికి అనుసంధానించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరకాల పట్టణ పరిధిలో లేదా పట్టణానికి అనుసంధానంగా రింగ్‌రోడ్డు ఏర్పాటుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో పరకాల ఎమ్మెల్యే చొరవ తీసుకుని, ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు. గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా రింగ్‌రోడ్డు ఏర్పడితే పట్టణంలో ట్రాఫిక్ సమస్య తగ్గడమే కాకుండా, పరకాల చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో వాణిజ్య, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ఇది దోహదపడుతుందని తెలిపారు.పరకాల పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే పరకాలకు పూర్వ వైభవం తీసుకురావడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, భవిష్యత్ పట్టణ విస్తరణను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

గురువుల సేవలు సమాజానికి మార్గదర్శకం

- మండల విద్యాధికారి టీ. మనోహర్
- షాద్‌నగర్‌లో ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవం
- తెలంగాణ గుర్తిం పు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారం

షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 06 :విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవాన్ని ఆదివారం షాద్‌నగర్‌లోని సాయిరాజా ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 50 పాఠశాలలకు చెందిన 250 మంది ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల నిర్వాహకులు పాల్గొన్నారు. ప్రతి పాఠశాల నుంచి బాలవిహార్, ప్రాథమిక, ఉన్నత పాఠశాల విభాగాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి పురస్కారాలు, జ్ఞాపికలు, ధ్రువపత్రాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి టీ. మనోహర్ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మంచి గురువు విద్యార్థికి కేవలం పాఠ్యాంశాలను మాత్రమే బోధించకుండా క్రమశిక్షణ, విలువలు, బాధ్యత, మంచి వ్యక్తిత్వాన్ని అందిస్తారని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు ఎప్పటికీ ప్రత్యేకమైనవని తెలిపారు.సీనియర్ విద్యావేత్త రాజేందర్ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో సామాజిక మాధ్యమాల ప్రభావం విద్యార్థులపై పెరుగుతున్న నేపథ్యంలో వారికి సరైన దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై మరింత పెరిగిందన్నారు. అంతర్జాల తరగతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సు అందుబాటులోకి వచ్చినప్పటికీ విద్యార్థి మనస్తత్వాన్ని అర్థం చేసుకుని, అతని సామర్థ్యాలను గుర్తించి వ్యక్తిగతంగా ప్రోత్సహించే గురువు స్థానాన్ని ఏ సాంకేతికతా భర్తీ చేయలేదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం విద్యకు సహాయక సాధనం మాత్రమేనని, గురువు మాత్రం విద్యార్థి జీవితానికి మార్గదర్శి అని పేర్కొన్నారు.తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, శారదా ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీవీఎన్ స్వామి మాట్లాడుతూ, విద్యార్థి భవిష్యత్తుకు పునాది వేసే వ్యక్తి గురువు అని అన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. వారి కృషిని గుర్తించి సన్మానించడం ద్వారా మరింత ఉత్సాహంతో పనిచేసేలా ప్రోత్సహించవచ్చని తెలిపారు.సంఘం పట్టణ అధ్యక్షుడు కే. వంశీకృష్ణ మాట్లాడుతూ,విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తించి గౌరవించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు ఉపాధ్యాయుల్లో స్ఫూర్తిని పెంపొందించేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆనంద్, రిజ్వాన్, స్వాతి రెడ్డి, రఫీస్ సుల్తానా, రాజన్, యూనెస్, మధుసూదన్, థామస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటరమణ, కవిత, అంజద్, వీరేష్, జయభార్గవి, అనురాధ, రాజు, కల్పన రెడ్డి, రమణారెడ్డి, నవీన్ కుమార్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు. 40కి పైగా పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, నిర్వాహకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.“గురువు మారితే విద్యార్థి మారుతాడు.. విద్యార్థి మారితే సమాజం మారుతుంది” అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది..

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

- వైసీపీ అనుబంధ విభాగాలన్నీ బలోపేతమవ్వాలి
- వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగంద చురుగ్గా పని చేయాలి
- హామీల అమలులో సీఎం చంద్రబాబు విఫలం
- నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధికి మంగళం
- మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ
- రాష్ట్ర వ్యాప్తంగా వెలుగులోకొస్తున్న డీఎస్సీ అక్రమాలు
- కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు

అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 6 మన ప్రజా వాణి త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చూపుదామని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఇందులో భాగంగా పార్టీ అనుబంధ విభాగాలను బలోపేతం చేస్తున్నామని, యువజన విభాగం కీలక పాత్ర వహించాలని సూచించారు. ఆదివారం సాయంత్రం వైసీపీ జిల్లా కార్యాలయంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నగరంలోని 1, 2, 19, 27, 28, 29, 43, 44, 45, 46, 47, 48 డివిజన్లకు చెందిన యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, వైసీపీ నేతలతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అనంత వెంకటరామిరెడ్డి హాజరై దిశానిర్దేశం చేశారు. ఈరోజు జెన్‌జీ జమానా నడుస్తోందని, యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. నీట్ పేపర్ లీకేజీపై యువత ఉద్యమిస్తే కేంద్ర మంత్రి రాజీనామా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలోనూ మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ నిర్వహించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటిగా డీఎస్సీ స్పోర్ట్ కోటా అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో సీఎం చంద్రబాబు విఫలం చెందారని తెలిపారు. నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతి నెలా నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామని వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సంక్షేమ గురించే ఆలోచిస్తుందని స్పష్టం చేశారు. కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే ప్రభుత్వం అక్రమ కేసులు, అరెస్టులు చేస్తోందని, వీటికి ఎవరూ భయపడొద్దన్నారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు మధ్య తేడాను ప్రజలకు వాస్తవాలతో వివరించాలని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఒకే నోటిఫికేషన్‌తో 1.35 లక్షల సచివాలయ ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి అక్రమాలకు పాల్పడిందని, పైగా ప్రచార ఆర్భాటం చేస్తోందని విమర్శించారు. వైఎస్ జగన్ హయాంలో సంక్షేమ పథకాలను అందిస్తే అంతకంటే ఎక్కువగా ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కష్టపడిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, బ్రీడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు చంద్రమోహన్‌రెడ్డి,ఇసాక్, సంపంగి రామాంజినేయులు, శ్రీనివాసులు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, వైసీపీ నేతలు హనుమంతు, రామచంద్ర,రాజు, నిమ్మల నాగరాజు, నారాయణరెడ్డి,అరవింద్,ప్రసన్న లక్ష్మి, అబ్బాస్, మనోజ్,కుమార్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లోకనాథ్‌రెడ్డి, మణిరాయల్, జిల్లా కార్యదర్శి హర్షవర్ధన్, నగర అధ్యక్షుడు దత్త, ఉపాధ్యక్షుడు వినీత్, ఉదయ్, నగర ప్రధాన కార్యదర్శి మసూద్, మైను, నగర కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

తవణంపల్లిలో దుర్యోధన వధ ఘట్టం ఘనంగా

తవణంపల్లి, సెప్టెంబర్ 6 ప్రజావాణి : తవణంపల్లి మండల కేంద్రంలోని ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో 121వ మహాభారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన వధ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గుడిసె మనసామిశెట్టి, గ్రామస్తులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మాట్లాడుతూ.. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 6వ తేదీ వరకు మహాభారత ఉత్సవాలను వివిధ కార్యక్రమాలతో నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు టీటీడీ కళాకారిణి జి. హేమవతి భాగవతారిణి ఆధ్వర్యంలో మహాభారత హరికథా కాలక్షేపం నిర్వహించినట్లు చెప్పారు.ఆగస్టు 24న మధ్యాహ్నం 3 గంటలకు బకాసుర వధ ఘట్టాన్ని నిర్వహించడంతో పాటు, అదే రోజు రాత్రి నుంచి వరుసగా 14 రోజులపాటు తమిళంలో రాత్రి నాటక ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు. మాదిరెడ్డిపల్లికి చెందిన ఉమామహేశ్వరి నాటిక మండలి కళాకారులు ఈ నాటకాలను ప్రదర్శించారు. మేనేజర్లు ఎం. వినాయక్, సత్యమూర్తి, కె.వి. కుప్పం ఏ.మణి, కె. గణేష్ తదితరుల ఆధ్వర్యంలో నాటక ప్రదర్శనలు అంగరంగ వైభవంగా సాగినట్లు పేర్కొన్నారు.మహాభారత ఉత్సవాల్లో చివరి ఘట్టమైన దుర్యోధన వధను తిలకించేందుకు పరిసర గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంతో మహాభారత ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుడిసె మనసామిశెట్టి, గ్రామస్తులు, యువజన సంఘాల సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

హైదరాబాద్ మొత్తం చుట్టేయడానికి గ్రేటర్ ఆర్టీసీ గుడ్‌న్యూస్ - 15 బస్సు సర్వీసులు ప్రారంభం

హైదరాబాద్ : హైదరాబాద్ మొత్తాన్ని కవర్ చేసేలా గ్రేటర్ ఆర్టీసీ సుదూర బస్సు సర్వీసులను ప్రవేశపెట్టింది. పారిశ్రామిక ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలు, శివారులోని నివాస ప్రాంతాలను అనుసంధానించడానికి 15 సర్వీసులను ప్రారంభించారు. ఈ విధానం వల్ల ప్రయాణికులు ఒకే బస్సులో సగటున 50 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చు. దీనివల్ల రెండు లేదా మూడు సార్లు బస్సులు మారాల్సిన అవసరం ఉండదు. శివారు ప్రాంతాల ప్రజలు ఇప్పుడు గోల్కొండ, చార్మినార్, హుస్సేన్ సాగర్, దుర్గం చెరువు, బొటానికల్ గార్డెన్, శిల్పారామం, బిర్లా మందిర్, చిలుకూరు బాలాజీ ఆలయం వంటి ప్రముఖ ప్రదేశాలను సులభంగా సందర్శించవచ్చు.1. 218ఎ (హయత్ నగర్ నుంచి పటాన్‌చెరు వరకు) : ఈ సర్వీసు హయత్ నగర్, చింతలకుంట, ఎల్బీనగర్ క్రాస్‌రోడ్స్, మలక్‌పేట్, కోఠి, పంజాగుట్ట, కేపీహెచ్?బీ, లింగంపల్లి మీదుగా పటాన్‌చెరుకు వెళుతుంది. ఇది హైదరాబాద్?లోని ప్రధాన రవాణా వ్యవస్థను ఐటీ శివారు ప్రాంతాలతో అనుసంధానించే చాలా సుదీర్ఘమైన మార్గం.2. 156/217 (హయత్ నగర్ నుంచి పటాన్‌చెరు వరకు), 156ఎ/505 (ఎన్?జీవో కాలనీ నుంచి శంకర్ పల్లి వరకు) : ఈ మార్గం తూర్పు హైదరాబాద్‌ను పశ్చిమ ఐటీ హబ్‌తో అనుసంధానిస్తుంది. హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్బీ నగర్, మలక్‌పేట్, కోఠి, లక్డీకాపూల్, మెహదీపట్నం, టోలిచౌకి, గచ్చిబౌలి, హెచ్?సీయూ, లింగంపల్లి, రామచంద్రాపురం మీదుగా ప్రయాణించి పటాన్‌చెరు, అలాగే కొల్లూరు క్రాస్‌రోడ్స్, శంకర్?పల్లికి చేరుకోవచ్చు.3. కొఠా/253వీ (సికింద్రాబాద్ నుంచి చార్మినార్, మహేశ్వరం వరకు) : ఈ బస్సు చార్మినార్, పాత నగరంలోని వివిధ పర్యాటక ప్రదేశాల మీదుగా తన గమ్యస్థానానికి చేరుకుంటుంది. ఇది సికింద్రాబాద్, పాట్నీ, బోట్ క్లబ్, బషీర్‌బాగ్, నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్, అఫ్జల్‌గంజ్, ఫరూఖ్‌నగర్, చంద్రాయణగుట్ట, బర్కాస్, జల్పల్లి క్రాస్‌రోడ్స్, పహాడీషరీఫ్, తుక్కుగూడ మీదుగా ప్రయాణించి చివరకు మహేశ్వరం చేరుకుంటుంది.4. రూట్లు 113వీ/217, 300/316 దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీ నగర్, ఉప్పల్ ప్రాంతాలకు రవాణా సౌకర్యం : ఈ రూట్లు ప్రధానంగా ఉప్పల్, హబ్సిగూడ, తార్నాక, రామంతపూర్, ఎల్బీనగర్ వంటి ప్రాంతాల నుంచి మెహదీపట్నం, గచ్చిబౌలి ఐటీ కారిడార్లకు ప్రయాణికులను చేరవేస్తాయి. ఐటీ ఉద్యోగులకు, పర్యాటకులకు ఉపయోగకరంగా ఉంటాయి.5. రూట్లు 1/25ఎస్/229, 290ఖ/229 : ఈ కంబైన్డ్? రూట్లు సికింద్రాబాద్, అల్వాల్, కొంపల్లి, మేడ్చల్ వైపు ఉన్న ప్రాంతాలను హైదరాబాద్ కేంద్రంతోనూ అలాగే జేబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్, హయత్?నగర్ వంటి తూర్పు ప్రాంతాలతోనూ అనుసంధానిస్తాయి. ఉత్తర, తూర్పు హైదరాబాద్‌లోని ప్రయాణికులకు ఇవి ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయి.కోఠి టూ కొల్లూరు రూట్‌లో 116ఎన్?/220కె, 217/220కె, 218/220కె బస్సులు అందుబాటులో ఉన్నాయి.సికింద్రాబాద్ నుంచి కొల్లూరు రూట్‌లో 10ఎ/220, 219/220ఖ సర్వీసులు నడుస్తాయి.సికింద్రాబాద్, ఘట్‌కేసర్ మధ్య ఆర్టీసీ ప్రత్యక్ష బస్సు సర్వీసును (24దీ/281)

ఇందిరా నగర్ కాలనీ నల్ల పోచమ్మ ఆలయంలో వడి బియ్యం

● కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 6 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి (ప్రజావాణి) బీరప్ప గడ్డ డివిజన్లోని ఇందిరానగర్ కాలనీలో నల్ల పోచమ్మ ఆలయం లో ఏర్పాటు చేసిన వడి బియ్యం కార్యక్రమంలో పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు. అనంతరం కమిటీ సభ్యులు కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ని శాలువాతో సత్కరించి పోచమ్మ ఆలయానికి 30,000/- వేల రూపాయల సొంత నిధులతో బోరు మోటర్ ని ఏర్పాటు చేసినందుకు ఆ నల్ల పోచమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ వారి పై ఉంటాయని తెలుపుతూ, కాలనీకి మరియు నల్ల పోచమ్మ ఆలయానికి పూర్తిగా సహకరిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు కమిటీ సభ్యులు తెలిపారు కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు బాలయ్య సభ్యులు మల్లేష్.రామ్ అన్న , కాలనీ సభ్యులు , భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

కాంగ్రెస్ మాట విని తప్పుడు కేసులు పెడితే వదిలే ప్రసక్తే లేదు.. వడ్డీతో సహా చెల్లిస్తాం:

హైదరాబాద్ : అధికార కాంగ్రెస్ నేతల ఒత్తిళ్లకు లొంగిపోయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోబోమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్ కుమార్ పోలీసు యంత్రాంగాన్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడులో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ హయాంలో 'ఫ్రెండ్లీ పోలీసింగ్'తో పారదర్శకంగా విధులు నిర్వహించిన వ్యవస్థను, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తమ స్వార్థ రాజకీయాల కోసం హింసను ప్రోత్సహించేలా వాడుకుంటోందని తీవ్రంగా ధ్వజమెత్తారు.తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేసిన పువ్వాడ... అధికార పార్టీ నేతల సైగలకు అనుగుణంగా తప్పుడు పనులు చేస్తున్న పోలీసు అధికారుల జాబితా తమ దగ్గర సిద్ధంగా ఉందన్నారు. చట్టాన్ని పక్కనపెట్టి బీఆర్ఎస్ శ్రేణులను వేధిస్తున్న ప్రతీ ఒక్కరికీ భవిష్యత్తులో వడ్డీతో సహా చెల్లిస్తామని ఘాటుగా హెచ్చరించారు. పోలీసులు ఇకనైనా ఏకపక్ష వైఖరిని విడనాడి, నిష్పాక్షికంగా చట్టపరిధిలో పనిచేయాలని సూచించారు.

ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు - రోడ్లపైనే పోతున్న ప్రాణాలు

హైదరాబాద్ : ఫుట్‌పాత్‌లు, రోడ్లపై నుంచి ఆక్రమణలను తొలగించాలని రాష్ట్ర హైకోర్టు మున్సిపల్ అధికారులను గతంలోనే ఆదేశించింది. కేవలం ఆక్రమణలను కూల్చివేయడమే కాకుండా, తిరిగి ఆక్రమణలు జరగకుండా గ్రిల్స్ ఏర్పాటు చేసి ఫుట్ పాత్‌లను పునరుద్ధరించాలని న్యాయ మూర్తులు తన ఆదేశాల్లో పేర్కొన్నారు. అయినా మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తోంది. కోర్టు ఆదేశాలు జారీ చేసినప్పుడు హడావిడిగా చర్యలు చేపట్టడం, తర్వాత ఆ ప్రయత్నాన్ని విరమించడం అధికారులకు అలవాటుగా మారింది.దీనికి ఒక స్పష్టమైన ఉదాహరణ ఏమిటంటే, మూడు నెలల క్రితం జీహెచ్?ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ కార్పొరేషన్లు ప్రారంభించిన ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు గత నెల రోజులుగా నిలిచిపోయాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 13, మే 4, జూన్ 23 తేదీలలో ఫుట్‌పాత్ ఆక్రమణల విషయంలో కోర్టు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసింది. తమ ఆదేశాలు అమలు కాలేదని అధికారుల నుంచి ఎటువంటి స్పందన రాలేదని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.తిరిగి పుట్టుకొస్తున్న ఆక్రమణలు :ఖైరతాబాద్‌లోని షాదాన్ కాలేజీ, చింతల్ బస్తీ మధ్య రోడ్డు ఆక్రమణలను తొలగించి, రోడ్డు అంచుల వరకు సీసీ (సిమెంట్ కాంక్రీట్) రోడ్డు ను నిర్మించినప్పటికీ, క్రమంగా ఆక్రమణలు మళ్లీ కనిపించడం మొదలయ్యాయి.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, రెజిమెంటల్ బజార్ ప్రాంతాలలో, జీహెచ్ఎంసీ అధికారులు ఆక్రమణలను తొలగించిన కొద్ది రోజులకే వాణిజ్య కార్యకలాపాలు మళ్లీ మొదలయ్యాయి. గాంధీ హాస్పిటల్, కాచిగూడ క్రాస్‌రోడ్స్, సుల్తాన్ బజార్ రోడ్డు, పాతబస్తీలోని చార్మినార్, పత్తర్‌గట్టి, చెట్టా బజార్ రోడ్డ వంటి ప్రాంతాలలో గతంలో తొలగించిన దుకాణాలు మళ్లీ వెలిశాయి.రూ.వేలల్లో ఫీజుల వసూలు :అల్వాల్ సర్కిల్ డైరీ ఫామ్ రోడ్?లోని డీ-మార్ట్ జంక్షన్ వద్ద, రోడ్డుపై చిన్న స్టాల్ ఏర్పాటు చేయడానికి రూ. 25,000 చెల్లించాల్సి ఉంటుంది. మొబైల్ కిచెన్ వాహనాన్ని పార్క్ చేయడానికి రూ. 30,000 ఖర్చవుతుంది. అలాగే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు అద్దెగా రూ. 50,000 వసూలు చేస్తున్నారు.మణికొండ, నార్సింగి, పుప్పాల్‌గూడ వంటి ప్రాంతాలలో దుకాణదారులు రోడ్డు స్థలాన్ని అద్దెకు ఇస్తున్నారు. టీ స్టాల్స్, పాన్ షాపులు లేదా తోపుడు బండ్ల కోసం రూ. 15,000 అద్దె వసూలు చేస్తుండగా, మొబైల్ క్యాంటీన్లకు రూ. 30,000 అద్దె విధిస్తున్నారు.అమీర్‌పేటలో ఫుట్‌పాత్ స్థలం ధర ఎక్కువ. అక్కడ టిఫిన్ షాపులు, టీ స్టాల్స్ లేదా పాన్ షాపులను ఏర్పాటు చేయడానికి నెలకు రూ. 30,000 అద్దె వసూలు చేస్తున్నారు.పాదచారులకు ప్రమాదం : రోడ్ల ఆక్రమణల కారణంగా, పాదచారులు ప్రధాన రహదారిపై నడవాల్సి వస్తోంది. దీనివల్ల వారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కొందరు అధికారులు నెలవారీ లంచాలు తీసుకుంటూ ఈ ఆక్రమణలకు సహకరిస్తున్నారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలో రాజకీయ జోక్యం కూడా ఉంది. పేదలకు జీవనోపాధి కల్పిస్తున్నామనే ముసుగులో స్థానిక నాయకులు ఫుట్‌పాత్ స్థలాలను అద్దెకు ఇస్తుంటారు.

హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్

హైదరాబాద్ : కొందరు ట్రాన్స్‌జెండర్లు శుభకార్యాల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి బెదిరింపులు, దోపిడీలను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ప్రత్యేక డ్రైవ్ (స్పెషల్ డ్రైవ్) చేపట్టాలని అన్ని కమిషనరేట్ల సీపీలను ఆదేశించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని చింతల్‌లో ఓ గృహప్రవేశ వేడుకలో ట్రాన్స్‌జెండర్లు రూ. 50,000 డిమాండ్ చేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో డీజీపీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.సెప్టెంబర్ 4న చింతల్ ప్రాంతంలో ఓ కుటుంబం తమ నూతన గృహంలోకి ప్రవేశించేందుకు రాగా, కొందరు ట్రాన్స్‌జెండర్లు వారిని అడ్డుకున్నారు. ఇంట్లోకి వెళ్లాలంటే రూ. 50,000 ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. అంత మొత్తం ఇచ్చుకోలేమని బాధితులు చెప్పినా వినకుండా అసభ్యంగా ప్రవర్తించి, శాపనార్థాలు పెట్టారని బాధితురాలు వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించడంతో, ఇలాంటి వసూళ్ల దందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు పోలీసులను కోరారు.ఈ ఘటనపై స్పందించిన డీజీపీ సీవీ ఆనంద్, ఇటీవల కాలంలో ఇలాంటి ఫిర్యాదులు తన దృష్టికి వస్తున్నాయని అంగీకరించారు. తాను హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి బెగ్గింగ్ రాకెట్లు, బలవంతపు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నియంత్రించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ అదే తరహా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.అదే సమయంలో, ట్రాన్స్‌జెండర్ల జీవనోపాధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని డీజీపీ ప్రస్తావించారు. ప్రభుత్వ చొరవతో ఎందరో ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు పొంది ఎలాంటి ఫిర్యాదులు లేకుండా మంచి పేరు తెచ్చుకుంటున్నారని ఆయన వివరించారు.

ఈశ్వర్ సాయి వ్యవహారం.. ఆత్మహత్యాయత్నం చేసిన ఫోక్ డ్యాన్సర్ మాధురి రాథోడ్

హైదరాబాద్ : ప్రముఖ జానపద కళాకారిణి మాధురి రాథోడ్ ఆత్మహత్యకు యత్నించడం తీవ్ర కల కలం రేపింది. మరో జానపద గాయకుడు ఈశ్వర్ సాయిపై తాను చేసిన ఫిర్యాదు విషయంలో న్యాయం జరగడం లేదన్న తీవ్ర మనస్తాపంతో ఆమె ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్ని ంచగా, కుటుంబసభ్యులు సకాలంలో గమనించి, తలుపులు పగలగొట్టి ఆమెను రక్షించారు. ఈశ్వర్ సాయి తనను పెళ్లి పేరుతో మోసం చేసి, శారీరకంగా వాడుకుని, ఆ తర్వాత వేధించాడని మాధురి రాథోడ్ గతంలోనే హైదరాబాద్‌లోని నర్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా, ఏఐ టెక్నాలజీతో మార్ఫింగ్ వీడియోలు సృష్టించి తన పరువుకు భంగం కలిగించాడని ఆమె తన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఈశ్వర్ సాయిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 69 కింద కేసు నమోదు చేశారు. అయితే, అతను పరారీలో ఉన్నాడని పోలీసులు చెబుతుండగా, అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు ఈశ్వర్ సాయి తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం.ఇదే వ్యవహారంలో మరో కోణం కూడా ఉంది. ఈశ్వర్ సాయి భార్య శరణ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పోలీస్ స్టేషన్‌లో మాధురిపై ఫిర్యాదు చేశారు. ఒక హోటల్‌లో ఉన్న ఈశ్వర్ సాయి, మాధురి వద్దకు తాను వెళ్లగా, తనపై దాడి చేసి ఐఫోన్ లాక్కున్నట్లు ఆమె ఆరోపించారు. ఈ ఘటనపై కూడా పోలీసులు విచారణ జరుపుతున్నారు. మొత్తం మీద మాధురి ఫిర్యాదు, శరణ్య ఫిర్యాదులపై పోలీసుల దర్యాప్తు పూర్తయితేనే ఈ వివాదంలోని వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.

స్మార్ట్ రేషన్ కార్డుల కోసం జనం పరేషాన్

కరీంనగర్ టౌన్: స్మార్ట్ రేషన్‌కార్డుల్లోని తప్పులను చూసి జనం తలలు పట్టుకుంటున్నారు. జిల్లాలో 3,21,740 మందికి స్మార్ట్‌రేషన్‌కార్డులను పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతోంది. మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో కార్డుల పంపిణీ ప్రక్రియ చిన్నచిన్న ఇబ్బందులతో సాగుతుంటే, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. నగరంలోని 66 డివిజన్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగంలోని జవాన్లకు అప్పగించి రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకున్నారు.పాత రేషన్‌కార్డుల మాదిరిగా కుటుంబ యజమానురాలి పేరుతోపాటు ఇంటి నంబరు, కాలనీ పేరు, షాపు నెంబరుతో కార్డులు తయారుచేస్తే బాగుండేదని లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు. ఈసారి మూడు నెలల కోటా బియ్యం మొత్తం పంపిణీ చేశారని, మూడు నెలల తర్వాత కొత్త కార్డు ఉంటేనే బియ్యం ఇస్తారా లేదా, ఒక వేళ కార్డు ఇవ్వకుంటే తమ పరిస్థితి ఏమిటని లబ్ధిదారులు ఆందోళన చెందుతు న్నారు. ఇప్పటి వరకు నగరంలోని కొన్ని డివిజన్లలోనే స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ జరుగుతోంది.కొన్ని చోట్ల అసలు ఎప్పుడు, ఎవరు, ఎక్కడ పంపిణీ చేస్తారో, వార్డు కార్యాలయాల్లో ఇస్తారో, ఇంటింటికి తెచ్చి ఇస్తారో తెలియక ప్రజలు అయోమ యానికి గురవుతున్నారు. కొందరు కార్పొ రేటర్లు వారి సమీప డివిజన్లలోని జవాన్లందరిని పిలి పించి దుకాణాల వారీగా విభజించి పంపిణీ చేస్తు న్నారు. కొన్ని చోట్ల అసలు కార్పొరేటర్లు పట్టించు కోకుండా జవాన్ల వద్దకు వెళ్లాలని చెబు తుండడంతో రేషన్‌కార్డుల పంపిణీ గందరగోళంగా మారింది.

హైదరాబాద్‌లో కాంగ్రెస్ 'మహాధర్నా'.. ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్,: హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద కాంగ్రెస్ నిర్వహిస్తున్న 'మహాధర్నా' బహిరంగ సభ దృష్ట్యా పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి.నగరంలోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద కాంగ్రెస్ నిర్వహిస్తున్న 'మహాధర్నా' బహిరంగ సభ దృష్ట్యా పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ క్రమంలో వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలలో మళ్లించాలని ఆదేశాలు జారీ చేశారు.ధర్నాలో భాగంగా కాంగ్రెస్ శ్రేణులు ధర్నాచౌక్ నుంచి ఇందిరా పార్క్ క్రాస్ రోడ్స్, ఆర్కే మఠం, కట్టమైసమ్మ స్లిప్ రోడ్డు మీదుగా ట్యాంక్ బండ్‌లోని పాత అంబేద్కర్ విగ్రహం వరకూ పాదయాత్ర చేయనున్నారు. ఈ క్రమంలో ధర్నా చౌక్, ఇందిరా పార్క్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, బషీర్‌బాగ్, లిబర్టీ, సచివాలయం, బీజేఆర్ విగ్రహం, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉన్నట్లు పోలీసు లు తెలిపారు.ఈ నేపథ్యంలో వాహనదారుల కోసం నగర ట్రాఫిక్ విభాగం ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసింది. నల్లకుంట నుంచి స్టీల్ బ్రిడ్జి మీదుగా కట్టమైసమ్మ వైపు వెళ్లే వాహనాలను అజామాబాద్ క్రాస్ రోడ్స్ వద్ద వీఎస్టీ వైపు మళ్లించనున్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ నుంచి ఇందిరా పార్క్ వైపు వెళ్లే వాహనాలను అశోక్ నగర్ క్రాస్ రోడ్స్ వద్ద హిమాయత్‌నగర్ స్ట్రీట్ నంబర్ 8 లేదా బాకారం బ్రిడ్జ్, కవాడిగూడ వైపు మళ్లిస్తారు. కర్బలా మైదాన్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వెళ్లే వాహనాలను సెయిలింగ్ క్లబ్ వద్ద కవాడిగూడ, గాంధీనగర్ టీ-జంక్షన్, డీబీఆర్ మిల్స్, లోయర్ ట్యాంక్ బండ్ వైపు మళ్లించనున్నారు. బీజేఆర్ విగ్రహం వైపు నుంచి పాత అంబేద్కర్ విగ్రహం, ట్యాంక్ బండ్ వెళ్లే వాహనాలను లిబర్టీ టీ-జంక్షన్ వద్ద హిమాయత్‌నగర్ వైపు, హిమాయత్‌నగర్ నుంచి అంబేద్కర్ విగ్రహం లేదా సెక్రటేరియట్ వైపు వచ్చే వాహనాలను బషీర్‌బాగ్ క్రాస్ రోడ్స్, ట్రాఫిక్ పోలీస్ కాంప్లెక్స్ వైపు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ నుంచి లిబర్టీ వైపు వెళ్లే వాహనాలను పాత అంబేద్కర్ జంక్షన్ మీదుగా అప్పర్ ట్యాంక్ బండ్ వైపు మళ్లించనున్నారు.

ముంబై ఇండియన్స్ సంచలన నిర్ణయం.. హార్దిక్ పాండ్యా సహా 8 మందికి గుడ్‌బై..?

2020లో చివరిసారిగా ఐపీఎల్ టైటిల్ గెలిచిన ముంబయి ఇండియన్స్ ఆ తర్వాతి ఆరు సీజన్లలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం, 2026 సీజన్‌లో ముంబై తొమ్మిదో స్థానంలో నిలిచింది. దీంతో వచ్చే సీజన్‌కు ముందు జట్టును పునర్నిర్మించే ఆలోచనలో ఫ్రాంచైజీ ఉందొచ్చనే అంచనాలు పెరిగాయి. ఐపీఎల్ 2027 రిటెన్షన్ జాబితా ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అయినా కోర్ ఆటగాళ్లలో కొందరిని కొనసాగించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, తిలక్ వర్మతో పాటు రియాన్ రికెల్టన్, విల్ జాక్స్, నామన్ ధీర్, కార్బిన్ బోష్, మిచెల్ సాంట్నర్, అల్లా గజన్‌ఫర్ పేర్లు రిటెన్షన్ రేసులో ఉన్నట్లు సమాచారం.హార్దిక్ పాండ్యా విషయంలో ఏం జరగొచ్చు?హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపైనే ఇప్పుడు పెద్ద చర్చ జరుగుతోంది. 2024 నుంచి ముంబై కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న హార్దిక్ వచ్చే సీజన్‌లో మరో ఫ్రాంచైజీకి వెళ్లే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. ఆయనను ట్రేడ్ చేయడం లేదా నేరుగా విడుదల చేయడం జరిగే ప్రస్తావిస్తున్నారు.ఎక్కువమంది చదివినది: 59 ఫోర్లు, 1 సిక్స్.. ఒకే ఇన్నింగ్స్‌లో 451 పరుగులతో బీభత్సం.. ప్రపంచ రికార్డ్‌నే షేక్ చేసిన దిగ్గజాలు..!ఒకే ఇన్నింగ్స్‌లో 451 పరుగులు.. ప్రపంచ రికార్డ్‌నే షేక్ చేశారుగాహార్దిక్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ ముందంజలో ట్రెంట్ బౌల్ట్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, రాబిన్ మింజ్, దానిష్ మాలేవార్ పేర్లు కూడా విడుదలయ్యే ఆటగాళ్ల జాబితాలో వినిపిస్తున్నాయి.ఈ మార్పులతో వేలానికి ముందు ముంబై పర్స్ విలువ పెంచుకోవాలని చూస్తున్నట్లు అంచనా. తద్వారా అవసరమైన స్థానాల్లో కొత్త ఆటగాళ్లను తీసుకునే అవకాశం ఉంటుంది.ముంబయి ఇండియన్స్ రిటెన్షన్ లిస్ట్ ఇంకా అధికారికంగా రాలేదు. అయినా హార్దిక్ పాండ్యా సహా ఎనిమిది మంది విడుదలయ్యే అవకాశాలపై వస్తున్న గ్స్, లక్నో సూపర్ జెయింట్స్ కూడా ఆసక్తి చూపే జట్లుగా పేర్కొంటున్నారు. అయితే తుది నిర్ణయం ఫ్రాంచైజీల అధికారిక ప్రకటనల తర్వాతే స్పష్టమవుతుంది.మరో ఏడుగురిపైనా వేటు?హార్దిక్‌తో పాటు క్వింటన్ డి కాక్, ట్రెంట్ బౌల్ట్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, రాబిన్ మింజ్, దానిష్ మాలేవార్ పేర్లు కూడా విడుదలయ్యే ఆటగాళ్ల జాబితాలో వినిపిస్తున్నాయి.ఈ మార్పులతో వేలానికి ముందు ముంబై పర్స్ విలువ పెంచుకోవాలని చూస్తున్నట్లు అంచనా. తద్వారా అవసరమైన స్థానాల్లో కొత్త ఆటగాళ్లను తీసుకునే అవకాశం ఉంటుంది.ముంబయి ఇండియన్స్ రిటెన్షన్ లిస్ట్ ఇంకా అధికారికంగా రాలేదు. అయినా హార్దిక్ పాండ్యా సహా ఎనిమిది మంది విడుదలయ్యే అవకాశాలపై వస్తున్న అంచనాలు నిజమైతే.. ఐపీఎల్ 2027 (ఫ్రూ 2027)కి ముందు ముంబై జట్టు రూపమే

ఎంత జీతం ఉంటే బ్యాంకులు ఈజీగా పర్సనల్ లోన్స్ ఇస్తాయి..? ఈ రూల్స్ గురించి తెలుసుకోండి..

అత్యవసర ఆర్థిక అవసరాలు ఏర్పడినప్పుడు అందరికీ టక్కున గుర్తొచ్చేది పర్సనల్ లోన్. ఎలాంటి ఆస్తులు లేదా పూచీకత్తు సమర్పించాల్సిన అవసరం లేకపోవడంతో లోన్ తీసుకునేవారి సంఖ్య ఎక్కువైంది. అయితే దరఖాస్తు చేసిన వెంటనే బ్యాంకులు అంత ఈజీగా రుణాలు మంజూరు చేయవు. ముఖ్యంగా రికవరీకి ఎలాంటి హామీ ఉండదు కాబట్టి దరఖాస్తుదారుడి తిరిగి చెల్లించే సామర్థ్యంపై బ్యాంకులు కఠినమైన తనిఖీలు నిర్వహిస్తాయి. క్రెడిట్ స్కోర్, వయస్సు, ఉద్యోగ స్థిరత్వంతో పాటు ప్రధానంగా కనీస నెలవారీ ఆదాయం, డెట్ టు ఇన్‌కమ్ రేషియోను బ్యాంకులు ప్రామాణికంగా తీసుకుంటాయి.అసలు ణు× నిష్పత్తి అంటే ఏమిటి? ఇది ఎందుకు కీలకం?వ్యక్తిగత రుణం మంజూరు ప్రక్రియలో రుణ-ఆదాయ నిష్పత్తి అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది. ఒక వ్యక్తి సంపాదిస్తున్న నెలవారీ ఆదాయంలో ఇప్పటికే ఉన్న పాత రుణాల జువీ×లు చెల్లించడానికి ఎంత శాతం వెళ్తోందో లెక్కించే విధానమే ఈ ణు×. ఉదాహరణకు.. ఒక వ్యక్తి నెలవారీ జీతం రూ.50,000 ఉండి, అతను ఇప్పటికే ఉన్న రుణాల కోసం నెలకు రూ.12,500 ఈఎంఐ చెల్లిస్తుంటే, అతని ణు× నిష్పత్తి 25శాతంగా లెక్కించబడుతుంది. సాధారణంగా ణు× నిష్పత్తి 35శాతం లేదా అంతకంటే తక్కువ ఉంటే బ్యాంకులు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే లోన్ మంజూరు చేస్తాయి. 40 నుంచి 45శాతం ణు× ఉంటేలి కొన్ని బ్యాంకులు రుణం ఇచ్చేందుకు అంగీకరించినా.. కో-అప్లికెంట్ లేదా గ్యారెంటర్‌ను పెట్టాలని కోరడం, లోన్ మొత్తం తగ్గించడం లేదా కాలపరిమితిని పెంచడం వంటి కఠిన షరతులు విధిస్తాయి.ప్రముఖ బ్యాంకుల్లో కనీస ఆదాయ పరిమితులుపర్సనల్ లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి వివిధ బ్యాంకులు నిర్దేశించిన కనీస నెలవారీ జీత ప్రమాణాలు ఇలా ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బవరిగణనలోకి తీసుకుంటారు.యాక్సిస్ బ్యాంకులో ఇప్పటికే ఖాతా ఉన్నవారికి కనీస పరిమితి రూ.15,000. కొత్త కస్టమర్లకు అయితే కనీసం రూ.25,000 ఉండాలి.కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రస్తుత కస్టమర్లకు రూ.25,000, ఇతర బ్యాంక్ ఖాతాదారులకు రూ.30,000. అదే కోటక్ ఉద్యోగులైతే రూ.20,000 కనీస జీతం ఉండాలి.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రభుత్వ, రక్షణ రంగ ఉద్యోగులకు కనీస వేతనం రూ.20,000. కార్పొరేట్ ఉద్యోగులకు కనీస జీత పరిమితి రూ.25,000 గా నిర్ణయించారు.కేవలం అధిక జీతం ఉండటమే కాకుండా, గతంలో తీసుకున్న ఈఎంఐల భారం తక్కువగా ఉన్నప్పుడే ఎక్కువ మొత్తం పర్సనల్ లోన్ తక్కువ వడ్డీకే లభించే అవకాశం ఉంటుంది. అందుకే లోన్ కోసం అప్లై చేసేముందే మీ సిబిల్ స్కోర్, నెలవారీ ఈఎంఐల శాతాన్ని ఒకసారి సరిచూసుకోవడం మంచిది.

భారత్ చేతిలో ఘోర పరాభవం

.. పాకిస్థాన్ మహిళల జట్టు చరిత్రలోనే చెత్త రికార్డు దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో శనివారం జరిగిన మహిళల ఆసియా కప్ 2026 గ్రూప్-ఎ మ్యాచ్‌లో భారత బౌలర్లు చారిత్రక విజయాన్ని నమోదు చేశారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను కేవలం 55 పరుగులకే కుప్పకూల్చి, తమ ఆధిపత్యాన్ని సగర్వంగా చాటుకున్నారు. మహిళల ఆసియా కప్ తొమ్మిదో మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు తీవ్ర నిరాశపరిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆ జట్టు భారత కచ్చితమైన బౌలింగ్ దాటికి తాళలేక 18.1 ఓవర్లలో 55 పరుగులకే ఆలౌట్ అయింది. అంతర్జాతీయ టీ20 క్రికెట్ చరిత్రలోనే పాకిస్థాన్ మహిళల జట్టుకు ఇదే అత్యంత తక్కువ స్కోరు కావడం గమనార్హం. గతంలో 2024 టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌పై చేసిన 56 పరుగుల రికార్డును అధిగమించి, ఈ మ్యాచ్ ద్వారా సరికొత్త చేదు జ్ఞాపకాన్ని మూటగట్టుకుంది.ఇన్నింగ్స్ ఆరంభంలో పాకిస్థాన్ ఓపెనర్లు వికెట్ నష్టపోకుండా మొదటి నాలుగు ఓవర్లలో 23 పరుగులు చేసి ఫర్వాలేదనిపించారు. అయితే తొలి ఓవర్ బౌలింగ్‌కు వచ్చిన భారత స్టార్ ఆల్‌రౌండర్ షెఫాలీ వర్మ వెంటనే వికెట్ తీసి విచ్ఛిన్నానికి నాంది పలికింది. పవర్‌ప్లే ముగిసే సమయానికి పాకిస్థాన్ 23/0 నుంచి 29/3 వికెట్లు కోల్పోయి తీవ్ర ఒత్తిడిలో పడింది. అక్కడి నుంచి భారత స్పిన్ విభాగానికి తిరుగులేకుండా పోయింది.పవర్‌ప్లే తర్వాత భారత స్పిన్నర్లు దీప్తి శర్మ, ప్రేమా రావత్, శ్రీ చరణి మైదానంలో వికెట్ల పండగ చేసుకున్నారు. వీరి ధాటికి పాకిస్థాన్ స్కోరు 27/0 నుంచి ఒక్కసారిగా 35/6కి పడిపోయింది. ఉమ్మా-ఎ-హానీ, ఐమన్ ఫాతిమా కొంతసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ, ఒక రనౌట్ రూపంలో వారి పోరాటం ముగిసింది. ఆఖరి వరుస బ్యాటర్లు కూడా క్యూ కట్టడంతో పాక్ ఇన్నింగ్స్ 55 పరుగుల వద్దే ముగిసింది.భారత్‌పై నమోదైన ఐదో అత్యల్ప స్కోరుపాకిస్థాన్ నమోదు చేసిన 55 పరుగుల స్కోరు వారికి ఆల్-టైమ్ లోయెస్ట్ కాగా, భారత మహిళల జట్టుపై ప్రత్యర్థులు చేసిన ఐదో అత్యల్ప స్కోరుగా నిలిచింది. ఈ జాబితాలో 2018లో క?చిలాలంపూర్‌లో భారత్‌పై 27 పరుగులకే ఆలౌట్ అయిన మలేషియా అగ్రస్థానంలో ఉండగా, థాయిలాండ్ (37 పరుగులు), బంగ్లాదేశ్ (51, 54 పరుగులు) తదుపరి స్థానాల్లో ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో థాయిలాండ్‌పై విజయం సాధించి ఆసియా కప్‌లోకి అడుగుపెట్టిన పాకిస్థాన్‌కు, భారత్ చేతిలో ఎదురైన ఈ ఘోర పరాభవం కోలుకోలేని దెబ్బగా మారింది.

కేవలం రూ.50 వేలు ఖర్చు పెడితే చాలు నెలకు రూ.60 వేల సంపాదన.

వ్యాపారం అంటే లక్షలు, కోట్లతో కూడుకున్న పని అని చాలామంది పొరపాటు పడుతుంటారు. మీరు బిజినెస్ స్టార్ట్ చేయాలంటే లక్షలు, కోట్లు అవసరం లేదు. తక్కువ పెట్టుబడితో మొదలుపెట్టగలిగే వ్యాపారాలు చాలానే ఉన్నాయి. మీ దగ్గర రూ.50 వేలు ఉన్నా మంచి వ్యాపారం ప్రారంభించి అధిక ఆదాయం పొందవచ్చు. సరైన ప్లానింగ్ తెలివి, హార్డ్ వర్డ్ చేసే తత్వం ఉంటే బాగా డబ్బులు సంపాదించవచ్చు. బిజినెస్ స్టార్ట్ చేసిన తక్కువ సమయంలోనే డబ్బులు మీ చేతిలోకి వస్తాయి. రూ.50 వేలలో మొదలుపెట్టగలిగే ఐదు బెస్ట్ బిజినెస్‌ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

హోమ్ ఫుడ్ బిజినెస్

ఫుడ్ బిజినెస్ చేయాలంటే రూమ్ అవసరం లేదు. కేవలం మీ వంటిట్లోనే ఆహార పదార్థాలు వండి విక్రయించవచ్చు. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులకు మీరు విక్రయించి డబ్బులు సంపాదించవచ్చు. రోజుకు మీరు 30 నుంచి 50 మందికి అందించినా నెలకు రూ.60 వేల వరకు సంపాదించవచ్చు. ఖర్చులు పోను మీకు రూ.30 వేల వరకు మిగులుతాయి. అయితే కిరాణా సరుకులకు రూ.15 వేలు, ప్యాకింగ్ మెటీరియల్స్‌కు రూ.10 వేలు, డెలివరీ రూ.15 వేలు ఖర్చు అవుతుంది. ఇక వంట పాత్రలకు రూ.10 వేలు అవుతుంది. రూ.50 వేల ఖర్చుతో మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేయవచ్చు.

ఇక మొబైల్ యాక్సెసరీస్ విక్రయం

మొబైల్ ఛార్జర్లు, ఇయర్ ఫోన్లు, పవర్ బ్యాంక్, టెంపర్డ్ గ్లాస్ వంటివి విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు. ఎక్కువగా విక్రయాలు జరిగితే నెలకు రూ.25 నుంచి రూ.40 వేల వరకు మీరు సంపాదించవచ్చు. స్టాక్ ఖర్చు రూ.35 వేలు, షెల్ఫ్ రూ.10 వేలు, ప్రచారానికి రూ.5 వేలు ఖర్చు అవుతుంది.

ప్రింటింగ్, జిరాక్స్

జారాక్స్, లామినేషన్, కలర్ ప్రింట్, స్పైరల్ బైండింగ్ వంటి వాటి ద్వారా మీరు డబ్బులు సంపాదించవచ్చు. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసుల దగ్గర మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేస్తే డబ్బులు ఎక్కువగా వస్తాయి. నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సంపాదించవచ్చు. ప్రింటర్‌కు రూ.20 వేలు, కంప్యూటర్ రూ.20 వేలు, పేపర్, ఇంక్ రూ.10 వేలు ఖర్చు అవుతుంది.

నేచురల్ ప్రొడక్ట్స్ అమ్మకం

రాగి పిండి, కారం పొడి, సజ్జ పిండి, పసుపు, ఆర్గానిక్ బెల్లం, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ వంటి వాటివి విక్రయించే ఆదాయ పొందవచ్చు.

కప్ టీమిండియా గెలిచినా.. పట్టుకెళ్లేది మాత్రం పాకిస్థానోడే! ఎందుకిలా..?

ఉమెన్స్ ఆసియా కప్ 2026 తుది దశకు చేరుకుంటున్న నేపథ్యంలో క్రికెట్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలోని భారత మహిళల జట్టు వరుస విజయాలతో దూసుకెళ్తోంది. లీగ్ దశలోనే మూడు విజయాలు నమోదు చేసి సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్న టీమిండియా.. ప్రస్తుతం టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా కనిపిస్తోంది. అయితే ఆటతో పాటు సెప్టెంబర్ 13న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనున్న ట్రోఫీ ప్రదానోత్సవంపైనా ఆసక్తి పెరుగుతోంది.ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఫైనల్‌కు ముఖ్య అతిథిగా హాజరై విజేత జట్టుకు ట్రోఫీ అందించే అవకాశం ఉందన్న వార్తలు ఈ చర్చకు కారణమయ్యాయి. ఒకవేళ భారత మహిళల జట్టు ఫైనల్‌కు చేరుకుని టైటిల్ సాధిస్తే.. నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ స్వీకరిస్తుందా లేదా అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఈ సందేహాలకు గత ఏడాది జరిగిన పురుషుల టీ20 ఆసియా కప్ పరిణామాలే నేపథ్యంగా నిలిచాయి. ఫైనల్లో పాకిస్థాన్‌పై విజయం సాధించిన సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు టైటిల్ గెలుచుకుంది. అయితే ఆ సమయంలో నఖ్వీ చేతుల మీదుగా విజేత ట్రోఫీ, పతకాలు స్వీకరించేందుకు భారత జట్టు నిరాకరించింది. ఆటగాళ్లు వ్యక్తిగత అవార్డులు మాత్రమే తీసుకుని, ప్రధాన ట్రోఫీ ప్రదాన కార్యక్రమానికి దూరంగా ఉన్నారు.ఈ పరిణామంతో నఖ్వీ ట్రోఫీని తీసుకుని స్టేడియం నుంచి వెళ్లిపోయారు. అనంతరం ఆ ట్రోఫీని తిరిగి పొందేందుకు బీసీసీఐ ప్రయత్నించినప్పటికీ, అది ఏసీసీ వద్దే ఉందన్న సమాచారం వెలువడింది. ఇప్పుడు మహిళల టోర్నీలో భారత్ ఫైనల్ చేరితే ఇదే తరహా పరిస్థితి మరోసారి ఎదురవుతుందా అనే చర్చ మొదలైంది. అయితే ప్రస్తుతం భారత మహిళల జట్టు ఇంకా ఫైనల్ బెర్త్‌ను అధికారికంగా ఖరారు చేసుకోలేదు. ఒకవేళ టైటిల్ పోరులో విజయం సాధిస్తే.. ట్రోఫీ ప్రదానోత్సవంలో భారత ఆటగాళ్లు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ అంశంపై అధికారికంగా భారత జట్టు లేదా బీసీసీఐ నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడలేదు.

పోస్టాఫీసులో టాప్ 5 సేవింగ్స్ స్కీమ్ గురించి మీకు తెలుసా..?

ఆర్థిక భద్రత, వృద్ధి కోసం ప్రభుత్వ మద్దతుగల, సురక్షితమైన పెట్టుబడి ఎంపికలు ఎల్లప్పుడూ ప్రాధాన్యతను పొందుతాయి. పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను అందిస్తుంది. ఇవి పౌరులకు సంపదను పెంపొందించుకోవడా నికి, పన్ను ప్రయోజనాలను పొందడానికి, స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి, భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి సహాయపడతాయి. ఈ వ్యాసం టాప్ 5 పోస్ట్ ఆఫీస్ పథకాలను వివరంగా తెలుసుకుం దాం. అందులో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ , కిసాన్ వికాస్ పత్ర , సుకన్య సమృద్ధి యోజన , పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ , సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ ్రూాఖీ అనేది 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. ఈ ఖాతా ను బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఎవరైనా భారతీయ పౌరులు తెరవవచ్చు (ఎన్ఆర్ఐలు మినహా). ఇది సంవత్సరానికి కనీసం రూ.500 నుండి గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. ప్రస్తుత వడ్డీ రేటు సాధారణంగా 7.1% ఉంటుంది. పీపీఎఫ్ ముఖ్యమైన ప్రయోజనం ట్రిపుల్ ఈ (ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్) పన్ను ప్రయోజనం. సెక్షన్ 80జ కింద రూ.1,50,000 వరకు పెట్టుబడులకు పన్ను మినహాయింపు లభిస్తుంది. సంపాదించిన వడ్డీ, అలాగే మెచ్యూరిటీ మొత్తం పూర్తిగా పన్ను రహితం. 15 సంవత్సరాల తర్వాత, రూ.1,50,000 వార్షిక పెట్టుబడితో రూ.40 లక్షలకు పైగా రాబడిని పొందవచ్చు. 4వ ఆర్థిక సంవత్సరం నుండి రుణాలు తీసుకోవచ్చు. 6వ ఆర్థిక సంవత్సరం నుండి పాక్షిక ఉపసంహరణలు అనుమతి ఉంటుందీ పథకం మీ పెట్టుబడిని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఉంటుంది. కనీస పెట్టుబడి రూ.1,000, గరిష్ట పరిమితి లేదు. ప్రస్తుత వడ్డీ రేటు 7.5% కాగా, పెట్టుబడి మొత్తం 115 నెలల్లో రెట్టింపు అవుతుంది. ఈ పథకం 80జ పన్ను ప్రయోజనం కిందకు రాదు. సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. దీర్ఘకాలికంగా తమ డబ్బు రెట్టింపు కావాలనుకునే వారికి ఖఎూ ఒక ఆకర్షణీయమైన ఎంపిక.3. సుకన్య సమృద్ధి యోజన 1, జూలై 1, అక్టోబర్ 1, జనవరి 1న) నేరుగా పెట్టుబడిదారుడి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఉదాహరణకు రూ.30 లక్షల పెట్టుబడిపై ప్రతి మూడు నెలలకోసారి రూ.61,500 వడ్డీ లభిస్తుంది. సెక్షన్ 80జ కింద పన్ను ప్రయోజనాలు కూడా అందు బాటులో ఉన్నాయి, కానీ సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. ఈ పోస్ట్ ఆఫీస్ పథకాలు వివిధ ఆర్థిక అవసరాలు, వయస్సు వర్గాలకు అనుగుణంగా రూపొందించారు. పెట్టుబడిదారులు తమ లక్ష్యాలు, రిస్క్ ు సరిపోయే పథకాన్ని ఎంచుకోవడా నికి ప్రతి పథకం లక్షణాలను జాగ్రత్తగా పరిశీలించాలి.

ఆడపిల్లలంటే ఆట వస్తువులు కాదు.. అలా చూస్తే ఒప్పుకోను

కయాదు లోహర్

ప్రదీప్ రంగనాథన్ నటించిన 'డ్రాగన్' చిత్రంతో హీరోయిన్ కయాదు లోహర్ మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతకు ముందుకు ఈ అమ్మడు తెలుగులో అల్లూరి అనే సినిమా చేసింది. కానీ ఆ సినిమా పెద్దగా ఆకట్టుకుకొలేదు. ఇక ఈ చిన్నది ఛంకీ సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ను ఆకట్టుకుంది. కానీ ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు. ప్రస్తుతం ఆమె తమిళం, తెలుగు చిత్రసీమలలో చాలా బిజీగా ఉంది. సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. మరోవైపు తెలుగులోనూ బ్యాక్ టూ బ్యాక్ అవకాశాలు అందుకుంటుంది. ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని నటిస్తున్న ది ప్యారడైజ్ సినిమాలో కాయదు హీరోయిన్ గా నటిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా కయాదు లోహర్ చేసిన కొన్ని కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సినిమాల్లో ఆడవాళ్లను చూపించే విధానంపై కయాదు లోహర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు.సినిమాల్లో మహిళలను కేవలం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించే ఐటెమ్ లా చూపించే ధోరణిని తాను ఒప్పుకోనని తేల్చి చెప్పింది కాయదు. స్పష్టం చేశారు యంగ్ హీరోయిన్ కయాదు లోహర్. కథ, పాత్ర డిమాండ్ చేస్తే పరిమితులకు లోబడి నటించడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, కేవలం లైమ్ లైట్ కోసమో లేదా సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడానికో అసభ్యకరమైన సన్నివేశాల్లో నటించే ఆలోచన తనకు అస్సలు లేదని చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.అస్సాంలహీరోయిన్ కయాదు లోహర్. కథ, పాత్ర డిమాండ్ చేస్తే పరిమితులకు లోబడి నటించడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, కేవలం లైమ్ లైట్ కోసమో లేదా సోషల్‌లో పుట్టి పెరిగినా దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో సత్తా చాటుతోంది కాయదు లోహర్. తన అందం, అభినయంతో కుర్రకారులో క్రేజ్ తెచ్చుకుందీ ముద్దుగుమ్మ. మోడలింగ్ తో కెరీర్ మొదలు పెట్టిన కాయదు లోహర్. 'టైమ్స్ ఫ్రెష్ ఫేస్' పోటీల్లో విజేతగా నిలిచి అందరి దృష్టినీ ఆకర్షించిన కయాదు ఆ తర్వాత నటనారంగం వైపు అడుగులు వేశారు. కన్నడలో 'ముగిల్‌పేటే' చిత్రంతో కెరీర్ ప్రారంభించింది ఈ ముద్దుగుమ్మ ..

ఆ రోజు షూటింగ్ లో ఒక్కరు కూడా నన్ను పేరుపెట్టి పిలవలేదు.

ప్రముఖ నటుడు సాయి కుమార్ తన సినీ ప్రస్థానాన్ని, అగ్రతారలు అలాగే దిగ్గజ దర్శకులతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. ముఖ్యంగా సూపర్ స్టార్ కృష్ణ గారితో తన తండ్రికి ఉన్న సంబంధాన్ని, తానూ కృష్ణ గారితో కలిసి పనిచేసిన మధురానుభూతులను పంచుకున్నారు. తన తండ్రి, కృష్ణ గారు, శోభన్ బాబు గారు వంటి వారు దాదాపు ఒకే సమయంలో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టారని సాయి కుమార్ వెల్లడించారు. తన తండ్రి ఎన్నో చిత్రాలకు డబ్బింగ్ చెప్పేవారని, కృష్ణ గారు కూడా ఆయనతో అనేక మంచి పాత్రలు చేయించారని స్మరించుకున్నారు. కృష్ణ గారు నటించిన విజయవంతమైన చిత్రం గూఢచారి 116లో తన తండ్రి ఫైట్లు చేశారని, ఆ సినిమా పెద్ద హిట్‌గా నిలిచిందని పేర్కొన్నారు.తన సినీ జీవితం ప్రారంభంలో డబ్బింగ్‌లు చెప్పడంతో పాటు, నటుడిగా కూడా అవకాశాలు వెతుక్కున్నానని సాయి కుమార్ తెలిపారు. మురళీ మోహన్ రావు గారి దర్శకత్వంలో ఒక చిత్రంలో హోటల్ రిసెప్షనిస్ట్‌గా నటించానని, అది మంచి సినిమా అని గుర్తుచేసుకున్నారు. ఆ తరువాత, ఒక రోజు దర్శకుడు గోపాల్ గారు ఫోన్ చేసి అగ్ని పర్వతం చిత్రంలో విజయశాంతి గారి భర్త పాత్ర ఉందని, చేస్తావా అని అడిగారని తెలిపారు. వెంటనే అంగీకరించి షూటింగ్ కు వెళ్లగా, లొకేషన్‌లో ఎవరూ తనను పేరుతో పిలవకుండా "పెళ్లి కొడుకు" అని మాత్రమే పిలిచారని, ఇది తనకు ఆశ్చర్యం కలిగించిందని సరదాగా చెప్పారు. దర్శకులు రాఘవేంద్ర రావు గారు కూడా "పెళ్లి కొడుకుని రమ్మనయ్యా" అని చెప్పారని, కృష్ణ గారు వచ్చేలోపు తన షాట్లు తీయడానికి ప్రయత్నించారని వివరించారు. ఫ్రేమ్‌లోకి తను వచ్చినప్పుడు, "నువ్వేంట్రా?" అని కృష్ణ గారు అనగా, "వేషం వేషం అని నేను ఎప్పటినుంచో అడుగుతున్నాను" అని చెప్పానని అన్నారు.అప్పుడు కృష్ణ గారు గోపాల్ గారిని పిలిచి, పరుచూరి బ్రదర్స్ ను పిలిపించి, మంచి డైలాగ్స్ రాయించి, తనను సినిమాలో కొనసాగించారని సాయి కుమార్ ఆ సంఘటనను గుర్తు చేసుకున్నారు. అగ్ని పర్వతం ఒక సూపర్ హిట్ సినిమా అని తెలిపారు. తాను ముప్పలనేని శివ దర్శకత్వంలో కూడా ఒక సినిమాలో నటించానని, అలాగే ప్రముఖ నటి, దర్శకురాలు విజయనిర్మల గారి దగ్గర కూడా మంచి సినిమాలు చేశానని, ఆమె దర్శకత్వంలో పిన్ని వంటి కొన్ని మంచి చిత్రాలలో నటించానని సాయి కుమార్ పేర్కొన్నారు. శోభన్ బాబు గారితో కూడా తన సినీ ప్రస్థానంలో అనేక చిత్రాలలో నటించానని, ముఖ్యంగా పరువు ప్రతిష్ట, దోషి నిర్దోషి

ఆ సినిమా ఫ్లాప్‌తో నా ఆలోచన పూర్తిగా మారిపోయింది

ఒక సినిమా ఫ్లాప్ అయినప్పుడు అది దర్శకుల ఆలోచనలను, సినిమా తీసే విధానాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ ఓ ఇంట్రెస్టింగ్ సినిమా తెరకెక్కిస్తున్నాడు. ఇటీవలే ఆ సినిమాను అనౌన్స్ చేశారు ఆర్జీవీ. ఇక ఆర్జీవీ చేసే వ్యాఖ్యలు సంచలనంగా మారుతుంటాయి. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆర్జీవీ మాట్లాడుతూ.. ముఖ్యంగా, ఒక ఫెయిల్యూర్ తర్వాత తన దృక్పథం ఎలా మారిపోయిందో ఆయన ఆసక్తికరంగా వివరించారు. సినిమా విజయం కేవలం స్టార్ కాంబినేషన్లపైనే ఆధారపడదనే వాస్తవాన్ని ఆయన వివరించారు.ఈ ఇంటర్వ్యూలో ఆర్జీవీ ఒక ఆసక్తికరమైన ఉదాహరణను ప్రస్తావించారు. "బాహుబలి" సినిమా నిర్మాణ సమయంలో శివగామి పాత్ర కోసం మొదట శ్రీదేవికి ఆఫర్ వచ్చిందని దర్శకుడు రాజమౌళి వెల్లడించారు. అయితే, ఒక పెద్ద స్టార్ ను తీసుకురావడం వలన అయ్యే ఖర్చులు, ఇతర అంశాల కారణంగా శ్రీదేవిని కాకుండా రమ్యకృష్ణను ఎంచుకోవలసి వచ్చిందని రాజమౌళి పేర్కొన్నారు. చివరకు, రమ్యకృష్ణ ఆ పాత్రకు ప్రాణం పోసి, ఆ పాత్ర కోసమే ఆమె పుట్టారన్నంత అద్భుతంగా నటించారని ఆర్జీవీ గుర్తుచేశారు.సరైన పాత్రకు సరైన నటుడిని ఎంచుకోవడం చాలా ముఖ్యమని వివరించారు. ఒక సినిమా ఫ్లాప్ తర్వాత తాను నేర్చుకున్న ముఖ్యమైన పాఠాలలో ఇది

నాని ది ప్యారడైజ్ మూవీ రిలీజ్ డేట్ ఇదే.. మరోసారి క్లారిటీ ఇచ్చిన మేకర్స్..



టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ ది ప్యారడైజ్. న్యాచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ ఇది. దసరా సినిమాతో బాక్సాఫీస్ షేక్ చేసిన డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ఆయా షేర్ సాంగ్ నెట్టింట సంచలనం సృష్టించింది. ఇక ఇటీవల విడుదలైన ఏశనాగుల సాంగ్ ఇప్పుడు యూట్యూబ్ ను ఊపేస్తుంది. ఈ పాటకు మాస్ అడియన్స్ ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ మూవీ సాంగ్ మిలియన్ వ్యూస్ తో దూసుకుపోతుంది. ఇదిలా ఉంటే ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా విడుదల తేదీకి సంబంధించి సోషల్ మీడియాలో పలు పుకార్లు ప్రచారంలోకి రావడంతో, మేకర్స్ రిలీజ్ డేట్‌పై మరోసారి స్పష్టతనిచ్చారు. సరిగ్గా మునుపటి ప్రకటన ప్రకారమే ఈ చిత్రం సెప్టెంబర్ 24, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుందని చిత్ర బృందం స్పష్టం చేసింది.'దసరా' వంటి భారీ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత నాని -- శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ది ప్యారడైజ్' పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రంలో నాని మునుపెన్నడూ చూడని సరికొత్త, రగ్గడ్ మాస్ అవతార్‌లో కనిపించనున్నారు. ఈ సినిమాలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తుండగా, రాఘవ్ జుయాల్, సోనాలి కులకర్ణి, తనికెళ్ల భరణి, బాబు మోహన్, సంపూర్ణేష్ బాబు తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపిస్తారు. అంతేకాకుండా, నటి కీర్తి సురేష్, నాని నటించిన ఏశనాగుల సాంగ్ దుమ్మురేపుతుంది.తాజాగా ది ప్యారడైజ్ మేకర్స్ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. నాని సినీ ప్రయాణం 18 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన బిగ్ అప్డేట్ ఇచ్చారు. ఈ మూవీ రిలీజ్ తేదీపై ఎలాంటి సందేహాలు అక్కర్లేదని స్పష్టం చేశారు. ముందుగా ప్రకటించిన తేదీ సెప్టెంబర్ 24న థియేటర్లలో తీసుకురానున్నట్లు ఓ వీడియోను షేర్ చేశారు. దీంతో ఈ మూవీ రిలీజ్ విషయంలో క్లారిటీ వచ్చింది.

ఇరుముడి' సూపర్ హిట్ సాంగ్.. ఫుల్ వీడియో వచ్చేసింది..

మాస్ మహారాజా రవితేజ– శివ నిర్వాణ కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ సినిమా 'ఇరుముడి'. తండ్రి, కూతుళ్ల సెంటిమెంట్ తో తెరకెక్కిన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఇరుముడి సినిమా ఇప్పటికే రూ. 200 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. రిలీజై మూడు వారాలు గడుస్తున్నా ఈ సినిమా హౌస్ ఫుల్ కలెక్షన్లతో ఆడుతుండడం విశేషం. చాలా చోట్ల ట్రాక్టర్లతో వెళ్లి మరీ థియేటర్లలో ఈ సినిమాను చూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇరుముడి సినిమాను నిర్మించారు. రవితేజ సరసన క్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించింది. అలాగే సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమాలో రవితేజ కూతురిగా నటించిన నక్షత్ర ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లింది. అలాగే కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ అందించిన ఈ పాటలు సినిమా విజయంలో కీలక పాత్రలు పోషించాయి.ఇదిలా ఉంటే ఇరుముడి సినిమా నుంచి తాజాగా మరో సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. కార్తీకమాసం ఫుల్ వీడియో పాటను ఇరుముడి టీమ్ విడుదల చేసింది. ఈ పాటకు డైరెక్టర్ శివ నిర్వాణ లిరిక్స్ అందించడం విశేషం. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ పాడడంతో పాటు కంపోజ్ చేశారు. అయ్యప్ప స్వామి భక్తి దీక్ష విశిష్టతను, ఆధ్యాత్మిక పరివర్తనను అత్యంత హృద్యంగా ఆవిష్కరిస్తూ ఈ 'కార్తీకమాసం..' నూ రూపొందించారు. మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. కాగా ఇరుముడి సినిమాలోని పాటలన్నీ చార్ట్ బస్టర్ గా నిలిచింది. ముఖ్యంగా 'మల్లెపూల పల్లకి సాంగ్'కు ఆడియెన్స్ థియేటర్లలో పూజలు, హారతులు పడుతున్నారు. ఇటీవలే ఈ సాంగ్ ఫుల్ వీడియోను కూడా రిలీజ్ చేశారు మేకర్స్.

ఆ హీరోలాగా ఉండడం ఎవరి వల్ల కాదు

హీరో శ్రీకాంత్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తెలుగు సినీ చరిత్రలో సూపర్ స్టార్ కృష్ణగారి విశిష్ట స్థానాన్ని, అలాగే సినిమా నిర్మాణంలో దర్శకుడి ప్రాముఖ్యతను వెల్లడించారు. శ్రీకాంత్ కృష్ణగారి నిజాయితీని, ధైర్యాన్ని ఎంతగానో మెచ్చుకున్నారు. ఒక సినిమా విజయవంతం కాలేదని తెలిసినప్పుడు, కృష్ణగారు ఏమాత్రం సంకోచించకుండా నా సినిమా ఫ్లాప్ అయ్యింది అని స్వయంగా చెప్పేవారని గుర్తుచేసుకున్నారు. అటువంటి అరుదైన ఫ్రాంక్‌నెస్, నిజాయితీ మరెవరిలోనూ కనిపించవని శ్రీకాంత్ అన్నారు. కృష్ణగారి దేరింగ్ అండ్ డాషింగ్ స్వభావాన్ని, ఆయన చేసిన సాహసాలను, ప్రయోగాలను శ్రీకాంత్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఎక్స్పెరిమెంటల్ చిత్రాలను నిర్మించడంలో, కొత్త టెక్నాలజీని పరిచయం చేయడంలో కృష్ణగారు ఎల్లప్పుడూ ముందుండేవారని, వాటి ఫలితాలు ఎలా ఉన్నా, ఆయన వాటి గురించి క్షణం కూడా ఆలోచించకుండా ముందుకు సాగేవారని తెలిపారు. సాధారణంగా సినిమా ఫ్లాప్ అయితే, కొందరు రచయితలనో, దర్శకులనో నిందించడం చేస్తుంటారని, కానీ కృష్ణగారు అటువంటి వారికి పూర్తి భిన్నమని శ్రీకాంత్ అన్నారు.తన సినీ ప్రయాణంలో, శ్రీకాంత్ దర్శకుడి పాత్రకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. దర్శకుడిని కెప్టెన్ ఆఫ్ ది షిప్గా అభివర్ణించారు. ఒక సినిమా విజయం లేదా అపజయం పూర్తిగా దర్శకుడి చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. నటీనటులు కేవలం కథ

Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com